Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 80 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 22-3-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

# ఉత్తర తెలంగాణలో వడగండ్ల వాన

**-బీభత్సం మామిడి తోటల్లో రాలిన-పూత, కాయలు నేలకొరిగిన వరి-చేలు నిజామాబాద్ మార్కెట్‌యార్డులో తడిసిన పసుపు మొక్కజొన్న-పంట నేలపాలు- కరీంనగర్ జిల్లా చొప్పదండి మార్కెట్ యార్డులోతడిసిన మొక్కజొన్న మెదక్‌లో**

**తెలంగాణలోని పలు జిల్లాల్లో శుక్రవారం అకాల వర్షాలు అతలాకుతలం చేశాయి. ఉత్తర తెలంగాణలోని క రీంనగర్, మంచిర్యాల, ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఉత్తర తెలంగాణలో పలు ప్రాంతాల్లో వడగళ్ల వాన దంచి కొట్టింది. కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల, జిల్లాల్లో భారీ వడగళ్ల వా న కురిసింది. మంచిర్యాల, కొరుముం భీం, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా లో వర్షం బీభత్సం సృష్టించింది. మంచిర్యాల, లక్సెట్టిపేట మండలంలో వర్షం తో పాటు ఈదురు గాలులు వీశాయి. పలు ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. పలు ప్రాంతాల్లో దుకాణాల పైకప్పులు ఎగిరిపోయాయి. పెద్దపల్లి జిల్లా కేం ద్రంతో పాటు పలు గ్రామాల్లో వడగళ్ల వాన కురిసింది. ఉదయం నుండి సూ ర్యుడి ప్రతాపంతో జనం అల్లాడారు.**

ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన కురవడంతో వాతావర ణం ఒక్కసారిగా చల్లబడింది. పెద్దపల్లి మండలంతో పాటుగా ధర్మారం, రామగిరి మండలాల్లోని పలు గ్రామాల్లో భారీ గా వర్షం కురిసింది. రాజన్న సిరిసిల్ల జి ల్లా, కోనరావుపేట మండలం, బావుసాయిపేటలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పంటలు తడవడంతో వరి, మామిడి రైతులు ఆందోళన చెందారు. పంట చేతికొచ్చే సమయంలో చెడగొట్టువాన దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. చొప్పదండి పట్టణంలో కురిసిన భారీ వర్షానికి మొక్కజొన్న పం ట నేలకొరిగింది. శుక్రవారం సాయం త్రం నాలుగు గంటల నుంచి కురిసిన వర్షానికి చేతికి అందే పంట పూర్తిగా ధ్వంసమైందని రైతులు వాపోయారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో ని యోజకవర్గంలోని రోడ్లు జలమయమయ్యాయి. వర్షం ధాటికి తీవ్రంగా నష్టపోయామని రైతులు అన్నారు. ధర్మారం మండల కేంద్రంలో భారీ వర్షం కురుస్తూనే ఉంది. గత మూడు గంటలుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తుండగా%% మామిడి తోటలకు అనువైన ప్రాంతమైన ధర్మారం మండలంలో ఈదురు గాలులతో పలుచోట్ల మామిడికాయలు నేలపాలయ్యాయి.



నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ధర్పల్లి, సిరికొండ మండలాల్లో వర్షం పడింది. నిజామాబాద్ మార్కెట్ యార్డులో అరబెట్టిన పసుపు కుప్పల్లోకి వర్షం నీరు చేరింది. లింగంపేట్ మండలం, లింగంపల్లిలో వడగళ్ల వానకు రెండు గేదెలు మృతి చెందాయి. ఈదురు గాలులకు చెట్లు విరిగి కరెంటు లైన్‌పై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. దోమకొండ మండలం, సంగమేశ్వరులు బస్టాండ్ సమీపంలో వైరు తెగి కింద పడింది. దాంతో కరెంటు నిలిచిపోయింది. దోమకొండలో చెట్లు విరిగి ఎల్టీ లైన్‌పై పడటంతో లైన్ బ్రేక్ అయింది. ఎస్ఎస్ 58 సమీపంలో ఎల్‌టి లైన్ తెగి పడిపోయింది. దీంతో దోమకొండలో కరెంటుకు అంతరాయం కలిగింది. బీబీపేట రోడ్డులో చెట్లు విరిగిపడడంతో వాహనాదారులకు అంతరాయం కలిగింది. కరెంటు నిలిచిపోయింది. దోమకొండలోని హాస్పిటల్ ఎదురుగా ఉన్న టీ స్టాల్ కొట్టుకొని పోయింది. రాజంపేట మండలంలో మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. రాజంపేట గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులుకు చెందిన మూడెకరాల మొక్కజొన్న పూర్తిగా నేలకొరిగి ధ్వంసమైంది. మంచిర్యాల జిల్లా, దండేపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం వడగండ్ల వర్షం కురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని గూడెం, నంబాల, నర్సాపూర్, దండేపల్లి,

మిగతా 2లో

## పదేళ్ల విధ్వంసం ఆర్థిక అరాచకం



**-మీరు అస్తవ్యస్తం చేసిన వ్యవస్థలను మేము గాడిలో పెడుతున్నాం**
**-మీ హయాంలో రూ.16 లక్షల కోట్లు ఖర్చు చేసి ఏం ఉద్ధరించారు?**
**-కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకోవడం తప్ప ఒక ఎకరాకు నీళ్లు ఇచ్చారా?**
**-మీరు చేసిన అప్పులు తీర్చలేక అవస్థలు పడుతున్నాం**
**-డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్ : పదేళ్ల బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి వ్యవస్థలన్నింటిని కుప్పకూల్చారని డిప్యూటీ సిఎం భట్టి విక్రమా ర్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కు ప్పకూలిన వ్యవస్థలన్నింటినీ ఒక్కొక్కటిగా తాము గాడిలో పెడుతున్నామన్నారు. శు క్రవారం రాత్రి శాసనసభలో బడ్జెట్‌పై చ ర్చ ముగింపు సందర్భం గా భట్టి రెండు గంటలపాటు చేసిన ప్రసంగంలో గత బి ఆర్ఎస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. బడ్జెట్‌పై చర్చలో ప్రధాన ప్రతిపక్షం తరపున హరీష్ రావు లేవనెత్తిన ప్రతి అం శానికి ఆయన సవివరింగా వివరణ ఇస్తూ గత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి ఉ న్న తేడాను ఎత్తి చూపారు. పదేళ్లలో 16 లక్షల 770 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టి వ్యవస్థలను విధ్వంసం చేసి, ఆర్థిక అరాచకం

మిగతా 2లో

## పదేండ్ల పాలనలో రాష్ట్రం అప్పులపాలు



హైదరాబాద్: రాష్ట్ర విభజన తో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను పదేండ్లు పాలించిన పాలకులు అప్పుల పాలు చేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నా రు. శు క్రవారం శాసనమండలిలో బడ్జెట్ చర్చ సందర్భంగా బిఆర్ఎస్ పక్షనేత మధుసూదనచారి లేవనెత్తిన అంశాలకు మంత్రి సమాధానం ఇస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజాపాలన జ రగలేదని, తాను కూడా ఆనాడు మూడేండ్ల పా టు మంత్రిగా పనిచేసినట్లు మంత్రి జూపల్లి తెలిపారు. రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ కేం ద్రంలోని బిజెపిని ఆదర్శంగా తీసుకుని రైతుల కు రుణమాఫీ ఆలోచన ఎత్తివేసిందన్నారు. గొ ర్రెల పంపిణీ పథకాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిపివేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందవేయడం సరికాదన్నారు. దాంతో బిఆర్ఎస్ సభ్యులు మంత్రి మాటలకు అభ్యంతరం వ్యక్తం చేయడంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. పదేండ్ల కెసిఆర్ పాలనలో చేసిన అప్పులతో సంపద సృష్టించారని, అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే దుష్ప్రచారం చేస్తున్నదని బిఆర్ఎస్ సభ్యులు అభ్యంత రం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎఫ్ఆర్బీఎం పరిమితికి లోబడి చేసిన అప్పులు కేవలం రూ. 3 లక్ష ల కోట్లు మాత్రమే. కార్పొరేషన్లు తీసుకున్న రు ణాలకు నాడు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీల మొత్తం కేవలం రూ. లక్షా 21 వేల కోట్లు మాత్రమేనని మధుసూధనచారి వెల్లడించారు.బిఆర్ఎస్ పార్టీ డిఎన్ఏ లోనే కరప్షన్ ఉంది, ఇ ష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు. ఎఫ్ఆర్బిఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పల కోసమే కొన్ని కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని

మిగతా 2లో

## డీలిమిటేషన్ ప్రతిపాదన వల్ల ప్రాంతీయ విభేదాలు



డీలిమిటేషన్ ప్రతిపాదన వలన ప్రాంతీయ విభేదాలు తలెత్తుతాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యానించారు. కొన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం పెరిగి మరికొన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గడం వల్ల అనేక ప్రాంతీయ మధ్య అసమానతలు ఏర్పడి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నైలో శనివారం జరగనున్న దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి హాజరయ్యేందుకు శు క్రవారం రాత్రి కెటిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రతినిధి బృందం చెన్నై చేరుకున్నది. ఈ సందర్భంగా చెన్నైలో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. దక్షిణ భారతదేశానికి కేంద్రం ఇచ్చే నిధుల కన్నా వచ్చే నిధులు మరింతగా తగ్గిపోతాయని చెప్పారు. కేంద్రం నుంచి అందే సహాయంతో పాటు దక్షిణాదికి రాజకీయ ప్రాతినిధ్యం పూర్తిగా తగ్గిపోతుందని అన్నారు. భారతదేశ అభివృద్ధికి సహకరించిన

మిగతా 2లో

## గ్లోబల్ ఎనర్జీలో భారత్ లీడర్‌గా ఎదుగుతోంది:మంత్రి కిషన్‌రెడ్డి



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్లోబల్ ఎనర్జీలో భారత్ లీడర్‌గా ఎదుగుతోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భారతదేశం ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించిందని ప్రకటించారు. అత్యాధునిక సాంకేతికతలు, సమర్థవంతమైన పద్ధతులతో, తాము ఉత్పత్తిని పెంచడమే కాకుండా స్థిరమైన, బాధ్యతాయుతమైన

మిగతా 2లో

## యుఏఈలో 25 మంది భారతీయులకు మరణ శిక్ష



యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యుఏఈ)లో 25 మంది భారతీయులకు మరణ శిక్ష విధించారని, అయితే తీర్పు ఇంకా అమలు కావలసి ఉందని ప్రభుత్వం గురువారం పార్లమెంటుకు తెలిపింది. రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖిత పూర్వకంగా ఇచ్చిన జవాబులో ఈ విషయాన్ని పేర్కొన్నారు. విదేశాల్లో ఎంత మంది కారాగారాల్లో మగ్గుతున్నారు, ఎంత మందికి మరణ శిక్ష విధించారు అని అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఆయన ఈ వివరాలు వెల్లడించారు. వారి ప్రాణాలు కాపాడడానికి భారత ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కూడా అన్నారు. 'మంత్రిత్వ శాఖ వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, విదేశీ జైళ్లలో ప్రస్తుతం విచారణలో ఉన్న ఖైదీలలో భారతీయ ఖైదీల సంఖ్య 10152' అని ఆయన తెలిపారు. విదేశీ జైళ్లలో ఉన్న వారు సహా విదేశాల్లోని భారతీయ పౌరుల భద్రత, రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తెలిపారు



## మిషన్ భగీరథ కొత్త పనులకు వెయ్యి కోట్లు:మంత్రి సీతక్క

మిషన్ భగీరథలో చేపట్టే కొత్త పనుల కోసం వెయ్యి కోట్లకు పైగా నిధులు మంజూరు చేశామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఎవరి పరిధిలో తాగు నీటి సమస్యలు తలెత్తితే వారే భాద్యులవుతారని హెచ్చరించారు. తాగు నీటి సమస్యలు లేకున్నా కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి తప్పుడు ప్రచారాన్ని స్థానిక అధికారులు తిప్పి కొట్టాలని సూచించారు. హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో మిషన్ భగీరథ కార్యాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో రిజర్వాయర్లలో నీటి లభ్యత,

మిగతా 2లో



**రెండో రోజు తెలంగాణ వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరికి మన సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక తరపున మీ అందరికీ ఆల్ ది బెస్ట్**



ఇట్లు
మీ సత్యమేవ జయతే తెలుగు దిన పత్రిక
మేనేజింగ్ డైరెక్టర్
జె.భాస్కర్

# ఉత్తర తెలంగాణలో వడగండ్ల వాన

కన్నెపల్లి, తదితర గ్రామాల్లో అరగంట పాటు ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. వరి పంట సాగు చేసిన రైతులు ఆందోళనకు గురయ్యారు. వరి పొలాలు పొట్ట దశలో, మరికొన్ని ఈనే దశలో ఉండడం వల్ల వరి తప్ప పోతుందని రైతులు దిగులు పడుతున్నారు. ముందుగా నాటు వేసిన వరి పొలాలు గొలక దశలో ఉండడంతో వడగండ్ల వర్షంతో వరి గింజలు రాలాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామిడితోటల్లో వడగండ్ల వర్షంతో పూత, పిందెలు రాలాయి. మున్సిపాలిటీ పరిధితోపాటు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం అనుకోని విధంగా వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కురియడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆరబోసిన మొక్కజొన్న వర్షానికి తడిసి రైతులకు తీవ్ర నష్టం చేకూరింది. పొట్ట దశలో ఉన్న వరి సైతం నేల వాలడంతో వరి రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు.
మెదక్ జిల్లా, పెద్దశంకరంపేటలో శుక్రవారం సాయంత్రం దాదాపు 20 నిమిషాల పాటు ఓ మోస్తారు వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ ఎక్కువగా ఉండటంతో ఎండ వేడిమికి గురైన ప్రజలు సాయంకాల సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. వాతావరణం చల్లబడటంతో పాటు దాదాపు 20 నిమిషాల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. పెద్దశంకరంపేటలోని పాత గ్రామపంచాయతీ వార్డులో మురుగు నీరు రహదారిపై పొంగిపొర్లడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఒక్కసారిగా వాతవరణం చల్లబడటంతో ప్రజలకు కొంతమేర ఉపశమనం కలిగింది. మెదక్ పట్టణంలో శుక్రవార సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. జంబికుంట వీదికిలో డాన్‌బాస్కో స్కూల్ సమీపంలో ఓ

ఇంటిపై పిడుగు పడింది. పిడుగు పాటుకు ఇల్లు పాక్షికంగా దెబ్బతింది. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఇంటి యజమానులు ఊపిరి పీల్చుకున్నారు. మధ్యాహ్నం వరకు ఎండతో కూడిన వాతావరణం ఒక్కసారిగా సాయంత్రం చల్లబడి వర్షం కురవడంతో పట్టణంలోని వీధులన్నీ జలమయమయ్యాయి.
న్యాల్‌కల్ మండలంలోని పలు గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. యాసంగిలో భాగంగా నాటిన శనగ, జొన్న రైతులు మరోసారి నష్టపోక తప్పడంలేదు. ముందుగా నాటుకున్న కొందరు రైతులకు చెందిన పంటలు కోతలు రాసులు ముగిసి ధాన్యం ఇంటికి చేరినప్పటికీ మరికొందరి పంటలు కొతకు సిద్ధంగా నేడో రేపో కోతలు కోసేందుకు సన్నద్ధం అవుతున్న తరుణంలో అకాల వర్షం నిరాశకు గురిచేసింది. టమాట, ఇతర కూరగాయల పంటల రైతులకు ఈ వర్షం తీవ్ర నష్టం కలిగించింది.

# పదేళ్ల విధ్వంసం ఆర్థిక అరాచకం

సృష్టించారని భట్టి విక్రమార్క మండిపడ్డా రు. ఇటువం టి వాళ్లు బుద్ధి మాంద్యం గు రించి వ్యాఖ్యానాలు చేస్తారా? అని మా జీ మంత్రి హరీశ్‌రావుపై భట్టి ధ్వజమెత్తారు. అడ్డగోలుగా బడ్జెట్‌ను పెంచకుండా దుబా రా ఖర్చులు తగ్గించామన్నారు. బట్జెట్‌లో చేయగలిగినవే పెట్టామని, చెప్పిందే చేశామని, చేయాల్సినవి ఈ ఏడాదిలోనే చేసి చూపించాన్నారు.
ందకు వంద శాతం బడ్జెట్‌ను ఖర్చు చేసి తీరుతామని భట్టి స్ప ష్టం చేశారు. మీ హయాంలో మాదిరిగా బడ్జెట్‌లో ప్రతిపాదించిన వాటిని స గానికి పైగా వదిలేయమన్నారు. బిఆర్ఎస్ హ యాంలో201415 మొదలుకుని 2023 24 ఆర్థిక సంవత్సరం వరకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులు వాస్తవంగా ఖర్చు చేసిన లెక్కలతో సహా ఉదహరణలను భట్టి సభ ముందు ఉంచారు. బిఆర్ఎస్ హ యాంలో చాలా వరకు బడ్జెట్ ఖర్చుపెట్టలేదని, జిఎస్‌టి వృద్ధి రేటు 8.4 శాతం ఉం టే తమ హయాంలో 12.3 శాతంగా ఉం దని పేర్కొన్నారు. జాతీయ వృద్ధి 11.1 శాతం ఉంటే రాష్ట్ర వృద్ధిని 12.1 శాతానికి తీసుకెళ్లింది తమ హయాంలోనే అని ఆయన గుర్తు చేశారు. 2015-16లో 15 శాతం నిధులు ఖర్చు చేయలేదని, 2016 -17లో 6 శాతం నిధులు ఖర్చు చేయలేద ని వెల్లడించారు. ఇక 2017 18లో 19 శాతం నిధులు ఖర్చు చేయలేదని, అదే వి ధంగా 2018-19లో 22 శాతం నిధులు ఖర్చు చేయలేదని పేర్కొన్నారు.
2022- 23, 2023 24లో 20 శాతం నిధులు ఖర్చు చేయలేదని వివరించారు. ఈ అంశాన్ని కాగ్ స్పష్టంగా పేర్కొందని భట్టి సభకు చూపించారు. మీ లాగే బడ్జెట్ ను పెంచుకుంటూ పోతే ప్రస్తుత బడ్జెట్ 4 లక్షల 18 కోట్లు దాటేదన్నారు. గత ప్రభుత్వంలా అడ్డగోలుగా బడ్జెట్ ను పెంచలేదని, 4.7 శాతమే బడ్జెట్ పెంచామని, అందుకే బడ్జెట్‌ను 3.04 లక్షల కోట్లకు కుదించామన్నారు. . అందుకే చేయగలిగినవే బడ్జెట్‌లో పెట్టామని, వందకు వంద శాతం బడ్జెట్‌ను ఖర్చు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమ ఏడాది మూడు నెలల పాలనలో వచ్చిన ఆదాయం 2లక్షల 80 వేల 603 కోట్లు కాగా అందులో ఉద్యోగుల జీతాలకు రూ. 77 వేల కోట్లు, అప్పులకు 88 వేల కోట్ల వడ్డీలు కట్టామని పేర్కొన్నారు. ఇతరత్రా పథకాలకు లక్షా 34 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. మొత్తంగా రూ.2లక్షల 99వేల414 కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. గత పదేళ్లలో మీరు చెప్పుకునే ఘనత ఒక్క కాళేశ్వరం ఒక్కటేనని పేర్కొంటూనే ఆ కాళేశ్వరం ఎట్లుందో మనందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. క్రమశిక్షణ లేకనే అడ్డగోలుగా ఖర్చు చేసింది మీరేనని బిఆర్ఎస్‌పై ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధిమాంద్యం మందగించిందని హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ బాష పట్ల స్ పద్ధతి మార్చుకోవాలని, మీ మాదిరిగా నోరు జారమని దుయ్యబట్టారు.
సిఎం రేవంత్ నాయకత్వంలో యావత్ మంత్రివర్గం కూర్చుని బడ్జెట్ ఆశలపల్లకీలో ఉండకూడదని, ఎవరేమనుకున్నా ప్రజలకు మనం వాస్తవాలు చెప్పాలని, ఆ వాస్తవాలకనుగుణంగా తెలంగాణకు పునాదులు వేద్దామన్నారు. పది సంవత్సరాల వరకు ఇప్పటివరకు ఆ గ్యాప్ ఎంత ఉందనేది అర్థమవుతోందన్నారు. హరీశ్‌రావు 10 సంవత్సరాలు మంత్రిగా చేశారని, కొద్ది రోజులు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మంత్రిగా చేశారని గుర్తు చేశారు. వారికి అన్ని విషయాలు తెలుసు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు చూపించి తెలంగాణ అభివృద్ధి గురించి వీసమెత్తు ఆలోచన చేయలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుకు విక్రయం జరుగుతూ ఉండేది. ఒక్క ఇసుకలోనే 30 వేల టన్నుల ఇసుక 70 వేల టన్నులకు పెరిగిందన్నారు. రోజుకు కోటిన్నర వచ్చే ఆదాయం నేడు మూడు కోట్లకు పెరిగిందని, సంవత్సరానికి రూ.600 కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయామని వెల్లడించారు. ఏడాది మొత్తంగా రూ.6 వేల కోట్లు ప్రభుత్వ ఖజానానికి రావాల్సింది ఎక్కడికి పోయిందో చెప్పాలని కోరారు. ఇసుక మాఫియాని పూర్తిగా కట్టడి చేశామని, రాష్ట్రంలో ఉన్న అన్ని మాఫియాలను కట్టడి చేస్తామని అన్నారు. సహజ వనరులు ప్రతీదీ ఈ రాష్ట్ర ఖజానాకు జమ కావాల్సిందేనని స్పష్టం చేశారు. రుణమాఫీ పేరు మీద అదనంగా రూ.20 వేల కోట్లు ఖర్చు పెట్టాం. రూ.57,946 ఉద్యోగాలు ఇచ్చాం. ఇంటికో ఉద్యోగం అన్నారు. ఇచ్చారా? అని నిలదీశారు. మేమె ప్పుడు అడ్డగోలుగా మాట్లాడలేదు. మేము పడ్డ అవమానాలు ఇంకెవరూ పడి ఉండరు. సిఎల్‌పి బృందంగా భద్రాచలం బయల్దేరితే అడవుల్లో అర్ధరాత్రి శాసనసభ్యులను వదిలేసింది మీరు కాదా .. ప్రజాస్వామ్య బద్ధంగా ఒక్కరోజైనా మీరు నడుచుకున్నారా అని ప్రశ్నించారు. వీరు నిర్బంధం గురించి మాట్లాడే నైతిక అర్హత మీకెక్కడిది అని ప్రశ్నించారు. ఇక కృష్ణా జలాల గురించి మాట్లాడారు.

శ్రీశైలం, జూరాల మధ్య రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కడుతూ ఉన్నారని, ప్రతిపక్షంలో ఉండి మేం ఆపడానికి ప్రయత్నిస్తే మమ్మల్ని అనాడు అరెస్ట్ చేసిన మీరే ఇప్పుడు కృష్ణా జలాలపై పెడబొబ్బలు పెడుతున్నారని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను నుంచి అక్రమంగా దోచుకువెళుతున్న నీటిని నిలుపుదల చేయడానికి సుప్రీంకోర్టు దాకా వెళ్లి తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. అలాంటిది మీరే ఇప్పుడు వాటిపై మాట్లాడుతుంటే నవ్వాలో, ఏడవాలో తెలియడంలేదన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి చేయకపోగా ఉపముఖ్యమంత్రిగా ఉన్న దళితుడిని బర్తరఫ్ చేసిన చరిత్ర దేశంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. పదేళ్లు ప్రజలను ఆశల్లో ఉంచి గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ఇదిలా ఉండగా ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు తన సమాధానం సవివరంగా ఉండడంతో ఇక క్లారిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం లేదని భట్టి ప్రకటించగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ సభను శనివారం ఉదయం 10 గంటలకు వాయిదా వేసినట్లు ప్రకటించారు. కాగా శాసనమండలిలో సైతం రిప్లై ఇచ్చిన అనంతరం వాయిదా వేశారు.

# చర్చ..రచ్చ రచ్చ

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క బడ్జెట్ పరిధి దాటి రాజకీయ ప్రసంగాలు ఎందుకని నిలదీత సభా నాయకుడినే అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యాఖ్యలు**

**ఉపసంహరించుకోవాలని స్పీకర్ సూచన రాష్ట్ర రహదారులపై హరీశ్, కోమటిరెడ్డి మధ్య వాగ్యుద్ధం బ్రిఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌లోనే రోడ్లు వేశారని కోమటిరెడ్డి ఆరోపణ**

**సింగరేణి నిధులను ఈ రోడ్లకు వాడారని ఆగ్రహం కమీషన్లు రావనే రహదారులు వేయలేదని**

**గత పాలకులపై విమర్శ రాష్ట్రమంతా తిరిగి రోడ్లు చూద్దామా అని కోమటిరెడ్డి**

**సవాల్ అంగీకరించిన హరీశ్ రుణమాఫీపై కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకు రూ.1700కోట్ల అప్పు చేస్తోందని బిజెపి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్య**

హైదరాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు శాసనసభలో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. హరీశ్ రావు సభలో మాట్లాడుతూ 'బుద్ధిమాం ద్యం' అని వ్యాఖ్యానించడంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశా రు. హరీశ్ రావు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హరీశ్ రావు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుండా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తరహాలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అందుకు హరీశ్ రావు స్పందిస్తూ బుద్ధిమాంద్యం అనే పదం ఏమైనా తప్పా అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బట్టలూడదీసి కొడతా%ా%బట్టలిప్పి ఊరేగిస్తానని మాట్లాడితే వారిని ఎందుకు వారించలేదని ఆయన స్పీకర్‌ను అడిగారు. తాను బుద్ధిమాంద్యం అంటే తప్పెలా అవుతుందని, దీనిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. హరీశ్ రా వు విజ్ఞులైతే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని భట్టివిక్రమార్క సూచించారు. సభాపతితో వాదన సరికాదన్నారు.
హరీశ్ రావు స్పందిస్తూ స్పీకర్ పట్ల తమకు గౌరవభావం ఉందన్నారు. స్పీకర్ అందరికీ పెద్దన్నలాంటి వారని, తమ ఆవేదనను స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి తెలియచేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సభాపతి సైతం వాదనలు ఎందుకని ఘాటుగా స్పందించారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రతిపక్ష బిఆర్ఎస్ సభ్యుల సంఖ్యకు అనుగుణంగా ఉన్న సమయం కంటే ఎక్కువ సమయం హరీష్‌రావు తీసుకున్నారని, తాము ప్రతిపక్షంలో ఉన్నపుడు అసలు మాట్లాడనిచ్చారా అని ఎదురుదాడి చేశారు. ఏడో రోజు అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం సభ ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ బడ్జెట్‌పై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా బడ్జెట్ పై విపక్ష సభ్యుడు హరీశ్ రావు మాట్లాడుతూ బడ్జెట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బాగా నీతులు చెప్పారని, గత ఏడాది బడ్జెట్ తో పోలుస్తూ అధికార పార్టీపై విరుచుకుపడ్డారు. గత ఏడాది అంచనాలు పెంచి చూపించారని, ఇప్పుడు బడ్జెట్ అంచనాలను తగ్గించారని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీల అమలుతో పాటు కృష్ణా జలాల విషయంలోనూ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ఆయన నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్న నాడు ఇదే పార్టీ ఎల్ఆర్ఎస్ వద్దని ఆర్భాటం చేసిందని, అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్ పేరిట ప్రజల ముక్కు పిండి పైకం వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వాస్తవికతకు బడ్జెట్ దూరంగా ఉందని, ఆరు గర్యారంటీలు ఆవిరైపోయాయాని విమర్శించారు. బడ్జెట్ లో 4 వేల రూపాయల పెన్షన్ ఊసే లేదన్నారు. సర్కార్ చెప్పే తెలంగాణ రైజింగ్ ఎక్కడుందని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఇప్పుడు భూములు లాక్కుంటున్నారని, ఇపుడు భూములు అమ్ముదామంటున్నారని ధ్వజమెత్తారు. రైతుభరోసా సాయం సగం మందికి కూడా అందలేదని, ఆరు గ్యారంటీలకు దిక్కు లేదు కానీ అందాల పోటీలు పెడతారా అని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను యథేచ్ఛగా అమ్మకానికి పెడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. రైతులకు రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పారని, ఈ బడ్జెట్లో కేవలం రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లుగా చూపించారని అన్నారు. ఈ క్రమంలోనే చేతకాని వారెవరు..మాట తప్పిందెవరని ప్రశ్నించారు.రైతు భరోసా పథకం పేరు మార్చేశారు కానీ, డబ్బులు ఇవ్వలేదని, కౌలు రౌతులకు రైతు బీమా, వడ్డీ లేని రుణాలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంచనాలు పూర్తిగా అవాస్తవికంగా ఉన్నాయని, బీఆర్ఎస్ హయాంలో చేసి అప్పు రూ.4.22 లక్షల కోట్లు మాత్రమేనని తెలిపారు. కానీ, ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్రం దివాళా తీసిందని బహిరంగ వేదికలపై పదేపదే చెప్పడం సరికాదన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.22 వేల కోట్లు గ్రాంట్లు వస్తున్నాయని చెప్పారని, కానీ రూ.10 వేల కోట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని హరీశ్ రావు అన్నారు. వంటంతా అయ్యాక గంటె తిప్పినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలి ఉందని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటోందని విమర్శించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి పదిహేను నెలల అవుతున్నా ఆ ఉద్యోగాలు ఎక్కడ అని ప్రశ్నించారు. భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుద్యోగుల ఆశలను వమ్ము చేసిందని విమర్శించారు.ఈ ఏడాదైనా ఉద్యోగాలు ఇస్తారని ఎదురుచూసిన వారి ఆశలపై భట్టి విక్రమార్క బకెట్ల కొద్ది నీళ్లు చల్లారని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు అశోక్‌నగర్ చుట్టూ ప్రదక్షిణ చేశారని ధ్వజమెత్తారు. ఉద్యోగాలు ఇచ్చి మాట నిలబెట్టుకుంటామని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులను పార్టీ కార్యకర్తలుగా మార్చుకొని ఇంటింటికి తిప్పారని, కానీ నేడు నిండా ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిందని తెలిపారు. 60 నుంచి 80 శాతం మాత్రమే ఉండే స్థానిక రిజర్వేషన్‌ను 95 శాతానికి సాధించింది కేసీఆరే అన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో లక్షా 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడించారు. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదనే తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. అన్నీ అబద్ధాలే చెబుతున్నారని, ఉద్యోగాలపై ఇకనైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఇస్తే కాంగ్రెస్ నియామక పత్రాలు ఇచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు.

**రాష్ట్ర రహదారులు, గ్రామీణ రోడ్లకు 'నో టోల్' -: ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

రాష్ట్ర రహదారులకు, గ్రామీణ రోడ్లకు టోల్ విధించే ఆలోచన లేదని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శాసనసభలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామని వివరించారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్‌కే రోడ్లు వేశారని విమర్శించారు.

## డీలిమిటేషన్ ప్రతిపాదన వల్ల ప్రాంతీయ విభేదాలు

దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతనిధినిధ్యం తగ్గడం అన్యాయం అని పేర్కొన్నారు. జనాభా నియంత్రణ కోసం పాటుపడిన రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని, డిలిమిటేషన్ ప్రతిపాదనను తమ పార్టీ తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. భారతదేశ చరిత్రలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు అత్యంత కీలకమైనవి అని వ్యాఖ్యానించారు. ఈ అంశంపైన అందరం గట్టిగా కొట్లాడాలి.. వ్యతిరేకించాలి అని, లేకుంటే భవిష్యత్తు తరాలు క్షమించవు అని పేర్కొన్నారు. ఇప్పుడు మౌనంగా ఉంటే చరిత్ర మనల్ని క్షమించదని అన్నారు. అత్యంత కీలకమైన ఈ సందర్భంలో అందరూ కలిసి ఐక్యంగా ముందుకు నడవాలని కోరారు. భవిష్యత్తు రాజకీయాలను సమూలంగా మార్చే ఈ పరిణామం పైన అందరూ మాట్లాడాలని అన్నారు.

## గ్లోబల్ ఎనర్జీలో భారత్ లీడర్‌గా ఎదుగుతోంది:మంత్రి కిషన్‌రెడ్డి

మైనింగ్‌ను కూడా కొసాగించామని శుక్రవారం ట్వీట్ చేశారు. ఈ విజయం మనం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్లకు ఆజ్యం పోస్తుందని ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడికి ఉజ్వల భవిష్యత్తును నిర్ధారిస్తుందని కిషన్ రెడ్డి ట్వీట్‌లో ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో, ప్రపంచ ఇంధన కేంద్రంగా భారతదేశం ఎదగడానికి తన మార్గంలో పయనిస్తుందని పేర్కొన్నారు. ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేరుకున్న క్రమంలో భారత దేశ ఇంధన భద్రతకు బొగ్గు రంగం వెన్నెముకగా పనిచేస్తుందని తెలిపారు. అంకిత భావంతో కూడిన శ్రామికశక్తికి కిషన్ రెడ్డి తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కార్మికులు అవిశ్రాంత ప్రయత్నాలు, నిబద్ధత దీన్ని సాధ్యం చేశాయని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి తన ట్వీట్‌లో తెలిపారు.

## మిషన్ భగీరథ కొత్త పనులకు వెయ్యి కోట్లు:మంత్రి సీతక్క

తాగు నీటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రటరి డీఎస్ లోకేష్ కుమార్, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, సీఈలు, డీఈలు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం ఒక పత్రికలో తప్పుడు రాతలు రాస్తున్నారని మండిపడ్డారు.
ఆ కథనాల్లో నిజమెంతో ఎప్పటికప్పుడు నివేదించాలని స్పష్టం చేశారు. సరిగా తాగు నీటిని సరఫరా చేయకున్నా, తప్పుడు వార్తలను ఖండించకపోయినా చర్యలు తీసుకుంటామని మంత్రి ఘాటుగా హెచ్చరించారు. ప్రభుత్వం, అధికారులు వేరు వేరు కాదన్న సంగతి గుర్తుంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మిషన్ భగీరథ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రిజర్వాయర్లలో తాగు నీటికి తగినంత నీటి నిలువలు ఉన్నందున గతంలో తాగునీరు అందని గ్రామాలకు కూడా ఈసారి తాగునీరు సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో, ఏజెన్సీ గ్రామాల్లో బోర్లు వేసి తాగు నీరు అందిస్తున్నా పని గట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ అధికారం పోగానే తాగు నీరు రావడం లేదనే దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. మిషన్ భగీరథలో అప్పటి అధికారులు, సిబ్బందే పనిచేస్తున్నారని చెబుతూ సమస్యలు తలెత్తే పరిస్థితి లేకపోయినా ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏదైనా సాంకేతిక కారణాలతో అవాంతరాలు ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తాగునీటి అవసరాలకు ఇచ్చేందుకు ప్రతి కలెక్టర్ వద్ద రెండు కోట్ల రూపాయల నిధులను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.
మిషన్ భగీరథ హెడ్ ఆఫీస్‌లో 24 గంటల పాటు పని చేసేలా కాల్‌సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో సమస్యలకు తక్షణం పరిష్కార మార్గం చూపేలా గ్రామాల్లో మంచి నీటి సహాయకులను నియమించిన సంగతి గుర్తు చేశారు. కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో మిషన్ భగీరథ అధికారులు జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. వారితో సమన్వయం చేసుకుంటూ తాగు నీటి సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. జాగ్రత్తగా తాగు నీటిని వినియోగించాలని, తాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రోజు ఎనిమిది గంటలోపు మంచి నీటి సరఫరాపై తనకు నివేదిక సమర్పించాలని సూచించారు. ఎక్కడైనా తాగునీటి సమస్యలు తలెత్తితే తీసుకున్న చర్యలనూ నివేదించాలని ఆదేశించారు. వేసవి ముగిసే వరకు నిరంతరంగా సమీక్షలు నిర్వహిస్తానని మంత్రి తెలిపారు.మిషన్ భగీరథలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ సూపర్ సక్సెస్ అయ్యిందని మంత్రి సీతక్క తెలిపారు. టోల్ ఫ్రీ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు కాల్ సెంటర్‌కు అందిన మొత్తం ఫిర్యాదులు -554 ఉన్నాయని తెలిపారు. పట్టణాల్లో నీటి సమస్యపై 120 ఫిర్యాదులు -అందాయని వివరించారు. మిషన్ భగీరథ శాఖకు సంబంధించి 434 ఫిర్యాదులు -వచ్చినట్లు తెలిపారు. మిషన్ భగీరథలో 90 శాతం సమస్యలకు పరిష్కారం చూపినట్లయ్యిందని చెప్పారు. ఈ 434 సమస్యల్లో 389 పరిష్కారమయ్యాయని చెప్పారు. ఇంకా పరిష్కారం కావాల్సినవి 45 ఉన్నాయని తెలిపారు.

## జడ్జి ఇంట్లో నోట్ల కట్టలు

**ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తియశ్వంత్‌వర్మ**

**ఇంట్లో దొరికిననగదు అగ్నిప్రమాద సమయంలో**

**బయటపడిన కరెన్సీ కట్టలు**



న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో అగ్ని ప్రమాదం సమయంలో వెలుగు చూసినట్లుగా పేర్కొంటున్న భారీ నోట్ల కట్టల ఘటనపై సుప్రీం కోర్టు కొలీజియం శుక్రవారం ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. అలహాబాద్ హైకోర్టుకు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ బదలీకి ఆయన అధికార నివాసంలో భారీ ఎత్తున నగదు స్వాధీనం ఉదంతంతో సంబంధం లేదని సుప్రీం కోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. నిర్దేశిత నిబంధనల ప్రకారం ఈ వ్యవహారంపై అంతర్గత దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు, బదలీ నిర్ణయాన్ని ప్రస్తుత దర్యాప్తుతో నిమిత్తం లేకుండా తీసుకున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం స్పష్టీకరించింది. 'జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో ఘటనకు సంబంధించి తప్పుడు సమాచారాన్ని, వదంతులను వ్యాప్తి చేస్తున్నారు' అని సుప్రీం కోర్టు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది. నగదు దొరకడానికి ఆయన బదలీతో ముడిపెడుతున్న ఊహాగానాలను కోర్టు ఖండించింది. ఈ ఘటనకు సంబంధించిన సమాచారాన్ని, ఆధారాలను సేకరించి ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇప్పటికే అంతర్గత దర్యాప్తు ప్రారంభించారని కూడా సుప్రీం కోర్టు తెలియజేసింది. ఆ దర్యాప్తు నివేదికను భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)కి అందజేయనున్నారు. సిజెఐ, అత్యంత సీనియర్ న్యాయమూర్తులు నలుగురితో కూడిన సుప్రీం కోర్టు కొలీజియం జస్టిస్ వర్మ బదలీకి సిఫార్సు చేసింది. తరువాత సుప్రీం కోర్టు కన్సల్టీ జడ్జీలు, సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు, జస్టిస్ వర్మకు లేఖలు పంపారు. వారి స్పందనలను ప్రస్తుతం పరిశీలిస్తున్నారు. అటుపిమ్మట కొలీజియం ఈ అంశంపై తీర్మానం ఆమోదిస్తుంది. ఢిల్లీ హైకోర్టు వెబ్‌సైట్ సమాచారం ప్రకారం, జస్టిస్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా నమోదు అయ్యారు. ఆయన 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు.ఆయన 2016 ఫిబ్రవరి 1న అలహాబాద్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చే శారు. ఆయన ఆ తరువాత 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన ప్ర స్తుతం అమ్మకం పన్ను, జిఎస్‌టి, కంపెనీ అప్పీళ్లు, ఇతర అప్పీళ్ల కేసులను పరిశీలిస్తున్న డివిజన్ బెంచ్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ఢిల్లీ హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తుల్లో రెండవ స్థానంలో ఉన్న జస్టిస్ వర్మ శుక్రవారం కోర్టులో బాధ్యతలు నిర్వర్తించలేదు. ఆ విషయాన్ని హైకోర్టు మాస్టర్ న్యాయవాదులకు తెలియజేశారు. కాగా, సీనియర్ న్యాయవాది ఒకరు బెంచ్ ముందు ఈ అంశం ప్రస్తావించినప్పుడు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ బాధ, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జస్టిస్ వర్మ నివాసంలో భారీ అగ్ని ప్రమాదం దరిమిలా భారీగా నగదు కట్టలు బహిర్గతం కావడం గురించి ప్రభుత్వ అధికారులు కొందరు సమాచారం అందజేసిన తరువాత సర్వోన్నత న్యాయస్థానం కార్యోన్ముఖం అయినట్లు తెలుస్తోంది. జస్టిస్ వర్మను బదలీ చేయడమే కాకుండా ఆయనపై కఠిన చర్య తీసుకోవాలని కొలీజియంలోని సీనియర్ సభ్యులు కొందరు కోరినట్లు తెలుస్తోంది. ఆయన రాజీనామాను కోరాలని, అందుకు నిరాకరిస్తే సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత దర్యాప్తు ప్రారంభించాలని వారు కోరినట్లు తెలుస్తోంది.

సత్యమేవ జయతే



## జైదుపల్లి, తరిగోపుల లొ అక్రమ మైనింగ్ చేస్తున్నా వారిపై ప్రభుత్వం చెర్యలు తీసుకోవాలి. సీపీఎం డిమాండ్.





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మండల పరిధి లోని జైదు పల్లి, తరి గోపుల పరిధిలో పర్మిషన్ లేకుండా పంట పోల రైతులకు ఇబ్బందిగా రైతులకు ఇబ్బందులు పెడుతూ అక్రమ మైనింగ్ చేస్తున్న వారిపై ప్రభుత్వం వెంటనే చెర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఇక్కడ 70మంది వరకు కార్మికులు పనులు చేస్తున్నారు వారికీ దుమ్ము దూళి లొ పనులు చేస్తోనారు వారికీ లేబర్ ఇన్స్ రెన్సస్ సౌకర్యం లేదు కనీసం సౌకర్యాలు లేవు. మైనింగ్ అధికారులు యి ప్రభుత్వం నిద్ర మత్తు విడి ఇక్కడ జరుగుతున్న అక్రమ మీనింగ్ కు ఆపాలని సీపీఎం పార్టీ గా కోరుతున్నాము ఈ కార్యక్రమం లొ సీపీఎం జిల్లా నాయకులు నవీన్, గ్రామ నాయకులు నర్సిములు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షల కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్ పి కే.నారాయణ రెడ్డి.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను సందర్శించి బందోబస్త్‌ను పరిశీలించారు. విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి, భద్రతా ఏర్పాట్లపై సూచనలు ఇచ్చారు. ప్రశాంతంగా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, కేంద్రాల చుట్టుపక్కల అనవసరంగా తిరుగుతున్న అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టాలని సూచించారు.

అలాగే, పరీక్షా కేంద్రాల వద్ద రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఉల్లాసంగా, స్వేచ్ఛగా పరీక్షలు రాయాలని ఆకాంక్షించిన ఎస్పీ పరీక్షల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్పీ తెలిపారు.

## మా వికారాబాద్ లో రోడ్డు సరిగా లేక పిల్లనిచ్చే పరిస్థితి లేదు: స్పీకర్. గడ్డం ప్రసాద్ కుమార్.



సత్యమేవజయతే వికారాబాద్ జిల్లా....వికారాబాద్ జిల్లాలో రోడ్లు బాగా లేక పిల్లలను ఇవ్వకపోవడంతో పెళ్లిళ్లు కాకుండా అబ్బాయిలు అలాగే ఉండిపోతున్నారని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో స్పీకర్ మాట్లాడుతూ.. రోడ్లు బాగా లేక గ్రామాలకు రవాణా సౌకర్యం సరిగా లేదని చెప్పారు. రాష్ట్రమంతా రోడ్డు వేశామని ఎమ్మెల్యే హరీశ్ రావు అంటున్నారు. మా వికారాబాద్లో రోడ్లు లేక మా గ్రామాలుకు పిల్లలను ఇచ్చే పరిస్థితి కూడా లేదని అన్నారు

# పాలకులు మారినా దళితుల

### దళితుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

### నేడు మెదక్ లో డిహెచ్ పిఎస్ జిల్లా మహాసభ

### సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి

సత్యమేవ జయతే:మెదక్పాలకులు మారినా దళితుల బతుకులు మారట్లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని సీపీఐ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ కార్యదర్శి అకిరెడ్డి రాజిరెడ్డి విమర్శించారు. శుక్రవారం మెదక్ లో అయన విలేకర్లతో మాట్లాడారు. దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్ పిఎస్ ) జిల్లా మూడో మహాసభలు శనివారం మెదక్ లోని టిఎన్జీవో భవన్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 76ఏండ్లు గడిచిన నేటికీ జిల్లా లో కులవివక్ష, అంటరానితం, రెండుగ్లాసుల పద్దతి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు బడ్జెట్ లో వాటాగా కేటాయించాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. దళితులు ఆర్థికంగా ఎదుగేందుకు ఇవ్వాల్సిన సబ్సిడీ రుణాలు ఇవ్వడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.ప్రయివేట్ రంగంలో దళితులకు రిజర్వేషన్లు కల్పించాలని అయన డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సామాజిక న్యాయం,కులనిర్ములన కాగితాలకే పరిమితమైందని అయన వాపోయారు.దళితులను పాలకులు జెండాలు మోసే కూలీలుగా, ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారని అయన విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ళు, ఇతర సంక్షేమ పథకాల్లో దళితులకు ప్రత్యేకంగా వాటా కేటాయించాలని అయన డిమాండ్ చేశారు.దళితుల హక్కుల పరిరక్షణ కోసం దళిత హక్కుల పోరాట సమితి నిరంతరం ఉద్యమిస్తుందన్నారు.జిల్లా కేంద్రంలో తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే పునరుద్దరించాలని అయన డిమాండ్ చేశారు. మెదక్ లో అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం పాలకులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ముఖ్య అతిధిగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యేసు రత్నం అనిల్ కుమార్ లు హాజరువుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా నాయకులు సంగమేశ్వర్, వినయ్, ఎర్రదాసు, కొండి లక్ష్మణ్, కిషన్ తదితరులు ఉన్నారు.



# సెంట్రల్ జీఎస్టీ ఆఫీసులో లో సిబీఐ ఏసీబి సోదాలు

### 6గంటల పాటు జీఎస్టీ సూపరిండెంట్ పై విచారణ

### వివరాలు చెప్పడానికి అధికారుల నిరాకరణ

### ఆరు గంటల పాటు సిజీఎస్టి సూపరింటెండెంట్ ఆఫీసులో సిబీఐ తనిఖీలు

### రెండు వాహనాల్లో వచ్చిన సిబీఐ అధికారులు

సత్యమేవ జయతే:మెదక్రెండు వాహనాల్లో వచ్చి మెదక్ పట్టణంలోని సెంట్రల్ జీఎస్టీ ఆఫీసులో లో సిబీఐ ఏసీబి సోదాలు శుక్రవారం కలకలం సృష్టించాయి. మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం అరున్నర గంటల వరకు సిబిఐ లోని ఏసీబి ఇన్స్పెక్టర్ ధనుంజయ్ నేతృత్వంలో విచారణ జరిపి సెంట్రల్ జీఎస్టి సూపరిండెంట్ రవి రంజన్ అగర్వాల్ ను అరెస్ట్ చేసి హైదరాబాద్ లోని ఏసీబి కోర్టులోని జడ్జి ఎదుట హాజరుపరిచి జైలుకు తరలిస్తామని ఏసీబి అధికారులు తెలిపారు. సెంట్రల్ జీఎస్టి సూపరిండెంట్ రవి రంజన్ అగర్వాల్ పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో అతనిపై నిఘా పెట్టి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు.బీహార్ రాష్ట్రంలోని జహనబాగ్ ప్రాంతానికి చెందిన రవి రంజన్ అగర్వాల్ హైదరాబాద్ లోని మెహదిపట్నం లో నివాసం ఉంటారు.ఇతని అరెస్ట్ విషయమై భార్య ప్రియా, మెదక్ పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు.అయితే సెంట్రల్ జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులను సూపరిండెంట్ రవి రంజన్ అగర్వాల్ మామూళ్ళ కోసం పిడించేవారని తెలుస్తోంది. చిరు వ్యాపారులను సైతం వదల కుండా నెలవారీ మామూళ్లు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.క్రిష్ణ అనే వ్యాపారి పిర్యాదుమేరకు తనిఖీ లు జరిగినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.






# సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి.

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

### -మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ సిబ్బందితో కలెక్టర్ సమీక్ష.

సత్యమేవ జయతే- సంగారెడ్డి పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా , నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ ఇంజనీర్లు, మున్సిపల్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.

శుక్రవారం మిషన్ భగీరథ ఇంజనీర్లు , మున్సిపల్ కమిషనర్లతో కలిసి పట్టణం లోని డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద సమీక్ష సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు ముఖ్యంగా వేసవిలో నీటి ఎద్దడి సమస్య ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలంలో నీటి అవసరాలకు అనుగుణంగా తగినన్ని వాటర్ ట్యాంకులను సిద్ధం చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రత్యామ్నాయ నీటి వనరులను ఉపయోగించి పట్టణం , గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాను నిరంతరంగా కొనసాగించాలని ,జిల్లా లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు . పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందించడమే కాకుండా, నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అమృత జల్ 2.0 పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ పరిశీలించారు. పట్టణ ప్రజలకు ప్రతి రోజు తాగునీరు సరఫరా చేసే విధానాన్ని , రాజంపేట ఫిల్టర్ బెడ్‌ను సందర్శించి వాటర్ క్లీనింగ్ ప్రక్రియ, నీటి నిల్వ వివరాలను అడిగితెలుసుకున్నారు . మిక్సింగ్, క్లోరినేషన్ ప్లాంట్ల నిర్వహణపై సమగ్ర అవగాహన కలిగివుండాలని అన్నారు . సంగారెడ్డి పట్టణంలో సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకంగా, వేసవి కాలంలో పట్టణ పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరాతో పాటు పట్టణంలోని పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ , ఈ ఈ విజయలక్ష్మి , మునిసిపల్ కమిషనర్ ఎస్ సి వి కె చవాన్ , మునిసిపల్ డిప్యూటీ ఇంజనీరింగ్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ , పబ్లిక్ హెల్త్ అధికారి కృష్ణ మోహన్ , ఏ ఈ రఘువీర్ , అద్దికారి అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సత్యమేవ జయతే- అదిలాబాద్స్థానిక విద్యానగర్ లోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు.


ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల ను సందర్శించి విద్యార్థుల హాజరు శాతాన్ని డీఈఓ ప్రణితను అడిగి తెలుసుకున్నారు.పరీక్షా కేంద్రాలలో అన్ని మౌళిక వసతుల ను పరిశీలించి, పరీక్షలు అయ్యేంతవరకు పకడ్బందీగా వ్యవహరించాలని, విద్యార్థులు సెల్ ఫోన్లు, ఎలాక్ట్రానిక్ పరికరాలు , తదితర పరీక్షా కేంద్రాల కు తీసుకురాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని , ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని ప్రజా బ్యాలెట్ ఓటింగ్ విధానం...










**10 పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి ఓట్లేసిన మండల గ్రామాల ప్రజలు...**

**ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయమే శిరోధార్యం...**

**ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వంద శాతం ఓట్లేసిన ప్రజలు...**

**45వ రోజులుగా పోరాడుతున్న 13 గ్రామాల రైతులు ప్రజలు...**

**అసెంబ్లీ సమావేశాల్లోనే డంపింగ్ యార్డ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేయాలి...**

**రాజకీయాలకు అతీతంగా ఓటింగ్‌లో పాల్గొన్న మహిళలు నాయకులు ప్రజలు...**

**ప్రజా బ్యాలెట్ రూపంలో ప్రజాగ్రహం...**

సత్యమేవ జయతే - గుమ్మడిదలప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాభిప్రాయమే శిరోధార్యమైనందున ప్రజా బ్యాలెట్ రూపంలో ప్రజలు తమ నిరసనను తెలియజేశారు. సంగారెడ్డి జిల్లా గ్నుమ్మడిదల మండలంలోని ప్యారానగ్నర్, నల్లవల్లిలో జీహెచ్ఎంసీ, రాంకీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం గ్నుమ్మడిదల మండలంలోని 13 గ్రామాల్లో ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేసేందుకు ప్రజలు బ్యాలెట్ పోరాటాన్ని ఎంచుకున్నారు. 10 గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ ప్రక్రియలో 13 గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ముద్రించిన బ్యాలెట్ పత్రంలో ప్రజలు ఓటు వేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలను తయారు చేసుకుని ప్రజలు స్వచ్ఛందంగా తమ గ్రామ కూడలిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక జేఏసీ, ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు పోలింగ్ అధికారులుగా వ్యవహరించారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి డంపింగ్ యార్డ్ రద్దు కోసం ఓటింగ్‌లో పాల్గొన్నారు.

బారులు తీరి ఓటేసిన ప్రజలు

గ్నుమ్మడిదల మండలంలో నిర్వహించిన ప్రజా బ్యాలెట్ కార్యక్రమంలో ప్రజలు బారులు తీరి ఓట్లేశారు. సాధారణంగా అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎంతో ఆసక్తితో ఓట్లేస్తారు. తమ ఐదేళ్ల భవిష్యత్‌ను నిర్ణయించే ప్రజా ప్రతినిధుల్ని ఎన్నుకునేందుకు ప్రజలు విధిగా తమకు నచ్చిన వాళ్లకు ఓట్లేస్తారు. గ్నుమ్మడిదలలో నిర్వహించిన ప్రజా బ్యాలెట్ అందుకు కాస్త బిన్నంగా జరిగింది. ఇప్పటి వరకు ఐదేళ్ల పాటు పనిచేసే నాయకుడిని ఎన్నుకునేందుకు ఓట్లేసిన జనాలు తొలిసారిగా తమ జీవితాలే కాకుండా భవిష్యత్ తరాల ఉజ్వల భవిష్యత్‌ను కాపాడుకునేందుకు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ప్రత్యేక నమూనాతో ముద్రించిన బ్యాలెట్ పత్రంలో 1, డంపింగ్ యార్డును రద్దు చేయాలి. 2, డంపింగ్ యార్డు ఉండాలి. ఈ రెండు బాక్కుల్లో ఓట్లేసేలా బ్యాలెట్ పత్రాల్ని ప్రజలకు ఇచ్చారు. ప్రతి ఊర్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వల్ల తమ ఆధార్‌కార్డును చూపిస్తూ పేర్లు నమోదు చేసుకుని బ్యాలెట్ పత్రంలో ఓట్లేసి పోలింగ్ బాక్సులో వేశారు. గ్నుమ్మడిదలలో జేఏసీ చైర్మన్ జ్కెపాల్‌రెడ్డి, రైతు జేఏసీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచులు మంద బలరాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సీహెచ్ కుమార్‌గౌడ్ ఇతర నాయకులు ఓట్లేశారు. నల్లవల్లిలో జేఏసీ నాయకులు అంజనేయులు, హరి, కొత్తపల్లిలో మల్లేశ్‌గౌడ్ జేఏసీ నాయకులు ఓట్లేశారు. మంబాపూర్, బొంతపల్లి, దోమడుగ్ను, కానుకుంట, అనంతారం, వీరన్నగ్నూడెం, అన్నారంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో జనం ఉదయం 8 గ్నంటల నుంచే బారులు తీరి ఓట్లేశారు. మధ్యాహ్నం 12 గ్నంటల వరకు నిర్వహించిన పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఓట్లేశారు. ఏ రాజకీయ పార్టీల నాయకులు వచ్చి ప్రచారం చేయలేదు. ప్రజా సంఘాల పోరాట వేదిక ప్రజా బ్యాలెట్ కార్యక్రమం చేపట్టడంతో సమాచారం తెల్సుకున్న ప్రజలు ఎవరికి వారే వచ్చి ఓట్లేశారు. వాట్సప్ గ్రూపుల్లో తెల్సుకుని పోలింగ్ సమయం ముడిశాక కూడా వచ్చి ఓట్లేసి పోయారు.

డంపింగ్ యార్డు వద్దంటూ వంద శాతం ఓట్లేసిన జనం

ప్రజా సంఘాల పోరాట వేదిక, జేఏసీ సంయుక్తంగా నిర్వహించిన ప్రజా బ్యాలెట్ కార్యక్రమంలో పోల్కైన ఓట్లను మధ్యాహ్నం పూట లెక్కించారు. గ్రామాల వారికి పోల్కైన ఓట్లను 25 ఓట్ల చొప్పున కట్టలు కట్టి ఓట్లను వేరు చేసి లెక్కించారు. అత్యధికంగా గ్నుమ్మడిదలలో 1594 మంది, నల్లవల్లిలో 1250 మంది, మంబాపూర్‌లో 936 మంది, కొత్తపల్లిలో 737 మంది, బొంతపల్లిలో 667 మంది, దోమడుగ్నులో 518 మంది, కానుకుంటలో 297 మంది, అనంతారంలో 134 మంది, వీరన్నగ్నూడెంలో 316 మంది ఓట్లేశారు. అందులో 18 ఓట్లు మాత్రమే చెల్లుబాటు కాలేదు. మిగ్నతా 6431 మంది ప్రజలు తమ ప్రాంతంలో డపింగ్ యార్డును రద్దు చేయాలని కోరుతూ ఓట్లేశారు. జీహెచ్ఎంసీ, రాంకీ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం, అటవీ శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలు ఓటు రూపంలో నిరసన వ్యక్తం చేశారు. 45 రోజులుగా సాగ్నుతున్న ప్రజా పోరాటం వినూత్న రీతిలో ప్రజా బ్యాలెట్ ద్వారా నిరసన వ్యక్తం చేయడంతో చర్చనీయంశంగా మారింది.

అసెంబ్లీలోనే డంపింగ్ యార్డును రద్దు చేస్తూ ప్రకటన చేయాలి:కె.రాజయ్య, చిమ్ముల జ్కెపాల్‌రెడ్డి

ప్యారానగ్నర్, నల్లవల్లి డంపింగ్ యార్డును రద్దు చేస్తూ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం ప్రకటన చేయాలని ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కె.రాజయ్య, జేఏసీ చైర్మన్ జ్కెపాల్‌రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. ప్రజా బ్యాలెట్ కార్యక్రమం ముగింపు సందర్భంగా వారు మాట్లాడుతూ 50 గ్రామాల్లో ప్రజల జీవితాల్ని నాశనం చేసే డంపింగ్ యార్డును రద్దు చేసే వరకు పోరాటం కొనసాగ్నుతుందన్నారు. ప్రజలు 45 రోజులుగా పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. పర్యావరణం, పంటలు, జీవరాసులు, ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే డంపింగ్ యార్డును వెంటనే రద్దు చేయాలన్నారు. జవహర్‌నగ్నర్‌లో రాంకీ సంస్థ నిర్వాకం వల్ల అక్కడి ప్రాంతంలో గాలి, నీరు, భూమి, పరసరాలన్నీ కలుషితమయ్యాయన్నారు. ప్యారానగ్నర్‌లో చెత్తపోసి ఇక్కడి ప్రాంతాన్ని కూడా దెబ్బతీయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు అతిమేల మాణిక్, జి.సాయిలు, ఎం.నర్సింహులు, నాగేశ్వర్‌రావు, పాండురంగారెడ్డి, రాజయ్య, అశోక్, మల్లేశం, అనిల్ పాల్గొన్నారు.

# ఖండాలలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు

## -జిల్లా పాలనాధికారి రాజర్షి షా.




సత్యమేవ జయతే- అదిలాబాద్‌ఖండాల గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఖండాల గ్రామం లో 68 కుటుంభాలు, 342 జనాభా ఉందని, ఖండాల గ్రామము నుండి 4 కిలోమీటర్ల దూరం లో వాగు వద్ద బోర్వెల్ వేసి అక్కడి నుండి పైపు లైను ద్వార ఖండాల గ్రామము లోని జి ఎల్ ఎస్ ఆర్ ట్యాంకు ద్వారా ఉదయం 7:00 గం. లకు, సాయంత్రం 6:00 గం. లకు రోజుకు 10,000 లీటర్ల నీటిని సరఫరా చేయడము జరుగుతుందన్నారు.. ఉదయము ఒక గంట పాటు, సాయంత్రము ఒక గంట నీటిని సరఫరా చేయడం జరుగుతుందనీ ఆన్నారు.ముఖ్యంగా ఖండాల గ్రామము లో బూగర్భ జలాలు అడుగంటి పోవడము తో నీటి సరఫరా నిర్ణీత సమయం లో చేయడము జరుగుతుందని , ప్రత్యామ్నాయ దిశగా ట్యాంకర్ల ద్వారా నీటిని అవసరమైన సందర్భం లో గ్రామ పంచాయితి ట్యాంకరు ద్వార సరాఫరా చేయడము జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ నీరు రెండు రోజులకోసారి వస్తున్న సందర్భం లో తీవ్ర సమస్య ఏర్పడుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారని , అయితే గ్రామస్థులకు తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా గ్రామంలో నిర్మించిన చిన్నపాటి ట్యాంకు కు సమీపంలోని బోరుబావి నుంచి పైపులైన్ కనెక్షన్ యిచ్చి . దీని ద్వారా ప్రతి రోజు ఉదయం , సాయంత్రం రెండు సార్లు ఆ ట్యాంకు ను నింపడం జరుగుతుందని,దీంతో ఉదయం 5 వేల లీటర్లు, సాయంత్రం ఐదు వేల లీటర్ల ను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. భూగర్బజలాలు అడుగంటి పోవడం ద్వారా నీటి సమస్య తలెత్తుతుందని అందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.బావుల్లో నీరు అడుగంటిపోతున్న సందర్భం లో నీరు బురదగా వస్తున్నాయని, గ్రామస్తులు అవే నీరు త్రాగటం వల్ల అనారోగ్యానికి గురవుతారని, ఇంటింటికీ మిషన్ భగీరథ నల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడో దూరం లో ఉన్న బావి దగ్గరికి వెళ్లి నీరు తెచ్చుకోవడం కన్నా ఇంట్లోనే భగీరథ నల్లాల ద్వారా నీటిని వినియోగించుకోవాలని, కోరారు.



రేపటినుండి ప్రారంభం కారున్నా ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లా దృష్ట శ్రీ జి వెంకట్ సిఐ మోమిన్ పెట్,వికారాబాద్ జిల్లా గారి సూచనలు: మోమిన్ పెట్, మర్పల్లి, నవాబు పేట్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా రేపటి నుండి ప్రారంభం అవునన్నా ఐపీఎల్ క్రికెట్ మ్యచ్ లను కొంతమంది వ్యక్తులు చేసుకొని అక్రమంగా బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇట్టి విషయంపై సిఐ జి వెంకట్ గారు ప్రత్యేక దృష్టి సరించి మోమిన్ పెట్, మర్పల్లి, నవాబుపేట్ మండల పరిధిలో సాధారణ దుస్తులు లో ఉన్న పోలీస్ వార్చే స్పెషల్ టీంలనూ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రికెట్ బెట్టింగ్ కు అలవాటు పడి ఎంతోమంది తమ కుటుంబాలను రోడ్డున పడేలా చేస్తున్నారని బెట్టింగ్ పాల్పడే వారిని మరియు బెట్టింగ్ నిర్వహించే వారిని టెక్నికల్ స్పెషల్ టీం లా గుర్తించి ఇట్టి వ్యక్తుల పైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. అదేవిధంగా నిషేధించిన యాప్లను వినియోగిస్తున్నారని మరియు ఆన్లైన్లో ల్లో బెట్టింగ్ ఈ యాప్ ల ద్వారా బెట్టింగ్ కి పాల్పడుతున్నారని ఇటీవల ఇట్టి బెట్టింగ్ యాప్ లని ప్రమోట్ చేసిన వారిపై కేసుల నమోదు అయినాయని, అదేవిధంగా టీమ్ బెట్టింగ్ యాప్ లా ద్వారా బెట్టింగ్ కి పాల్పడే వారి పైన కూడా కేసులు నమోదు అవుతాయని చెప్పడం జరిగింది. ఇట్టి బెట్టింగ్ కి పాల్పడే వారి యొక్క వివరాలు తెలిపినట్లైతే 100 నెంబర్ కి గాని 8712670036 నంబర్ కి గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు. మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడును.

### పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా సరళిని కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేశారా త్రాగునీరు వంటి తదితర సౌకర్యాలు ఉన్నాయా లేదా అని సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అక్కడ సిబ్బందికి కలెక్టర్ సూచించారు.

## హైకోర్టును ఆశ్రయించిన యాంకర్ శ్యామల.



బెట్టింగ్ కేసులో తనమీద నమోదైన ఎఫ్ఐఆర్ ను క్వాష్ చేయాలని యాంకర్ శ్యామల పిటిషన్.

శ్యామల పిటిషన్ పై నేడు హైకోర్టులో విచారణ...

బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసినందుకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో యాంకర్ శ్యామలపై కేసు నమోదు.

Andhra%365 అనే ఆన్లైన్ గేమింగ్ యాప్ కు యాంకర్ శ్యామల ప్రమోషన్.

## రాష్ట్ర బడ్జెట్ పై మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్పందన..



సత్యమేవ జయతే - సూర్యాపేట సూర్యాపేట : అన్ని వర్గాలను మోసగించిన బడ్జెట్..
లేనివి వున్నట్లుగా చూపించిన మాయల మాంత్రికుడు రేవంత్..
అంచనాలకు సంబంధం లేకుండా అరచేతిలో వైకుంతం చూపించింద్రు..
కాంగ్రెస్ మ్యానిఫెస్టో పై పెట్టుకున్న ఆశలు మళ్ళీ ఆడియశాలయ్యాయి..
ప్రభుత్వ ఆదాయం తగ్గింది.. కాంగ్రెస్ నాయకుల ఆదాయం పెరిగింది..
లేని గొప్పాలకు పోయి.. నవ్వులపాలైనట్లుంది..
రాష్ట్ర బడ్జెట్ అన్ని రంగాల ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చింది..
రేవంత్ పాలనలో లక్షా 50 వేల పింఛన్లు కోత పెట్టింది వాస్తవం కాదా..
రూ.31 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.20 వేల కోట్లతో రుణమాఫీ చేశామని ఈ బడ్జెట్‌లో చెప్పారు..
గత ఏడాది రూ.5,888 కోట్ల రెవిన్యూ మిగులు ఉందన్నరు..
ఈ ఏడాది రెవిన్యూ మిగులు రూ.2,738 కోట్లు ఉంటుందన్నరు..
ప్రతి ఏటా రెవిన్యూ మిగులు ఉంటే రాష్ట్రం దివాలా తీసిందని ఎట్లా చెబుతరు..
గడిచిన ఏడాది మైనారిటీలకు వెయ్యి కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు..
మైనారిటీ మంత్రి లేదు.. కనీసం మైనార్టీలకు ఎమ్మెల్సీ కూడా ఇవ్వలేదు..
ప్రస్తుతం రాష్టంలో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లను మూసేసే కుట్ర జరుగుతుంది..
రాష్ట్రంలో బీసీలకు మొండిచేయి
బడ్జెట్‌లో బీసీలకు సబ్ ప్లాన్ పెట్టలేదు..
వాస్తవాలను దూరంగా.. నమ్మశక్యంగా లేని బడ్జెట్..
దళితులు, గిరిజనులు, బహుజనులు ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసాగించేలా ఉంది ఈ బడ్జెట్..
ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం తోడ్పడదు..

## ఆకస్మిక తనిఖీ.



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జి గాయత్రి దేవి చిట్కుల్లోని మహేశ్వరా మెడికల్ కాలేజ్ ను ఆకస్మిక తనిఖీ చేశారు ఇందులో భాగంగా స్కాన్ సెంటర్ ఎలా నిర్వహిస్తున్నారు మరియు వారు ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు పరిశీలించారు వారు తీసుకున్న వివిధ శాఖల అనుమతులను పరిశీలించారు

సత్యమేవ జయతే



## తక్షణమే ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్లను విడుదల చేయాలని ఓయూలో ర్యాలీ




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మెయిన్ లైబ్రరీ ఎదుట నిర్వహించిన నిరసన అనంతరం జేఏసీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో హామీ ఇచ్చిన ప్రకారం ఇప్పటివరకు 13 ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. నోటిఫికేషన్లు ఇంకా విడుదల చేయొద్దని నిరుద్యోగులు కోరుతున్నారని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సంవత్సరానికి రెండున్నర లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని దుయ్యబట్టారు . నోటిఫికేషన్లు విడుదల చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వచ్చేనెల 1వ తేదీ లోపు నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే వచ్చే నెలలో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిరుద్యోగులతో భారీ సింహగర్జన నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటికి స్పందించకపోతే ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ప్రకటించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ అంశంపై చర్చించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు.

%ళ10:07ూవీ, 3/21/2025ర% ం91 91213 73951: ఎండ్

## సిద్దిపేటకు చేరిన గోదావరి కన్నీటి గోస పాదయాత్ర..





సత్యమేవ జయతే – సిద్దిపేట సిద్దిపేట : కాంగ్రెస్ 15 నెలల పాలనలో సాగునీరు, తాగు నీరు ఇవ్వకుండా అటు రైతులను, ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరి కన్నీటి గోస పేరుతో ఐదు రోజులుగా ఆయన చేస్తున్న మహా పాదయాత్ర సిద్దిపేటకు చేరింది. ఈ సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని రెడ్డి సంక్షేమ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు అమలుకు సాధ్యంకాని హామీలను ఇచ్చి గతం బీఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసి అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టులు కుంగాయని అబద్ధం ప్రచారం చేసి ఇప్పుడు రైతులకు, ప్రజలకు సాగు తాగునీరు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.నీళ్లు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరణ చేశారని, ప్రతి ఎకరాకు నీళ్లు అందాలనే గొప్ప సంకల్పం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ దశను మార్చిన అపర భగీరథుడు కేసీఆర్ అని.. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్నికల సమయంలో అనేక అబద్ధాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం సేఫ్ అని చెప్పారని, మేడిగడ్డ నుంచి నీళు ఎత్తిపోసి వివిధ దశల ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం చేయాలని కేసీఆర్ చూశారని గుర్తు చేశారు.

కేసీఆర్‌కు మంచి పేరు రాకుండా ప్రాజెక్టును ఎండబెట్టారన్నారు. గోదావరి నది 365 రోజులు నాడు సజీవంగా ఉండేదని, అసమర్థత కాంగ్రెస్ పాలన వల్ల గోదావరి నది ఎండిపోయిందన్నారు. కేసీఆర్ మీద కోపంతో ప్రజలను ఇబ్బంది పడుతున్నారన్నారు. అందుకే ఎండిపోయిన గోదావరి నుంచి 180 కి.మీ పాదయాత్ర చేపట్టామని, ఇప్పటికైనా ప్రభుత్వం కళు తెరవాలన్నారు. నాడు ఉన్న గోదావరి లాగా నీళ్లు రావాలని, లేకపోతే మూకుమ్మడిగా ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ను బాధితునికి అప్పజెప్పిన ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మరియు వారి - సిబ్బంది




సత్యమేవ జయతే–జోగులాంబ గద్వాల జిల్లాధరూరు మండలం, నెట్టెంపాడు గ్రామానికి చెందిన మెకానిక్ పరుష రాముడు కు సంబంధించిన మొబైల్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు పడిపోవడంతో అట్టి ఫోన్ ను ట్రాఫిక్ ఎస్ఐ పెట్రోలింగ్ చేస్తుండగా మొబైల్ ఫోన్ దొరకడంతో పూర్తి వివరాలు తెలుసుకొని బాధితుడు మెకానిక్ పరశురాముడుకు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మరియు వారి సిబ్బంది చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు గారికి కి, మరియు వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు.

## స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ ని కలిసి న వికారాబాద్ జిల్లా ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులు , కాంటెస్ట్ ఎమ్మెల్యేబీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్.



వికారాబాద్ జిల్లా అభివృద్ధి చేయాలని కోరుతూ గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారిని కలిసి న వికారాబాద్ జిల్లా ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులు , కాంటెస్ట్ ఎమ్మెల్యేబీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్.
సత్యమేవ జయతే – వికారాబాద్

వికారాబాద్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి, వికారాబాద్ జిల్లా అభివృద్ధి గురించి విన్నవించడం జరిగింది. వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రివర్యులు మరియు అసెంబ్లీ స్పీకర్ గా మీ రు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు చాలా సంతోష దాయకం. హైదరాబాద్ పట్టణానికి ఆనుకుని కూతవేటు దూరంలో ఉన్న వికారాబాద్ జిల్లాలో అభివృద్ధి లేక ముఖ్యంగా పల్లె ప్రాంతాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని స్పీకర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వికారాబాద్ జిల్లా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భాగంగా ఉన్నప్పుడు నాయకులు అభివృద్ధి చేయలేదని ప్రజలు వాపోతున్నారు. ఇంతకుముందు కూడా అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రివర్యుల వారికి వివరించడం జరిగింది. దయచేసి స్పీకర్ గారు మరియు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు తమ సొంత జిల్లాను పట్టించుకొని అన్ని విధాల అభివృద్ధి చేయాలని స్పీకర్ గారిని కోరడం జరిగింది. వికారాబాద్ జిల్లాలో సుమారుగా 75% రోడ్లన్నీ అద్వానంగానే తయారై యాక్సిడెంట్లు జరుగుతున్నాయిబాలింతలు వయోవృద్ధులు దవాఖానకు వెళ్లాలంటే కష్టంగానే ఉంది.ముఖ్యంగా పల్లెటూరు రోడ్లు అభివృద్ధి చేయడం అత్యవసరం. రోడ్లు బాగు చేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరడం జరిగింది. వేసవి కాలంలో కూడా నీటి ఎద్దడి రావచ్చు దయచేసి త్రాగునీటి కరువు రాకుండా ప్రజలను కాపాడి నీటి సరఫరా పెంచి వృద్ధిపరచాలని కోరడం జరిగింది పల్లెల్లో విద్యావ్యవస్థ కుంటుపడింది. పాఠశాలలో ఉపాధ్యాయుల సరైన దామాషా పద్ధతులో లేక సరి అయిన వసతులు లేక బాల బాలికలకు ఇబ్బందిగా ఉంది.విద్యార్థులు లేక కొన్ని స్కూళు కూడా మూత పడి ఉన్నాయి. మండల స్థాయి వరకు వరకు కూడా ప్రైవేటు పాఠశాలలున్నందున ఫీజులు చెల్లించడం పేదలకుతలకు మించిన భారంగా అయింది. బాల బాలికలకు సరైన వసతులు లేవు. బాలికలకు మూత్రశాలలు మరుగుదొడ్లు లేక చదువు మానేస్తున్నారు ప్రజా సమస్యలు నాయకులు పట్టించుకోవడం లేదని ప్రజలు గోడు వెళ్ళబోసుకు ంటున్నా రు. విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు . బాలికలకు బాత్రూం మూత్రశాలలు లేక కూడా బాలికల విద్యకు విఘాతం కలుగుతుంది దామగుండం డిఫెన్స్ ప్రాజెక్టులో కోల్పోయిన భూములు ,ఉపాధి పేదలకు ఏదో విధంగా ఉపాధి కల్పించి సహాయం చేసి పొట్టకూటికి జరుగునట్లు చూడాలని కోరడం జరిగింది. దామగుండం అడవిలో ఉన్న పండ్లు ఫలాలు మిగతా వి ఉపాధి లాగా లభించేది. దయచేసి పేదల జీవనోపాధికి ఉపాధి గురించి ఆలోచించండి. పర్యాటక ప్రాంతం వలె అనంతగిరిని అభివృద్ధి చేసి దేవాలయాన్ని మరియు ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే పర్యాటకులు మన రాష్ట్రం వాళ్లే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ వాళ్లు కూడా రావటానికి ఆస్కారం ఉంది దయచేసి పద్మనాభ స్వామిటెంపుల్ అనంతగిరిని అభివృద్ధి పరచాలని స్పీకర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. విద్యా వ్యవస్థ వైద్య వ్యవస్థ పేదలకు అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నారు వైద్య సాయం విషయంలో తమరు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వచ్చి మండల్ లెవెల్లో వైద్యం అందినట్లు ఆరోగ్య కేంద్రాలు ఆధునికరించాలని%ఎవఎఅఎఅఅ% మందులుఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని కోరడం జరిగింది. విద్య వైద్యం ఉపాధి మరియు సామాజిక సంక్షేమ ఫలాలు పేదలకు అందునట్లు తమరు సహాయం చేయాలని విన్నవించడం జరిగింది. వయోవృద్ధులకు సమయానికి పెన్షన్ ఇవ్వాలని గ్రామాలను బాగు చేయాలని కోరుతూ, స్పీకర్ గారిని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధానికి దగ్గరలో ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోలేదు. వికారాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో చేరునట్లు తమరు శాయశక్తుల కృషిచేసి ముఖ్యమంత్రి వారి సహకారంతో వికారాబాద్ జిల్లాను అభివృద్ధి చేయాలని స్పీకర్ గారి నివాసములో కలిసి మనవి చేయడం జరిగింది. స్పీకర్ గారిని కలిసిన వారిలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అధ్యక్షులు అశోక్ యాదవ్
గొర్ల కాపరుల అధ్యక్షులు మధు యాదవ్ అభిమానులు పెద్దలు పాల్గొని స్పీకర్ గారికి వికారాబాద్ జిల్లా అభివృద్ధి గురించి విన్నవించడం జరిగింది. గౌరవనీయులైన స్పీకర్ గారు పాజిటివ్ గా స్పందించి పూర్తి సహాయం చేస్తానని ముఖ్యమంత్రి గారికి మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

## శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు..







సత్యమేవ జయతే – శ్రీశైలం
శ్రీశైలం : ఉగాది మహోత్సవాలకు శ్రీశైలంలో విస్తృతంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. మార్చి 27 నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే ఉగాది మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా కైలాసద్వారం వద్ద భక్తులు సేద తీరేందుకు విశాలమైన తాత్కాలిక షెడ్డును ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కైలాసద్వారానికి నిరంతరం మంచినీటి సరఫరా చేయాలన్నారు. ముఖ్యంగా కైలాసద్వారం నుండి భీమునికొలను వరకు తాత్కాలిక పైప్‌లైన్ ద్వారా మంచినీరు అందజేస్తున్నట్లు త ా లి ఎ ా ం ు .
కాగా ఈ ఏర్పాట్ల పరిశీలన భాగంగా శుక్రవారం కార్యనిర్వహణాధికారి వారు సంబంధిత ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగ అధికారులతో కలిసి కైలాసద్వారం, భీమునికొలను మెట్లమార్గం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. అదేవిధంగా హటకేశ్వరం, సాక్షిగణపతి వద్ద కూడా ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ ఎటువంటి అంతరాయం లేకుండా మంచినీటి సరఫరా ఉండాలన్నారు. అధికారులందరూ కూడా పరస్పర సమన్వయంతో ఆయా ఏర్పాట్లలలో నిమగ్నం కావాలన్నారు.
అనంతరం కార్యనిర్వహణాధికారి వారు కైలాసద్వారం వద్ద కన్నడ స్వచ్ఛంద సేవకులు నిర్వహిస్తున్న అన్నదాన శిబిరాన్ని పరిశీలించారు. దాతలు నిర్వహిస్తున్న అన్నదానానికి దేవస్థానం తరుపున పూర్తి సహాయ సహకారాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అక్కడి అన్నదానానికి దేవస్థానం తరపున పాలు, మజ్జిగను అందజేయాలన్నారు.
కాగా అక్కడి అన్నదాన నిర్వహణకు దేవస్థానం చలువపందిళ్లతో పాటు తాత్కాలిక విద్యుద్దీకరణను కూడా ఏర్పాటు చేసింది.
ఇక కైలాసద్వారం వద్ద తగినంత పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి చెత్తా చెదారాలను ఎప్పటికప్పుడు తొలగిస్తుండాలని దేవస్థానం పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా కైలాసద్వారం వద్ద భక్తులు కొబ్బరికాయలను సమర్పించే ప్రదేశములలో తగు పారిశుద్ధ్య ఏర్పాట్లు వుండాలన్నారు.
ఈ ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా కార్యనిర్వహణాధికారి వారు కాలిబాటతో వచ్చే పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించారు. కాలిబాటలోని ఏర్పాట్ల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులు అందరు కూడా ఆయా ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ శ్రీస్వామిఅమ్మ వార్లను దర్శించుకోవాలని కూడా భక్తులకు సూచించారు.
ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పీ మురళీబాలకృష్ణ, ఎం నరసింహారెడ్డి, పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి బీ మల్లికార్జునరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పీవీ సుబ్బారెడ్డి, సంబంధిత సహాయ ఇంజనీర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## , మూడు మండలాల లో జరిగేటటువంటి ఐపీఎల్ దుష్ట పోలీసుల వారి హెచ్చరికలు




సత్యమేవ జయతే –మోమిన్ పేట్/ మర్పల్లి /నవాబ్పేట్ నేటి నుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల దృష్ట్యా జి వెంకట్ సీఐ మోమిన్పేట్, వికారాబాద్ జిల్లా పోలీసు వారు పలు సూచనలు చేశారు. మోమిన్ పెట్, మర్పల్లి, నవాబ్ పెట్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా నేటి నుండి నుండి ప్రారంభం అవనున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లని కొంతమంది వ్యక్తులు ఆసరాగా చేసుకుని అక్రమంగా బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇట్టి విషయంపై మోమిన్ పెట్ సీఐ జి వెంకట్ ప్రత్యేక దృష్టి సారించి మోమిన్ పెట్, మర్పల్లి, నవాబ్ పెట్ మండల పరిధిలో సాధారణ దుస్తులు లో ఉన్న పోలీస్ వారిచే స్పెషల్ టీంలను ఏర్పాటు చేశారు ఈ క్రికెట్ బెట్టింగ్ కు అలవాటు పడి ఎంతోమంది తమ కుటుంబాన్ని రోడ్డున పడేలా చేస్తున్నారని బెట్టింగ్ పాల్పడే వారిని మరియు బెట్టింగ్ నిర్వహించే వారిని టెక్నికల్ మరియు స్పెషల్ టీం లా సహకారంతో గుర్తించి ఇట్టి వ్యక్తులపైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. అదేవిధంగా కొంతమంది ప్రభుత్వం నిషేధించిన బెట్టింగ్ యాప్లని వినియోగిస్తున్నారని మరియు ఆన్లైన్ లో బెట్టింగ్ యాప్ ల ద్వారా బెట్టింగ్ కి పాల్పడుతున్నారని ఇటీవల ఇట్టి బెట్టింగ్ యాప్ లని ప్రమోట్ చేసిన వారిపై కేసుల నమోదు అయినాయని, అదేవిధంగా ఇట్టి బెట్టింగ్ యాప్ ల ద్వారా బెట్టింగ్ కి పాల్పడే వారి పైన కూడా కేసులు నమోదు అవుతాయని చెప్పడం జరిగింది. ఇట్టి బెట్టింగ్ కి పాల్పడే వారి యొక్క వివరాలు తెలిసినట్టయితే 100 నెంబర్ కి గాని ,సి ఐ మోమిన్ పేట్ 8712670036 నెంబర్ కి గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు. మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడును.

సత్యమేవ జయతే
శనివారం 22 మార్చి 2025

# పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి.

## నిన్నటినుండి వచ్చే నెల 2 వవరకు 10వ తరగతి పరీక్షలు.


ఎలాంటి అక్రమాలు అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహించాలి.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంగారెడ్డి పట్టణంలోని రిషి పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షలు శు క్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. నేటి నుండి వచ్చేనెల 2 తేదీ వరకు సంగారెడ్డి జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో 122 పరీక్ష కేంద్రాలు, 22 వేల 423 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ విద్యార్థులకు కల్పించిన సదుపాయాలు పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అక్రమాల అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు.

. పరీక్షా కేంద్రాలలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు మరోసారి కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో కరెంట్ డిమాండ్..!!




సత్యమేవ జయతే -తెలంగాణగురువారం సాయంత్రానికి 17 వేల మెగావాట్లుగా నమోదు నిరుటి కన్నా ఈసారి 3,605 మెగావాట్లు ఎక్కువగా రికార్డుహైదరాబాద్, రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పతాక స్థాయికి చేరుకుంది.

గురువారం సాయంత్రం 4:39 గంటలకు 17,162 మెగావాట్లుగా నమోదైంది. గతేడాది ఇదే రోజున 13,557 మెగావాట్ల డిమాండ్ రికార్డయింది. నిరుడు మార్చి 8న అత్యధిక విద్యుత్ డిమాండు 15,623 మెగావాట్ లుగా నమోదైంది. నిరుడు కన్నా ఈసారి 1,539 మెగావాట్లు అధికంగా డిమాండ్ వచ్చింది.

ఈనెల 18న 16,976 మెగావాట్ల డిమాండ్ రాగా గురువారం గరిష్ట పీక్ డిమాండ్ నమోదు అయింది. రాష్ట్రంలో మార్చి నెల నుంచి ప్రతిరోజు విద్యుత్ డిమాండ్ 16 వేల మెగావాట్లకు మించి నమోదవుతున్నది. సర్కారు అనుకున్నట్లే ఈసారి అత్యధిక డిమాండ్ 17 వేల మెగావాట్లు దాటింది.

అయినా.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా కరెంట్ సరఫరా జరుగుతోంది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో కూడా రికార్డు స్థాయిలో డిమాండ్లు నమోదవుతున్నాయి. గురువారం 11,017 మెగావాట్ల డిమాండ్ రికార్డయింది. నిరుడు సెప్టెంబరు 20న అత్యధికంగా 9,910 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. ఈసారి 1107 మెగావాట్లు ఎక్కువగా నమోదైంది.

# రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు..



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మొత్తం 11,547 పాఠశాలల నుంచి 5.09 లక్షల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 సెంటర్లు ఏర్పాటుచేశారు. 25 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్షలకు అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.



ఔదార్యం చాటుకున్న బీఆర్ఎస్ నేత..

సిరిసిల్ల రూరల్, మార్చి 21: సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత కట్ట రవి కుమార్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మండపల్లి శివారులోని కేసీఆర్ నగర్ (డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం) లో టెన్త్ విద్యార్థులకు బాసటగా నిలిచారు. కేసీఆర్ నగర్‌కు సరైన బస్సులు లేకపోవడంతో, టెన్త్ విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో.. వారి కోసం పరీక్షలు పూర్తయ్యే వరకు ఉచితంగా ఆటో ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కట్ట రవికుమార్‌కు టెన్త్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పన్నులను గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా అందించిన విషయం తెలిసిందే. కేటీఆర్ స్ఫూర్తితో విద్యార్థులకు ఉచిత ఆటో ఏర్పాటు చేసినట్లు కట్ట రవి తెలిపారు.

# మహిళా కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీకొట్టిన లారీ.. గాయపడ్డ 15 మంది



సత్యమేవ జయతే - మహబూబాబాద్


మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం కూలీలతో వెళ్తున్న ఆటోను పెద్దనాగారం స్టేజి సమీపంలో ఓ లారీ ఢీకొట్టింది. దీంతో 17 మంది గాయపడ్డారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండగా, మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన 14 మంది, ఫతేపురం గ్రామానికి చెందిన ముగ్గురు మొత్తం 17 మంది మహిళా కూలీలు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలంలో మిర్చి ఏరడానికి ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో పెద్దనాగారం స్టేజీ సమీపంలోని ఇటుకల బట్టి వద్ద ఎదురుగా వస్తున్న లారీ.. ఆటోను ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన ఆటో రోడ్డు పక్కన ఉన్న ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లింది. అందులో ఉన్నవారంతా చెల్లాచెదురుగా పడిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మూడు అంబులెన్సుల్లో మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. వారిలో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు.

# -ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడడమే ప్రధాన లక్ష్యం.

### -పూర్తిస్థాయిలో ప్రమాదాల నివారణకు చర్యలపై సమీక్షా

### -పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

సత్యమేవ జయతే/ రామగుండం రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోనీ జాతీయ రహదారి %చీఎ-63, చీఎ%-363 మరియు రాష్ట్ర రహదారి %వాఎ-1, వాఎ-24, వాఎ-08, క్ఫ్ష్రవతీ =ఖఎం% లలో 2022 నుండి 2024 వరకు జరిగిన ప్రమాదాల వివరాలు, చనిపోయిన వారికీ వివరాలు, ప్రమాదం గల కారణాలు, ప్రమాదాల నివారణ తీసుకొన్న చర్యలు, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, తదితర అంశాలపై ట్రాఫిక్ పోలీస్ మరియు సంబందింత పోలీస్ స్టేషన్ ల అధికారులతో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా "రోడ్డు సేఫ్టీ" సమీక్షా సమావేశం నిర్వహించారు పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రాంతాలను, బ్లాక్ స్పాట్స్ ను పవర్ గూగుల్ మ్యాపింగ్ ద్వారా సీపీ ను వివరించారు



సిపి మాట్లాడుతూ ..... రామగుండం పోలీస్ కమిషనర్ పరిధి మొదల నుంచి చివరి వరకు ప్రయాణించే వారికి ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీ పై ఒక నమ్మకం, భరోసా కలగాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని , బ్లాక్ స్పాట్ల వద్ద పోలీస్, ట్రాఫిక్ అధికారులు, ఇతర సంబందిత అధికారుల తో కలిసి స్పాట్స్ సందర్శించి ప్రమాదాలకు సంబందించిన కారణాలు గుర్తించాలి, నివారణ మార్గాలను గుర్తించి పరిష్కార మార్గాల ఏర్పాటుకు కృషి చేయాలి. రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారుల పై అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్ లను ఏర్పాటు చేయాలని, కెమెరాలు, లైట్లు, స్పీడ్ కెమెరాలు, జంక్షన్ ల వద్ద, పాదచారులు రోడ్డు దాటే దగ్గర జీబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని సిపి సూచించారు. మీ మీ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలను సందర్శించాలి ప్రతి విషయం తెలుసుకోవాలి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేయాలి. రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ ఉండాలి. సిసి కెమెరాల ఏర్పాటు కు ప్రాముఖ్యత ఇవ్వాలి నేర నియంత్రణలో ప్రధాన పాత్ర సీసీ కెమెరాలు పోషిస్తాయి. ప్రజలు రద్దీ ఉండే ప్రాంతాల్లో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కాకుండా స్నాచింగ్, రాబరీ, గంజాయి అక్రమ రవాణాను మరియు ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించవచ్చు. డ్యూటీ సమయంలో సిబ్బంది మరియు అధికారులు స్వీయ రక్షణ పాటిస్తూ , జాగ్రత్తలు తీసుకోని విధులు నిర్వహించాలి అని సూచించారు.

ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, రామగుండం శ్రీ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఐటీసీ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, సిసి హరీష్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆందోళనలో అసాంఘిక శక్తులు ప్రవేశించే అవకాశం : డీసీపీ బాలస్వామి




సత్యమేవ జయతే - హైదరాబాద్హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలో అన్ని రకాల ఆందోళనలను నిషేధిస్తూ అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌కు వ్యతిరేకంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసనల్లో అసాంఘిక శక్తులు చేరే అవకాశం ఉందని ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి తెలిపారు. పరిస్థితులను దెబ్బతీసి, ప్రశాంత వాతావరణన్ని చెడగొట్టే ప్రయత్నాలు జరగవచ్చని చెప్పారు. ఈ విషయాల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అడిషనల్ డీసీపీ నర్సయ్య, ఏసీపీ జగన్, సిఐ రాజేందర్ లతో కలిసి ఆయన మాట్లాడారు. గత వారం రోజులుగా యూనివర్సిటీలో జరుగుతున్న ఆందోళనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. సర్క్యులర్ కు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అధికారులకు వినతి పత్రాలు అందజేయాలని, దీనికి అవకాశం కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అసాంఘిక శక్తులు ఓయూలో చొరబడి అలజడి సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని విశ్వసనీయవర్గాల నుంచి తమకు సమాచారం అందిందని చెప్పారు. అసాంఘిక శక్తుల ఆకర్షణలకు లోను కాకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు చేరవేయాలని సూచించారు. ఒకపక్క అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేసుకుంటే తమకేమీ అభ్యంతరం లేదని తెలిపారు.

# నిమ్స్‌లో పీడియాట్రిక్ న్యూరాలజీ ఎపిలెప్సీ మానిటరింగ్ విభాగం ప్రారంభం

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : రోటరీ క్లబ్ మోయినాబాద్, ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ ఆర్థిక సహకారంతో నిమ్స్ దవాఖానలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ పీడియాట్రిక్ న్యూరాలజీ అండ్ ఎపిలెప్సీ విభాగాన్ని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప ప్రారంభించారు. 4 వేల చదరపు ఫీట్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ విభాగంలో ఆత్యాధునిక ఐసీయు, హెచ్ఎవి, అడ్వాన్స్‌డ్ ఎపిలెప్సీ మానిటరింగ్ యూనిట్, పాలిస్కోనోగ్రఫీ, స్టీరియో ఈఈజీ తదితర పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చారు.



ఈ విధానంలో ప్రైవేట్, కార్పొరేట్ దవాఖానలో రూ.10 లక్షల నుంచి రూ.15లక్షల వరకు ఖర్చు వస్తుందని, కాని నిమ్స్‌లో ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ లాంటి ప్రభుత్వ పథకాలతో పూర్తిగా ఉచితంగా అందిస్తామని డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీమియర్ ఎనర్జీస్ చైర్మన్ సురేందర్ పాల్ సింగ్, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి, డాక్టర్ రాంప్రసాద్, ఏకేఎస్ ఉదయ్ పిలానీ, నిమ్స్ కార్డియో థొరాసిక్ సర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ అమరేశ్ రావు మలెంపాటి, న్యూరాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సూర్యప్రభ తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

శనివారం 22 మార్చి 2025

## పుప్పాల్‌గూడలో గంజాయి కలకలం



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : నగర శివారు ప్రాంతంలోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి ముఠా కలకలం రేపింది. గత కొన్ని రోజులుగా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సరఫరా కేంద్రాలు రోజుకోటి వెలుగులోకి వస్తున్నాయి. ప్రధానంగా లేబర్ క్యాంపులు పలు కాలనీలు, అపార్ట్‌మెంట్‌లతోపాటు గ్రామాల్లోనూ గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగుతుండడం విశేషం.
ఇటీవల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఏకంగా మూడు కిలోల గంజాయి సంచిని ఎస్ఓటి పోలీసులు పట్టుకోగా, కోకాపేట గ్రామంలోని 450 గ్రాములు గంజాయిని విక్రయిస్తుండగా పట్టుకున్నారు. ఇది మరవక ముందే పుప్పాలగూడలో శుక్రవారం 650 గ్రాముల గంజాయి సీజ్ చేసినట్లు నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తెలిపారు. గంజాయి విక్రయిస్తుండగా శ్రీకాంత్ అనే యువకుడిని పుప్పాలగూడలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు శ్రీకాంత్‌పై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నార్సింగి పోలీసులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అరకు నుండి గంజాయి తెచ్చినట్లు పోలీసుల ముందు నిందితుడు ఒప్పుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు.

**విద్యార్థులే టార్గెట్ గా గంజాయి విక్రయం**

నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజులుగా విద్యార్థులు, కార్మికులే లక్ష్యంగా గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ప్రధానంగా హాస్టల్లో కార్మిక కేంద్రాలు లక్ష్యంగా గంజాయి ముఠాలు కేంద్రాలను ఏర్పాటు చేసుకొని యదేచ్ఛగా అమ్ముతున్నారు. ఇందుకు అలవాటు పడిన యువత ప్రతిరోజు గంజాయి మత్తులో నవ్వుతూ రోడ్డు ప్రమాదాలు కుటుంబ కలహాలు తదితర గొడవలకు దిగుతూ శాంతి భద్రతలకు ఘాతం కలిగిస్తున్నారు. దీంతో పోలీసులు పట్టిష్టమైన చర్యలు తీసుకున్నందుకు రంగంలోకి దింపి గంజాయి ముఠాలపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలు సస్పెండ్..

## ఎత్తుకొని బయటకు తరలించిన మార్షల్స్



సత్యమేవ జయతే - బెంగళూరు
బెంగళూరు : కర్ణాటక అసెంబ్లీలో రచ్చ జరిగింది. ఈ నేపథ్యంలో సభకు అంతరాయం కలిగించిన 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలను ఆరు నెలల పాటు సస్పెండ్ చేశారు. వారు సభ నుంచి వెళ్లకపోవడంతో మార్షల్స్‌తో బలవంతంగా బయటకు పంపించారు. శుక్రవారం కర్ణాటక అసెంబ్లీని రెండు అంశాలు కుదిపేశాయి. కాంట్రాక్టు పనుల్లో ముస్లింలతో పాటు మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును సభలో ప్రవేశపెట్టారు. బీజేపీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించడంతో సభలో గందరగోళం చెలరేగింది.
కాగా, తనపై హనీ ట్రాప్ జరిగిందని సహకార శాఖ మంత్రి కెఎన్ రాజన్న అసెంబ్లీలో ఆరోపించారు. కేంద్ర ప్రముఖులతో సహా 48 మంది వరకు రాజకీయ నేతలు హనీ ట్రాప్ బాధితులుగా ఉన్నారని అన్నారు. అయితే బ్లాక్‌మెయిల్, బలవంతపు వసూళ్లు జరుగుతున్నాయని బీజేపీ ఎమ్మెల్యేలు ప్రతిగా ఆరోపించారు. ఆధారాలు సూచించే సీడీలను చూపుతూ వెల్‌లోకి దూసుకెళ్లారు. వీటిపై దర్యాప్తు జరుపాలని డిమాండ్ చేశారు.
మరోవైపు ఈ గందరగోళం మధ్యే ఆర్థిక బిల్లును అసెంబ్లీలో ఆమోదించారు. అయితే నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించినట్లుగా బీజేపీ ఎమ్మెల్యేలు పొరపాటుపడ్డారు. వెల్ వద్ద నిరసన చేస్తున్న వారు ఆ బిల్లు ప్రతులను చించివేశారు. స్పీకర్ యూటీ ఖాదర్ కుర్చీపైకి కాగితాలు విసిరేయడంతో సభలో గందరగోళం తలెత్తింది.
కాగా, సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించడంతో 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలను ఆరు నెలల పాటు అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు. న్యాయ శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ ప్రవేశపెట్టిన ఈ బిల్లును సభ ఆమోదించింది. అయితే సస్పెండైన 18 మంది బీజేపీ సభ్యులు సభ నుంచి వెళ్లేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో మార్షల్స్ సహాయంతో వారిని బలవతంగా ఎత్తుకొని బయటకు తరలించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## త్రిపురలో భాషా వివాదం.. రోమన్ స్క్రిప్ట్

## కోసం విద్యార్థులు డిమాండ్




సత్యమేవ జయతే - అగర్తలా ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలో భాషా వివాదం చెలరేగింది. ఆ రాష్ట్ర అధికార భాషల్లో ఒకటైన కోక్‌బోరోక్‌కు రోమన్ లిపిని ఆమోదించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీ ప్రారంభమైన తొలి రోజున రాజధాని అగర్తలాలో ట్విప్రా స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో భారీగా నిరసన చేపట్టారు. అసెంబ్లీ, హైకోర్టు, విమానాశ్రానికి వెళ్లే ముఖ్య రహదారులను బ్లాక్ చేశారు. దశాబ్దాల నాటి తమ డిమాండ్‌ను నెరవేర్చాలని గిరిజన విద్యార్థుల సంస్థ టీఎస్ఎఫ్ డిమాండ్ చేసింది.
కాగా, వందలాది మంది టీఎస్ఎఫ్, యూత్ టిప్రా ఫెడరేషన్ (వైటీఎఫ్) కార్యకర్తలు రహదారుల్లోని కీలక కూడళ్ల వద్ద గుమిగూడారు. కోక్‌బోరోక్‌కు రోమన్ స్క్రిప్ట్‌ను అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ మేరకు ప్లకార్డులు ప్రదర్శించారు.మరోవైపు అధికారిక రికార్డులు, విద్యలో ప్రస్తుతం వినియోగిస్తున్న బెంగాలీ లిపి స్థానంలో రోమన్ లిపిని అమలు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నేత డిమాండ్ చేశారు. స్థానికంగా పెద్దదైన గిరిజన వర్గానికి చెందిన ఈ లిపి ప్రాధాన్యతను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.
కాగా, విద్యార్థుల నిరసన వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అసెంబ్లీకి వెళ్లేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు నిరసన విరమించాలని పోలీసులు, భద్రతా సిబ్బంది సూచించారు. లేకపోతే చట్టపరంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు. అయితే తమ డిమాండ్ కోసం నిరసనను ఉధృతం చేస్తామని గిరిజన విద్యార్థి సంఘాలు స్పష్టం చేశాయి.

## బాలికపై లైంగికదాడి.. నిందితుడికి 25ఏండ్ల జైలుశిక్ష

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : నల్లకుంట పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన ఓ మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి కేసులో నిందితుడు రాజనాల రమేష్ అలియాస్ వెంకటేష్‌కు 25 ఏండ్ల జైలు శిక్షతోపాటు 5వేల జరిమానా విధిస్తూ పోక్సోకోర్టు జడ్జి టి.అనిత శుక్రవారం తీర్పు వెల్లడించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరునెలల జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బాలికకు 7లక్షల నష్టపరిహారం అందించాలని న్యాయ సేవాధికార సంస్థకు సూచించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ్‌రెడ్డి కథనం ప్రకారం కాచిగూడ బస్టాప్ పక్కన నివసిస్తున్న బాలికను కిడ్నాప్ చేసి రైల్వే స్టేషన్‌కు ఎదురుగా ఉన్న స్ట్రీట్ నెం.4 ప్రాంతంలో లైంగిక దాడికి పాల్పడినట్టు ఫిర్యాదుదారుడి సమాచారం మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. బాలిక అరుపులకు సదరుప్రాంతానికి చేరుకున్న ఫిర్యాదుదారుడు 100 డయల్ చేయడంతో ఘటనాస్థలానికి చేరుకునే సమయానికి నిందితుడు అక్కడినుంచి పారిపోయాడు. విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడిని పట్టుకుని విచారించి రిమాండ్‌కు తరలించారు. అనంతరం పోలీసులు పూర్తి సమాచారంతో విచారణాధికారి మొగలిచర్ల రవి చార్జీషీట్ దాఖలు చేశారు. 2023నుంచి సుధీర్ఘ



విచారణ చేపట్టిన కోర్టు నిందితుడు నేరం చేసినట్టు రుజువు కావడంతో శిక్షను ఖరారు చేశారు. ఈ కేసుకు సహకరించిన టి.కల్పన లీగల్ సపోర్టు ఆఫీసర్, అధికారి బి.జగదీశ్వర్‌రావులను అభినందించారు.

## కటకటాల్లో బెట్టింగ్ బ్యాచ్.. బినామీ

## పేర్లతో సిమ్ కార్డులు, బ్యాంక్ అకౌంట్ల నిర్వహణ

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : బెట్టింగ్ బ్యాచ్‌ను పోలీసులు కటకటాల వెనక్కి నెట్టారు. ఆన్ లైన్‌లో యూట్యూబ్ ఛానల్ క్రియేట్ చేసి బెట్టింగుల్లో లాభాలు ఆర్జించినట్లు ఫేక్ వీడియోలను క్రియేట్ చేసి అమాయకుల్ని ఆకర్షిస్తారు ఈ కంత్రీగాళ్ళు. బెట్టింగుల్లో లక్షలాది రూపాయలు కొల్లగొట్టే ఈ గ్యాంగ్‌ను ఎల్లారెడ్డిగూడలో సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, మధురానగర్ పోలీసులు కలిసి పట్టుకున్నారు. ఐదుగురు నిందితుల్ని అరెస్ట్ చేసి..రూ.1.50 లక్షలతో పాటు బెట్టింగ్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.
పోలీసుల కథనం ప్రకారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు చెందిన సోనులే శ్రీకాంత్(28), గుర్లే హరీష్(29), గుర్లే సతీష్(31) కుమార్, సోనులే తిరుపతి(29), ఆదె వినోద్(28) లు ఇంటర్మీడియట్ చదువుకునే రోజుల్లో కామన్ ఫ్రెండ్స్. వృత్తి రీత్యా కార్పెంటర్ పనులు చేసే వీరు ఎల్లారెడ్డిగూడ శ్రీ దివ్య ఎన్‌క్లేవ్‌లో ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకుని.. ఆన్ లైన్ బెట్టింగ్, సట్టా, మట్కా దందా గ్యాంగ్‌ను నిర్వహిస్తున్నారు. వాట్సాప్, ఫేస్ బుక్ ఐడీలు క్రియేట్ చేసి ఆన్ లైన్‌లో యూట్యూబ్ ఛానల్ ద్వారా బెట్టింగ్ లను ఆకర్షిస్తున్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఒక్కొక్కరి నుంచి వెయ్యి రూపాయలను కలెక్ట్ చేస్తారు. అమాయకులకు అత్యాశ చూపి బెట్టింగ్ దందాలోకి దింపుతారు. తొలుత చిన్న మొత్తంలో బెట్టింగ్ ఆడించి వారికి లాభాలు చూపుతారు. పెద్ద మొత్తంలో బెట్టింగ్ డబ్బులు పెట్టగానే వారిని మోసం చేసి వారి డబ్బును కాజేస్తారు.
అలా లక్షలాది రూపాయలను బెట్టింగ్ రాయుళ్ల కొల్లగొట్టారు.



విశ్వసనీయ సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపుదాడులు నిర్వహించి అయిదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.1.50 లక్షలతో పాటు ట్యాబ్, మ్యాక్ బుక్,సట్టా, మట్కా చీటీలు, 18 సెల్ ఫోన్లు, రూ. 2,13 697 బెట్టింగ్ బ్యాంక్ అకౌంట్, 2 కలర్ ప్రింటర్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు తదుపరి దర్యాప్తు కోసం మధురానగర్ పోలీసులకు అప్పగించారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించారు.

## బస్తీ దవాఖానాల్లో అంతంత మాత్రంగా వైద్య సేవలు..

## సరైన స్టాఫ్ లేక ఇబ్బందులు



సత్యమేవ జయతే - మైలార్‌దేవ్‌పల్లి
మైలార్‌దేవ్‌పల్లి : కేసీఆర్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. సరైన సిబ్బంది లేకపోవడంతో.. రోగులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. రోగులు కూడా అంతంత మాత్రంగానే వచ్చి నామమాత్రం సేవలు పొందుతున్నారు. వారంలో ఒక రోజు మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. బస్తీ దవాఖానాల్లో వైద్య పరీక్షలు చేసేందుకు సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల్లోకి వెళ్లి పరీక్షలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.
బస్తీ దవాఖానాలకు ప్రతి రోజు 60-70 మంది రోగులు వచ్చి వైద్య సేవలు పొందుతుంటారు. వారికి వైద్య పరీక్షలు చేయడంతో పాటు పరీక్షించి మందులను అందిస్తారు. ఈ ప్రక్రియను పూర్తిగా రిజిస్టార్‌లో నమోదు చేస్తారు. అనంతరం 3 గంటలలోపు ఈ ప్రక్రియను ఆన్‌లైన్ డెటాలో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. కానీ సరైన డాటా ఎంట్రీ సిబ్బంది, సరిపడా నర్సులు మాత్రం కానరావడం లేదు. దీంతో ఉన్న ఒకరిద్దరు సిబ్బందితోనే ఈ ప్రక్రియనంతా పూర్తి చేయడంతో పనా భారం అధికమవుతుందని ఒత్తిడికి లోనవుతున్నారు. డాటా ఎంట్రీ సిబ్బంది, ఎక్కువ నర్సులను నియమిస్తే ఉన్న సిబ్బందికి భారం తగ్గనుంది.
అరకొరగా మందులు%ా
%బస్తీ దవాఖానాలకు వచ్చే రోజులకు మందులు సరిగ్గా అందుబాటులో ఉండడం లేదు. ఒక ప్రాథమిక ఆరోగ్యం 2-3 బస్తీ




దవాఖానాల నిర్వహణను చూస్తుంది. నెలకు సరిపడా మందులు ఒకేసారి ఇస్తుంటారు. బస్తీ దావాఖానాలకు వచ్చే రోగుల సంఖ్యకు పీహెచ్‌సీ అందించే మందులకు పొంతనలేకుండాపోతుంది. ప్రభుత్వం అందజేస్తున్న మందులు కేవలం 15 రోజులకు మాత్రమే సరిపోతున్నాయని మిగతా రోజుల్లో స్థానికంగా ఉన్న పీహెచ్‌సీలకు వెళ్లి తీసుకోవాల్సిందిగా సిబ్బంది చూసిస్తున్నారు. దీంతో పలుమార్లు రోగుల సహాయకులకు, బస్తీ దవాఖానా సిబ్బందికి పలుమార్లు వాగ్వివాదం చోటు చేసుకుంటున్నాయి. రోగులకు సరిపడా మందులు లేన్నప్పుడు బస్తీ దవాఖానాలను ఎందుకు నిర్వహిస్తున్నారని ఘర్షణలకు దిగుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి.
డాటా ఎంట్రీ ఆపరేటర్, స్టాఫ్ నర్సులను పెంచాలి
బస్తీ దవాఖానాల్లో రోగులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అత్తాపూర్ డివిజన్ పాండురంగానగర్‌లోని బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ శ్రీ తెలిపారు. ప్రతి రోజు 70-80 మంది రోగులు వైద్య సేవలు పొందేందుకు వస్తారన్నారు. వారికి సరైన మందులు అందించడంతో పాటు సూచనలు, సలహాలు ఇస్తున్నామన్నారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా మందులు అందుబాటులో ఉండడం లేదు. దీంతో మందుల కొరత సమస్య పెరుగుతుంది. బస్తీ దవాఖానాలో ఒక మెడికల్ ఆఫీసర్ డాక్టర్‌తో పాటు ఇద్దరు స్టాఫ్ నర్సులు ఉంటారు. కానీ ప్రస్తుతానికి ఇక్కడ పని చేస్తున్న ఒక స్టాఫ్ నర్సును కొత్తగా అత్తాపూర్‌లో ఏర్పాటు చేసిన యూపీహెచ్‌సీలో సేవలు అందించేందుకు ఉపయోగిస్తున్నారన్నారు. దీంతో ఇక్కడ పని భారం అధికంగా అవుతుందన్నారు. సిబ్బంది కోరత కారణంగా డాటా ఎంట్రీ, నమోదు ప్రక్రియ ఇలా సమస్యలు ఉత్పన్నం అవుతున్నారన్నారు. ఒక డాటా ఎంట్రీ సిబ్బంది, స్టాఫ్ నర్సులను పెంచితే రోగులకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుంది.



## స్ప్రే కొట్టాడు దోచేశాడు

సత్యమేవ జయతే వికారాబాద్
జిల్లా.వికారాబాద్‌జిల్లాలో వరుసగా చోరీలు
ఒంటరి మహిళలు తాళాలు ఉన్న ఇండ్లు
దారి దోపిడీలు చేస్తున్న దొంగలు.
దొంగలను పట్టుకోడానికి అన్ని రకాల
ప్రయత్నం చేసిన పోలీసులకు సవాల్ గా
మారిన చోరీలు.

బొంరాస్ పేట్ మండలం తుంకీమెట్ల గ్రామంలో
పట్టపగలే చోరీకి పాల్పడ్డ గుర్తుతెలియని దుండగుడు..
అదే గ్రామానికి చెందిన వడ్ల సంగమేష్ చారి ఇంట్లో
ఆయన భార్య సుష్మిత ఒంటరిగా ఉండగా స్ప్రే చల్లి
సుమారు రెండు లక్షల 30 వేల విలువగల రెండున్నర
తులాల బంగారం పుస్తెలతాడు మెడలో నుంచి చోరీ
చేసిన దుండగుడు.పారి పోయాడు..

# వెన్నతో ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో తెలుసా..?

# ఏయే వ్యాధులను నయం చేసుకోవచ్చంటే..?



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటే చాలా మంది దగ్గర పశువులు ఉంటాయి కనుక వారి దగ్గర ఎల్లప్పుడూ పెరుగు, వెన్న, నెయ్యి, పాలు వంటి ఆహారాలకు కొదువ ఉండదు. ముఖ్యంగా చాలా మంది అప్పటికప్పుడు తయారు చేసిన సహజసిద్ధమైన వెన్నను తినేందుకు ఎంతో ఆసక్తిని చూపిస్తారు. అన్నంలో నెయ్యి కన్నా వెన్న కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటుంది. పిల్లలకు వెన్నను కూడా పెడుతుంటారు. అయితే వెన్నను తినడం వల్ల అనేక లాభాలు ఉంటాయి. ఆరోగ్యపరంగా మనకు వెన్న అనేక ప్రయోజనాలను, పోషకాలను అందిస్తుంది. గేదె లేదా ఆవు పాలతో తయారు చేసిన వెన్నను ఉపయోగించవచ్చు. వెన్నలో 20 నుంచి 25 శాతం వరకు నీరు ఉంటుంది. వెన్నను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.

శక్తి స్థాయిలు..

వెన్నలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ ఎ, డి, ఇ, కె2లతోపాటు అనేక మినరల్స్ కూడా ఉంటాయి. వెన్నలో ఉండే బ్యుటిరేట్ అనే సమ్మేళనం మానసిక వ్యాధులను తగ్గిస్తుంది. కనుక వెన్నను తింటే ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢంగా నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. వెన్నను తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. ఉదయం దీన్ని తింటే రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. దీంతో ఎంత పనిచేసినా అలసట, నీరసం ఉండవు. యాక్టివ్‌గానే ఉంటారు. బద్దకం పోతుంది. వెన్నలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. కడుపు నొప్పిగా ఉన్నప్పుడు కొన్ని సార్లు పేగులు వాపులకు గురవడం వల్ల కూడా జరుగుతుంది. అలాంటప్పుడు వెన్నను తింటే ఫలితం ఉంటుంది.

రోగ నిరోధక శక్తికి..

వెన్న గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వెన్నలో కాంజుగేటెడ్ లినోలిక్ యాసిడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది గుండెను రక్షిస్తుంది. చాలా మంది వెన్నను తింటే కొవ్వు పెరుగుతుందని భావిస్తారు. కానీ అది నిజం కాదు. వెన్నను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కానీ పరిమిత మోతాదులో తినాలి. అతిగా తినకూడదు. అలాగే వెన్న తినడం వల్ల శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. స్థూలకాయం ఉన్నవారికి వెన్న ఎంతగానో మేలు చేస్తుంది. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వును తగ్గించుకోవచ్చు. వెన్నలో యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. క్యాన్సర్ల నుంచి రక్షణను అందిస్తాయి. క్యాన్సర్ కణాలు పెరగకుండా చూస్తాయి.

ఇన్ఫెక్షన్లు తగ్గేందుకు..

వెన్నలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ముఖ్యంగా చర్మ సమస్యలు ఉన్న చోట వెన్నను రాస్తుంటే త్వరగా ఉపశమనం లభించి గాయాలు, పుండ్లు, దురదలు వంటివి తగ్గుతాయి. వెన్నను తరచూ తింటుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు రాకుండా అడ్డుకట్ట వేయవచ్చు. వెన్నలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. విటమిన్ ఎ కూడా ఇందులో అధికంగానే ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. ఇలా వెన్నను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే వెన్న ఆరోగ్యకరమే అయినప్పటికీ కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు దీన్ని తీసుకోవాలి.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.

# కమ్యూనిటీ వర్గాల వారితో న్యాయ అవగాహన సదస్సు




సత్యమేవ జయతే -సంగారెడ్డి జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు న్యాయ సేవ సదన్ భవనం నందు, సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో వివిధ వర్గాల ప్రతినిధులకు న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు

న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ కులాలు మతాలు వారీగా వారి వారి కమ్యూనిటీ హాలు నిర్మించుకొని అందులో తగు వివాదాలు పరిష్కరించిన విధంగా పెద్దల వారి సమక్షంలో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి తాతనుగుణంగా కేసుల సంఖ్య పెరగకుండా చిన్న చిన్న సమస్యలను వారి వారి వర్గాలు పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా వృధా కాకుండా చూసుకోవాలన్నారు మరియు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.

ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ , వివిధ వర్గాల సంఘాల ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో నూతన బోధనా పద్ధతులు అవలంబించాల్సిన అవసరం ఉంది.

**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

సత్యమేవ జయతే- సంగారెడ్డిసంగారెడ్డి కలెక్టరేట్లో ఐసిడిఎస్, అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ల ఆధ్వర్యంలో 9 వ పూర్వ బాల్య సంరక్షణ, విద్య విద్యపై జిల్లా స్థాయి సదస్సు.

అంగన్వాడి టీచర్లు అవలంబిస్తున్న నూతన బోధనా పద్ధతుల పై చర్చ.

సదస్సుకు హాజరైన జిల్లాలోని ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టుల టీచర్లు.

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాలలో నూతన బోధనా పద్ధతులను అవలంబిస్తూ పూర్వ బాల్యదశ విద్యార్థులకు సులువుగా వివిధ అంశాలలో పరిజ్ఞానం కలిగించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిదవ పూర్వ బాల్య సంరక్షణ మరియు విద్య వార్షిక సదస్సు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి హాజరైనారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టుల నుంచి సుమారు 350 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్లు అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతుల పరిశీలనను వాటి ఆధారాలు అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి, ఆయా విషయాలపై చర్చించడానికి అంగన్వాడీ టీచర్లు అందరికీ అవకాశం కల్పించాలని ఉద్దేశంతో, గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సదస్సులో చర్చించిన విషయాలు నూతన పాఠ్యప్రణాళిక అమలు చేయడంలో అంగన్వాడి టీచర్లు పాటిస్తున్న ఉత్తమమైన పద్ధతులు వాటి వలన పిల్లల అభివృద్ధిలో కలిగిన మార్పులు ఆధారంగా నూతన సిలబస్ ను, ప్రీస్కూల్ కార్యక్రమాల నిర్వహణలో అంగన్వాడీ టీచర్లు గమనించిన




మార్పుల ను ఈ సదస్సులో చర్చించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పిల్లలలో జిజ్ఞాసను, సాంస్కృతిక అభివృద్ధిని పెంపొందించడానికి అంగన్వాడి టీచర్లు కల్పించిన అవకాశాలు వాటి ఫలితాలపై ఈ సదస్సులో చర్చించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల మధ్య సమన్వయం కొరకు పాటించిన ఉత్తమ పద్ధతులు దాని ఫలితంగా పూర్వ ప్రాథమిక విద్య నిర్వహణలో, వచ్చిన మార్పులు, ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని అధిగమించడానికి అవలంబించిన పద్ధతులు అంగన్వాడీ టీచర్లు కేంద్రంలో లేనప్పుడు హెల్పర్లు పిల్లలతో కృత్యాలను నిర్వహిస్తున్న విధానం పై చర్చించారు .ఈ సందర్భంగా ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టు నుండి టీచర్లు రాసిన వ్యాసాలు నుండి ఎనిమిది టీచర్లు తమ వ్యాస రూప ప్రతిపాదనల పేపర్ ప్రజెంటేషన్ చేశారు. 18 మంది టీచర్లు పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు .నలుగురు టీచర్లు చర్చా కార్యక్రమం ద్వారా తాము అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను ఇతర టీచర్లతో పంచుకున్నారు. ఈ సదస్సు ద్వారా అంగన్వాడీ టీచర్లకు నూతన పాఠ్యప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడంలో మెరుపులు విద్యార్థుల అభివృద్ధికి కల్పించాల్సిన అవకాశాలు మరియు హెల్పర్ల తో ఏ విధంగా సమన్వయం చేసుకోవాలి అనే విషయాలపై మంచి అవగాహన ఏర్పడింది. వీటితోపాటు ఐదు ప్రాజెక్ట్ నుండి టీచర్లు తయారు చేసిన మరియు అంగన్వాడీలో పిల్లలు ఉపయోగిస్తున్న మెటీరియల్ను కూడా ప్రదర్శించారు. సదస్సును ఉద్దేశించి రాష్ట్ర ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ సెక్రటరీ అనిత రామచంద్రన్ ఆన్లైన్ ద్వారా వర్చువల్ పద్ధతిలో తమ సందేశాన్ని వినిపించారు.

ఈ కార్యక్రమములో ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ ఆర్జేడి శ్రీమతి మోతి, జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి లలిత కుమారి, జిల్లాలోని సి డి పి ఓ లు, సూపర్ వైజర్స్, ఐదు ఐసిడిస్ ప్రాజెక్ట్ నుండి దాదాపు 350 మంది అంగన్వాడి టీచర్లు, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సభ్యులు , సిబ్బంది పాల్గొన్నారు.



# ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



సత్యమేవ జయతే- మునిపల్లిమునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్లు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించి వైద్యాధికారి రవికుమార్ ను వినతి పత్రం అందజేశారు.

## కూరల్లో వేసే ఇంగువతో ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..? ఆశ్చర్యపోతారు..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు చాలా మంది కూరల్లో పోపు వేసేటప్పుడు లేదా కూరలు వండేటప్పుడు అందులో ఇంగువను వేస్తుంటారు. ఇంగువను వేస్తే కూరలకు చక్కని రుచి వస్తుంది. ముఖ్యంగా ఇంగువ వేసి తయారు చేసే చింత పండు పులిహోర ఎంతో రుచిగా ఉంటుంది. ఆలయాల్లోనూ ఇలాగే పులిహోరను వండి ప్రసాదంలా పెడతారు. అయితే ఆయుర్వేద ప్రకారం వాస్తవానికి ఇంగువతో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కేవలం కూరల్లో వేసే పదార్థంగానే కాదు, ఇది మనకు ఔషధంగా కూడా పనిచేస్తుంది. ఇంగువను పలు రకాలుగా ఉపయోగించడం వల్ల పలు అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. ఇంగువ కూరలకు మంచి రుచి, వాసనను అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది.

భాష ఏదైనా ఆరోగ్య ప్రయోజనాలు మెండు..

ఇంగువను వంటల్లో వేసే సుగంధ ద్రవ్యంగా చెప్పవచ్చు. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇంగువను ఆంగ్లంలో అసఫాటిడా అంటారు. అస అంట పర్షియన్‌లో జిగురు అని, ఫాటిడా అంటే లాటిన్‌లో ఘాటైన గంధక వాసన అని అర్థాలు వస్తాయి. దీనిని ఇండో ఆర్యన్ భాషల్లో హింగ్, హీంగ్ అని కూడా పిలుస్తారు. పర్షియా దేశంలో మొదట వాడబడిన ఇంగువ పచ్చిగా ఉన్నప్పుడు ఘాటైన గంధకపు వాసనను కలిగి ఉంటుంది. వంటల్లో వేసి దీన్ని ఉడికిస్తే మసాలా దినుసు వాసన వస్తుంది. ఇంగువ మొక్కలు ఎక్కువగా ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో పెరుగుతాయి. మన దేశంలోని పంజాబ్, కాశ్మీర్‌లలోనూ ఈ మొక్కలను పెంచుతున్నారు. ఇంగువను సంస్కృతంలో హింగు అంటారు.

అనేక విటమిన్లు, మినరల్స్..

ఇంగువ మొక్క కాండం లేదా వేరు నుంచి తయారవుతుంది. ఇది జిగురులాగా ఉండే ద్రవం. మూడు నెలల్లో తయారైన ద్రవం రాయిలాగా మారుతుంది. ఇది పసుపు రంగులో ఉండి తీవ్రమైన వాసనతో ఉంటుంది. ఇంగువను తెలుగు వారు ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇంగువలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. అలాగే ఫాస్ఫరస్, ఐరన్, కెరాటిన్, పలు రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవన్నీ ఎముకలను బలంగా ఉంచుతాయి. ఇంగువను యునాని వైద్యంలో అధికంగా ఉపయోగిస్తారు. ఆయుర్వేదంలోనూ దీన్ని వాడుతారు. ఇంగువను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇంగువను గర్భిణీలు తీసుకోరాదు. ఇది గర్భ నిరోధకంగా పనిచేస్తుంది. కానీ మహిళలు వాడవచ్చు. రుతు సమస్యలు పోతాయి.

అనేక సమస్యల నుంచి ఉపశమనం..

బాలింతలు ఇంగువను తింటే పాలు బాగా పడతాయి. అజీర్తి సమస్య ఉన్నవారు కూరల్లో ఇంగువను వాడుతుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. కడుపులో మంట కూడా తగ్గుతుంది. మజ్జిగలో కాస్త ఇంగువ పొడి కలిపి తాగుతున్నా కూడా జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఒక టీస్పూన్ తేనెలో కొద్దిగా ఇంగువ, సన్నగా తరిగిన అల్లం ముక్కలను కలిపి తీసుకుంటే గొంతు సమస్యలు తగ్గుతాయి. దగ్గు, జలుబు నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. గ్యాస్ ఇబ్బంది పెట్టినప్పుడు కూడా ఇంగువను తింటే ఫలితం ఉంటుంది. ఇంగువను తరచూ వంటల్లో వాడుతుంటే బీపీ తగ్గుతుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. స్త్రీలలో రుతు సమస్యలు తగ్గుతాయి. ఇంగువను రోజూ తింటే వైరల్ ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ఆస్తమా నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఇలా ఇంగువతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## సంగారెడ్డి జిల్లా నూతన SP గా బాధ్యతలు స్వీకరించిన మరియు డీఎస్పీని కలిసిన NTM963NEWS ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్స్





సత్యమేవ జయతే: వట్పల్లిసంగారెడ్డి జిల్లా నూతనంగా ఎస్పీ భాధ్యతలు చేపట్టిన శ్రీ పరితోష్ పంకజ్ గారిని మరియు డీఎస్పీ సత్యయ్య గారిని NTM 963 NEWS రిపోర్టర్స్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జర్నలిస్టులు పాత్ర ఎంతో కీలకమైనదని వారు నిజాయితీతో సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రజలకు చూపించడంలో కీలకపాత్ర వహిస్తున్నారని ఇలాగే %టీవీ% 963 న్యూస్ మీడియా రిపోర్టర్లు కూడా సమాజ శ్రేయస్సు కొరకు ప్రజల కొరకు ఎంతగానో శ్రమిస్తున్నారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి బి సంగమేశ్వర్ , సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి టీ సంగమేశ్వర్ , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కె. సంగమేశ్వర్ ,పటాన్చెరువు నియోజకవర్గ ఇన్చార్జి . విష్ణు, సంగారెడ్డి మండల్ రిపోటర్ క్రిష్ణ మోహన్,వట్పల్లీ మండల రిపోర్టర్ బస్వరాజు,అల్లదుర్గం మండల రిపోర్టర్ సిహెచ్. అనిల్ కుమార్, సంగారెడ్డి జిల్లా మీడియా మిత్రులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## ఎడిటోరియల్

### ఉపాధి పథకానికి కేంద్రం తూట్లు



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్‌ఆర్ ఇజిఎస్) అమలు తీరులో ఎన్నో లోపాలు ఎత్తిచూపుతూ గత వారం గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పార్లమెంటరీ కమిటీ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసింది. ఇదే విధంగా మంగళవారం రాజ్యసభ ఎంపి, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ కూడా రాజ్యసభలో ఈ పథకంలోని లోపాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి చలనం కనిపించడం లేదు. బిజెపి అధికారంలోకి వచ్చాక నిబంధనల పేరుతో పథకానికి తూట్లు పొడుస్తోంది. ఒకవిధంగా ఈ ఉపాధి పథకానికి ఊపిరి తీసేస్తోందని చెప్పడంలో తప్పేమీ లేదు. పార్లమెంటరీ కమిటీకి కాంగ్రెస్ ఎంపి సప్తగిరి శంకర్ ఉలాకా నేతృత్వం వహిస్తున్నారు.

గ్రామీణాభివృద్ధి విభాగానికి బడ్జెట్‌లో కేటాయింపులపై సమీక్ష సందర్భంగా గత బుధవారం దీనిపై కమిటీ సూచనలతో కూడిన నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం ప్రస్తుతం ఈ పథకం కింద రోజువారీ చెల్లిస్తున్న వేతనాల్లో చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. ఉదాహరణకు నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్‌ల్లో రోజుకు రూ. 234 చెల్లిస్తుండగా, హర్యానా, సిక్కింల్లో రూ. 374 వరకు చెల్లిస్తున్నారు. ఈ వేతనాలు ప్రస్తుతం వ్యవసాయ కార్మికులకు కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (వినియోగదారుల ధరల సూచిక)తో ముడిపెడుతున్నారు. అయితే ఈ సూచిక ద్రవ్యోల్బణం అసలు ప్రభావాన్ని గుర్తించడం లేదు.

అందువల్ల వేతనాలను లెక్కకట్టే పద్ధతిని సమీక్షించవలసిన అవసరం కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో వాస్తవ ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ప్రాధాన్యాలను పరిగణించి తాజాగా వేతనాలను నిర్ణయించడం తప్పనిసరి. ఈ పథకానికి ప్రధానంగా కేంద్రమే నిధులు కల్పిస్తున్నందున, అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఒకే రీతిలో వేతనాలు చెల్లించడం న్యాయం. అలాగే ఈ పథకం కింద రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో జాప్యం జరుగుతోంది. ఫిబ్రవరి 15 వరకు అందిన నివేదిక ప్రకారం ఈ వేతనాల బకాయిలు రూ. 12,219.18 కోట్లతో కలుపుకుని చెల్లించవలసి ఉన్న మొత్తం రూ. 23,446.22 కోట్లు వరకు ఉన్నాయని తేలింది. కేటాయించిన నిధుల్లో నాలుగోవంతు అంటే రూ. 86,000 కోట్లు వరకు గత ఆర్థిక సంవత్సరంలో పేరుకుపోయిన బకాయిలను తీర్చడానికే సరిపోతుందని కమిటీ గుర్తు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ బడ్జెట్‌ను రూ. 62,553.73 కోట్ల వరకు తగ్గించారు. ఈ పథకం సామర్థ్యాన్ని పరిమితం చేశారు.పశ్చిమ బెంగాల్ విషయాన్ని పరిశీలిస్తే ఈ పథకం కింద కేటాయించాల్సిన నిధులు 2022 మార్చి వరకు అందలేదు. ఈ పథకం అమలులో అవినీతి జరుగుతోందన్న ఆరోపణపై కేంద్రం నిధుల కేటాయింపును ఆపేసింది. ఈ విధంగా నిధుల కేటాయింపు రద్దును కొనసాగించడం వల్ల తీవ్ర పరిణామాలు సంభవిస్తున్నాయి. వలస కార్మికుల్లో అసంతృప్తి పెరిగి, వేరే చోటకు వలసలు సాగించడం రానురాను ఎక్కువవుతోంది. గ్రామీణాభివృద్ధి పనులకు అంతరాయం కలుగుతోంది. గ్రామీణ ప్రజల జీవితాలపై వ్యతిరేక ప్రభావం చూపిస్తుంది. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ఇబ్బందులు పెరుగుతాయి. ఈ పథకం నిధుల విషయంలో పశ్చిమ బెంగాల్‌లో కోర్టు వివాదంలో ఉన్న సంవత్సరం తప్ప మిగతా అర్హమైన అన్ని సంవత్సరాలకు తప్పనిసరిగా నిధులు కేటాయించాల్సిందేనని పార్లమెంటరీ కమిటీ స్పష్టం చేసింది.ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ 2005 లోని సెక్షన్ 27ను ప్రస్తావించిన తరువాత కేంద్రం ఈ పథకం నిధులను స్తంభింపచేయడం ప్రారంభించింది. ఈ సెక్షన్ 27 ప్రకారం పథకం అమలులో నిబంధనలను ఉల్లంఘిస్తే కేటాయించే నిధులను స్తంభింప చేసే హక్కు కేంద్రానికి ఉంటుంది.ఈ సాకుతో పశ్చిమ బెంగాల్‌కు నిధుల కేటాయింపులో కేంద్రం బ్రేకు వేసింది. దీని వల్ల పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా తయారయ్యాయి. ఈ పథకం నిధుల కేటాయింపులో కేంద్రం అనుసరిస్తున్న వివక్షపై తృణమూల్ కాంగ్రెస్ ఢిల్లీలోను, పశ్చిమ బెంగాల్‌లోనూ ఆందోళనలు చేపట్టింది. ఈ పథకం కింద రావలసిన నిధులపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్రానికి అనేక ఉత్తరాలు రాశారు.ఇక చేసేది లేక రాష్ట్రంలోని గ్రామీణ ప్రజలకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించడానికి కర్మశ్రీ అనే పథకాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రకటించారు. మంగళవారం (18 3 2025) రాజ్యసభలో సోనియా గాంధీ ఈ పథకం తీరు తెన్నులపై కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. ఈ పథకానికి బడ్జెట్ కేటాయింపులు రానురాను తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తున్నారని, బడ్జెట్ కేటాయింపులు రూ. 86,000 కోట్ల వద్ద నిలిచిపోయాయని, ఇది జిడిపిలో పదేళ్ల కనిష్ఠ స్థాయికి చేరిందని విమర్శించారు. ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేసినప్పుడు బడ్జెట్ రూ. 4000 కోట్లు తగ్గుతుందని, కేటాయించిన నిధుల్లో దాదాపు 20% గత సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న బకాయిలను క్లియర్ చేయడానికి సరిపోతుందని స్పష్టం చేశారు.అదనంగా ఈ చట్టం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, వాటిలో ఆధార్ ఆధారిత చెల్లింపు, నేషనల్ మొబైల్ మోనిటరింగ్ సిస్టమ్, వేతన చెల్లింపులో నిరంతర జాప్యాలు, ద్రవ్యోల్బణాన్ని భర్తీ చేయడానికి సరిపడా వేతన రేట్లు లేకపోవడం తదితర లోపాలను ఆమె బయటపెట్టారు.


# మళ్లీ భారత్ కు చమురు సంక్షోభం!



%పశ్చిమాసియాలో ఎలాంటి సంఘర్షణలు ఎదురైనా భారతీయ వాణిజ్య రంగానికి సంక్షోభం తప్పదు. చమురు, సహజ వాయువు, ఎరువులు, తదితర ముఖ్య అవసరాలు సరిగ్గా సరఫరా కాక, వాణిజ్యంలోనే కాదు, ప్రజల జీవన విధానంలో కూడా ఒడిదుడుకులు ఎదురవుతుంటాయి. ముఖ్యంగా చమురు సంక్షోభం సంభవిస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర ఒక్కసారిగా పెరిగిపోతుంది. మనకు ఎక్కువగా చమురును, గ్యాస్‌ను సరఫరా చేసేది రష్యా, ఇరాన్ దేశాలే. ఆయా దేశాల నుంచి సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే మన దేశం భారీగా అంతర్జాతీయ మార్కెట్‌కు మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్యా నుంచి మనదేశానికి ముడి చమురు దిగుమతులు రోజువారీ సరాసరిన (మిలియన్ పెర్ డే) 1.41 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశం.గత సంవత్సరం జనవరి నాటికి రోజువారీ 1.49 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోగా అంతకన్నా ఇప్పుడు తగ్గడం గమనార్హం. కార్గో ట్రాకింగ్ ఏజెన్సీ వోర్టెక్స్ వివరాల ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరిలో రోజువారీ మొత్తం 4.77 మిలియన్ బ్యారెళ్లుగా చమురు దిగుమతులు జరిగాయి. జనవరిలో రోజువారీ మొత్తం 4.76 మిలియన్ బ్యారెళ్ల చమురు దిగుమతులు కాగా పెద్దగా మార్పు లేదు. అయితే ఈ మార్చి, ఏప్రిల్ నెలల్లో మరింతగా చమురు దిగుమతులు క్షీణిస్తాయని వోర్టెక్స్ చెబుతోంది. దీనికి కారణం అమెరికా ఆఫీస్ ఆఫ్ ఫారెస్ అసెట్స్ కంట్రోల్ (ఒఎఫ్‌ఎసి) జనవరి 10 న విధించిన ఆంక్షలే. అయితే ఈ లోటును పశ్చిమాసియా దేశాలు భర్తీ చేస్తాయని ఎపిఎసి అనాలిసిస్ వోర్టెక్స్ అధినేత ఇవాన్ మేథ్యూ వెల్లడించారు. రష్యా చమురు ఉత్పత్తిదారులైన గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సర్గుట్ నెఫ్ట్ గ్యాస్‌లతో పాటు దాదాపు 180 ట్యాంకర్లపై తాజాగా జనవరి 10న అమెరికా ఆంక్షలు విధించింది. రష్యాకు రెవెన్యూ రాకుండా అడ్డుకోవడమే దీని వెనుక ఉన్న ఆంతర్యం. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగించడానికే రష్యా ఈ ఆదాయాన్ని ఖర్చు పెడుతోందని అమెరికా ఆరోపిస్తోంది. ఫలితంగానే రష్యా చమురు కార్గో నౌకలు ఫిబ్రవరి 27 నాటికి అమెరికా ఆంక్షల సుడిలో చిక్కుకోవలసి వచ్చింది.2024 మొదటి ఏడు మాసాలు (జనవరి జులై) ఇజ్రాయెల్, జోర్డాన్, లెబనాన్ దేశాలకు భారత్ నుంచి వాణిజ్యంలో సంఘర్షణలు తప్పలేదు. భారత్ నుంచి ఇజ్రాయెల్‌కు 63.3 శాతం వరకు ఎగుమతులు పతనమయ్యాయి. దీని విలువ 1.3 బిలియన్ డాలర్లు. ఆర్గానిక్ కెమికల్స్, పెట్రోలియం ఉత్పత్తులు, డైమండ్స్, ఎగుమతులకు గండి పడిందని వాణిజ్య విభాగం వెల్లడించింది. అలాగే జోర్డాన్‌కు ఎగుమతుల్లో 38 శాతం అంటే 638 మిలియన్ డాలర్ల వరకు, లెబనాన్‌కు 7% అంటే 198 మిలియన్ డాలర్ల వరకు ఎగుమతులు పతనమై భారత్‌కు నష్టాలు సంభవించాయి.2024 వరకు అంతకు ముందు ఏడేళ్లుగా ఏటా 3% వంతున ముడిచమురు ఉత్పత్తిలో తగ్గుదల కనిపిస్తోంది. ఉత్పత్తిలో తగ్గుదల ఉంటున్నా వినియోగం పెరుగుతుండడంతో భారత్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తోంది. 2017 నుంచి 2024 వరకు 86 నుంచి 89 శాతం వరకు దిగుమతులపైనే దేశం ఆధారపడవలసి వచ్చింది. భారత ఇంధన వినియోగ చిత్ర 2024 ఆర్థిక సంవత్సర నివేదికలో ఇదో భాగం. దేశం ఇంధనాన్ని సేకరించడం, ఉత్పత్తి, వినియోగం తాలూకు ఆమూలాగ్ర డేటాను ఈ నివేదిక అందిస్తోంది. కేంద్ర ఇంధన మంత్రిత్వశాఖ నేతృత్వంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ (బిఇఇ)ఈ నివేదికను రూపొందించింది.2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం సరఫరా అయిన ఇంధనం 910 మిలియన్ టన్నులు కాగా, ఇందులో బొగ్గు నుంచి 60%, చమురు నుంచి 28%, గ్యాస్ నుంచి 7%, శిలాజేతర వనరుల నుంచి 5% సరఫరా అయింది. స్వదేశీ చమురు ఉత్పత్తి 2017 ఆర్థిక సంవత్సరంలో 36 మిలియన్ టన్నులు కాగా, 2024 నాటికి 29.4 మిలియన్ టన్నులకు తగ్గిపోయింది. వార్షిక రేటు 3% వరకు తగ్గుతూ వస్తోంది. ఈ తగ్గుదలకు అనేక కారణాలు దోహదం చేస్తున్నాయి. ఈ కొరతను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు 2019లో హైడ్రోకార్బన్ ఎక్స్‌ప్లొరేషన్ అండ్ లైసెన్సింగ్ (హెచ్‌ఇఎల్‌పి) వంటి ప్రక్రియను అమలుచేసే చర్యలను తీసుకుంది.ఎంపికైన చమురు క్షేత్రాల్లో తగిన సాంకేతిక విధానాలు అమలు చేసి చమురు ఉత్పత్తిని సాధించడమే ఈ విధానం లక్ష్యం. చిన్న, మధ్యతరహా స్థాయిలో చమురు పరిశోధనలను కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ద్వారా ఆయా సంస్థలను ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ నిర్వహణలోని ఒఎన్‌జిసి, ఆయిల్ ఇండియా సంస్థలు క్రమంగా 65 శాతం, 11 శాతం వరకు 20232024 సంవత్సరంలో చమురును అందించగలిగాయి. మిగతా 24 శాతం ముడిచమురు ఉత్పత్తి ప్రొడక్షన్ షేరింగ్ కాంట్రాక్ట్ (పిఎస్‌సి) లేదా రెవెన్యూ షేరింగ్ కాంట్రాక్ట్ (ఆర్‌ఎస్‌సి) ద్వారా లభించింది. 2024 ఏప్రిల్ 1 నాటికి సమతుల్యతలో తిరిగి పొందగలిగిన చమురు నిల్వలు 671.4 మిలియన్ టన్నులుగా భారత్ అంచనా వేసింది. అంతకు ముందు సంవత్సరం నాటి 669.47 మిలియన్ టన్నుల నిల్వలతో పోల్చుకుంటే 0.3 శాతం ఎక్కువ.

స్వదేశీ చమురు ఉత్పత్తి కన్నా డిమాండ్ ఎక్కువగా ఉండడంతో చమురు దిగుమతులపై ఆధారపడడం మరింత ఎక్కువ అవుతుందని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేస్తోంది. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద చమురు దిగుమతి దారైన భారత్ 2024లో 234 మిలియన్ టన్నుల చమురును సేకరించుకోగలిగింది. సరఫరా కావలసి చమురులో 86% 2017లోను, 89% 2024 లోనూ దిగుమతి చేసుకోవలసి వచ్చింది. కొవిడ్ మహమ్మారి సమయంలో చమురు దిగుమతులు తాత్కాలికంగా 202122 లో తగ్గాయి. భారీ స్థాయిలో దిగుమతి చేసుకున్నామంటే రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం భారీగా పెరుగుతున్నట్టే భావించక తప్పదు. 2024 ఏప్రిల్ 1నాటికి ఏడాదికి 256.8 మిలియన్ టన్నుల చమురును రిఫైనింగ్ చేసే సామర్థ్యం భారత్‌కు ఉందని తేలింది. దీంతో ప్రపంచంలో అమెరికా, చైనా, రష్యా తరువాత నాలుగో రిఫైనర్‌గా భారత్ నిలుస్తోంది.


# ఎత్తుగడలలోనూ పుతిన్ పైచేయి



ఉక్రెయిన్‌తో యుద్ధంలో పైచేయి సాధించిన రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇపుడు కాల్పుల విరమణ చర్చల విషయంలోనూ తనదే పైచేయి అని నిరూపించుకుంటున్నారు. తో యుద్ధంలో పైచేయి సాధించిన రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇపుడు కాల్పుల విరమణ చర్చల విషయంలోనూ తనదే పైచేయి అని నిరూపించుకుంటున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఈ నెల 18న గంటన్నర పాటు ఫోన్ సంభాషణ జరిగినపుడు, ఆయన కాల్పుల విరమణకు సిద్ధమని మరొక మారు చెప్తూనే, అందుకు తన షరతులను తిరిగి ముందుకు తెచ్చారు. నెల రోజులపాటు తాత్కాలిక కాల్పుల విరమణకు తాము పూర్తిగా సిద్ధమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ నెల 11న అమెరికన్ ప్రతినిధులతో సౌదీ అరేబియా నగరం జెడ్డాలో చర్చల దరిమిలా ప్రకటించటం తెలిసిందే. ట్రంప్ పుతిన్ మధ్య ఫోన్ సంభాషణ కూడా జరగనున్నట్లు ఆ మరునాడే వార్తలు వెలువడగా, పుతిన్‌తో నేరుగా మాట్లాడేందుకు అమెరికా అధికారులు మాస్కో వెళ్లారు.

ఇదంతా చెప్పుకోవటం ఎందుకంటే, ఇటువంటి సన్నాహాలన్నీ జరగటంతో, ఇక ట్రంప్ పుతిన్‌ల మధ్య ఫోన్‌తో ఉక్రెయిన్ వలెనే రష్యా కూడా నెల రోజుల కాల్పుల విరమణకు అంగీకరించవచ్చుననే అంచనాలు అంతటా వెలువడ్డాయి.ఆ ప్రకారం ఈ నెల 18న అమెరికా, రష్యా అధ్యక్షుల మధ్య ఫోన్ సంభాషణ సుదీర్ఘంగా సాగింది కూడా. కాని, అందరూ భావించినట్లు నెల రోజుల తాత్కాలిక సంపూర్ణ కాల్పుల విరమణకు పుతిన్ అంగీకరించలేదు. విరమణ ఉక్రెయిన్ ఇంధన సదుపాయాలకు, నల్ల సముద్ర ప్రాంతానికి మాత్రమే పరిమితమన్నారు. అందుకూ కొన్ని షరతులు విధించారు.ఒకటి, ఉక్రెయిన్‌కు అమెరికా జెడ్డా ప్రకటన తర్వాత పునరుద్ధరించిన ఆయుధ సరఫరాలను, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని నిలిపివేయాలి. విరమణ కాలాన్ని ఉపయోగించుకుని ఉక్రెయిన్ తన సైన్యంలోకి కొత్త రిక్రూట్‌మెంట్లు చేపట్టరాదు. ఎటువైపు నుంచి కూడా కొత్త ఆయుధాలు సమకూర్చుకోరాదు. ఇంధన సదుపాయాలపై దాడులను తామే గాక, ఉక్రెయిన్ కూడా తమపై చేయకూడదు. రష్యా పూర్తి స్థాయి కాల్పుల విరమణకు అంగీకరించగలదన్న ఆశాభావంతో బయలుదేరిన ట్రంప్, జెలెన్‌స్కీ, యూరోపియన్ దేశాలలో ఎవరి అంచనాలు కూడా ఆ విధంగా నెరవేరకుండా పోయాయి.అట్లాగని, కాల్పుల విరమణను పుతిన్ పూర్తిగా తిరస్కరించారని నిందించేందుకూ ఆస్కారం లేదు. తను ఆ పని చేయలేదు గనుక. సూత్ర రీత్యా సిద్ధమనే ఈసారి కూడా చెప్పారు. ఆయన చూపిన వైఖరితో ఇపుడు ఇరకాటాన పడిన పరిస్థితి ట్రంప్, జెలెన్‌స్కీలది అయింది. ఎత్తుగడలలో పుతిన్‌ది పైచేయి అయిందనటం అందువల్లనే. ట్రంప్ స్వయంగా గంటన్నర పాటు మాట్లాడి కూడా పుతిన్‌ను తాను అనుకున్న విధంగా ఒప్పించలేకపోయారన్నది ఇందులో గమనించవలసిన విషయం. కనుకనే ఆయన మరునాడు జెలెన్‌స్కీతో మాట్లాడి పుతిన్ షరతులకు అంగీకరింప జేసే ప్రయత్నం చేసారు.దీనిలో మరొకటి ఉంది. వాస్తవానికి పుతిన్ వైఖరి గాని, విధిస్తున్న షరతులు గాని ఎంతమాత్రం కొత్తవి కావు. రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతున్నపుడు ఇరువురూ తమ ప్రయోజనాలను కాపాడుకోజూడటం సహజం. రాజీ చర్చలలోనూ ఎదుటి వారికి వీలైనంత తక్కువ వదలుకుని, తమ కోసం వీలైనంత రాబట్టుకో జూస్తారు. యుద్ధంలో ఎవరిది పైచేయి, ఎవరిది బలహీన స్థితి అన్న దానిని బట్టి వదలుకోవటాలు, రాబట్టుకోవటాలు ఆధారపడి ఉంటుంది. ఇది సర్వసాధారణ యుద్ధ నీతి, దౌత్యనీతి. ఆ ప్రకారం చూసినందు వల్లనే ప్రస్తుత యుద్ధంలో పైచేయిగా ఉన్న రష్యా తను కోరుకున్న షరతులను విధిస్తున్నది. చివరకు వాటిలో ఒక మేరకు రాజీ పడవచ్చునన్నది వేరే విషయం.ఇప్పటికైతే పలు షరతులను ప్రకటిస్తున్నది. అవి ట్రంప్ ఎన్నికై రాజీ చర్చల ప్రస్తావన వచ్చినప్పటి నుంచి అదే విధంగా ఉన్నాయి. అవి ఏమిటన్నది ట్రంప్, జెలెన్‌స్కీ, యూరోపియన్ నాయకులకు స్పష్టంగా తెలుసు. అవి పుతిన్ బహిరంగంగా ప్రకటిస్తున్నవే. అదిగాక, మొదటిసారి ట్రంప్‌తో ఫిబ్రవరి 12న ఫోన్‌లో మాట్లాడినపుడు, మార్చి 11న అమెరికా ప్రతినిధులు, జెలెన్‌స్కీ కలిసి జెడ్డా ప్రకటన చేసినపుడు, తిరిగి ఈ 18న ట్రంప్‌తో ఫోన్ సంభాషణ సమయంలో చెప్తూనే వస్తున్నారాయన. అందువల్ల తన వద్ద స్పష్టత లేదని గాని, మాటమార్చుతున్నారని గాని అనలేము. అవి ఏమిటో ఒకసారి గుర్తు చేసుకోవాలంటే రష్యా కోరేది సమస్యకు శాశ్వత పరిష్కారం తప్ప, తాత్కాలిక కాల్పుల విరమణ కాదు.తాత్కాలికమన్నది శాశ్వతానికి దారితీసే విధంగా ఉండాలి. అటువంటి పరిష్కారానికి కావలసింది తాము ఏ మూల కారణాల వల్ల ఉక్రెయిన్‌పై దాడి చేయవలసివచ్చిందో ఆ కారణాలు తొలగిపోవటం. ఆ విధంగా తాము కోరేవి ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరకుండా తటస్థంగా ఉండటం. నాటో నాయకత్వం తమకిచ్చిన మాటకు విరుద్ధంగా నాటో సైనిక కూటమిని తమ సరిహద్దుల వైపు విస్తరిస్తూ తమ దేశాన్ని చుట్టుముట్టకపోవటం. ఉక్రెయిన్‌లో నాటో సేనలను, క్షిపణులను, అణ్వస్త్రాలను మోహరించకపోవటం. ఉక్రెయిన్‌లో రష్యన్ జాతీయులు మెజారిటీలో గల క్రిమియా, దోన్‌బాస్ ప్రాంతాల ప్రజలను అక్కడి ప్రభుత్వం తీవ్రమైన వేధింపులకు గురిచేస్తున్నందున క్రిమియాను 2014లో పూర్తిగా, ప్రస్తుత యుద్ధంలో దోన్‌బాస్‌ను ఎక్కువ భాగం ఆక్రమించాము. ఆ ప్రాంతాలను ఎటువంటి రాజీలోనూ వదిలే ప్రసక్తి లేదు.కనుక వాటిని తమకు వదలివేస్తూ అధికారికంగా ప్రకటించాలి. ఇవన్నీ రష్యా భద్రతకు తప్పనిసరి. ఇవి పుతిన్ షరతులు. జెలెన్‌స్కీ, యూరోపియన్ నాయకులు వీటన్నింటికి ససేమిరా అన్నారు. యుద్ధంలో రష్యాను ఓడించగలమని నమ్మారు. బైడెన్ అధ్యక్షునిగా ఉన్నపుడు ఉక్రెయిన్‌కు ఆయుధాలు, నిధులు ఎడతెగక సరఫరా చేసారు. లెక్కలేనన్ని ఆర్థిక ఆంక్షలు విధించారు. కాని రష్యాను ఓడించలేకపోయారు. స్వయంగా యుద్ధంలోకి ప్రవేశించకుండా రష్యన్ అణ్వస్త్రశక్తి భయపెట్టింది. ట్రంప్ ఇంకా గెలవక ముందు ఈ పరిస్థితి ఏర్పడగా, ఆయన ఎన్నికల ప్రచారం ఇంకా సాగిస్తుండగానే యుద్ధానికి, జెలెన్‌స్కీకి, యూరప్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం మొదలుపెట్టారు. ఆయన గెలవటంతో తన మనసు మార్చేందుకు జెలెన్‌స్కీ, యూరప్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.సరిగా అక్కడి నుంచి మొదలయ్యాయి ట్రంప్ శాంతి ప్రయత్నాలు. తాను అధ్యక్షుడైనట్లయితే యుద్ధం ఒక్క రోజులో ముగిసేట్లు చూడగలనంటూ ఎన్నికల ప్రచార సమయంలోనే ఆరంభించిన ఆయన, ఎన్నికైన వెంటనే యుద్ధవ్యతిరేక అధికారులను కీలక పదవులలో నియమించారు. జెలెన్‌స్కీ కన్న ముందు పుతిన్‌తో మాట్లాడారు. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా) నినాదం మేరకు, కీలకమైన ఖనిజాలు, ఇతర వనరులు ఉక్రెయిన్‌లో ఉన్నందున, వాటిని తమకు అప్పగించినట్లయితే యుద్ధం ముగిసేట్లు చూడ గలనంటూ విషయాన్ని అనూహ్యంగా వ్యాపారపు మలుపు తిప్పారు.అంతేగాక, రష్యా దాడికి ఉక్రెయిన్‌దే బాధ్యత అని, తాము మూడేళ్లపాటు ఇన్నిన్ని ఆయుధాలు, నిధులిచ్చినా రష్యాను ఓడించలేకపోయారని, భవిష్యత్తులోనూ ఓడించలేరని అన్నారు. పనిలో పనిగా, మళ్ళా 'మాగా' నినాదానికి అనుగుణంగా రష్యాతో సత్సంబంధాలు, ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రయత్నాలు ఎటువంటి దాపరికం లేకుండా ఆరంభించారు. ఈ పరిస్థితులలో విధిలేని జెలెన్‌స్కీ రాజీకి ముందుకొచ్చారు. నిజానికి రష్యా ఆక్రమించిన ప్రాంతాలను వదలుకునేందుకు ఆయన ట్రంప్ ఎన్నికకు ముందే సుముఖత చూపారు. కాకపోతే భవిష్యత్తులో తమ రక్షణకు అమెరికా, యూరప్ కలిసి ఖచ్చితమైన హామీలివ్వాలని పట్టుబట్టారు. ఆ పని తాను చేయబోనని అమెరికా అధ్యక్షుడు స్పష్టం చేయగా, యూరప్ కొన్ని ప్రయత్నాలు మొదలుపెట్టింది గాని, అమెరికా బలం తోడులేనిదే సాధ్యం కాదని గ్రహించింది.జెలెన్‌స్కీ సైతం గ్రహించినందువల్లనే ఫిబ్రవరి 28న ట్రంప్‌తో వైట్ హౌస్ సమావేశంలో భంగపాటుకు గురైె కూడా పది రోజులు తిరిగే సరికి జెడ్డా సమావేశానికి వెళ్లారు. అప్పటి నుంచి తర్వాత పది రోజులుగా రష్యా అధ్యక్షుడిని కాల్పుల విరమణకు అంగీకరింపజేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సరిగా ఈ దశలో పుతిన్ దౌత్యనీతి చాతుర్యం మళ్ళీ కనిపిస్తున్నది. రష్యా ప్రయోజనాల కోసం తనకు కావలసింది పైన పేర్కొన షరతుల ప్రకారం తమ లక్ష్యాలను వీలైనంత ఎక్కువగా సాధించుకోవటం, ఈ ప్రక్రియలో యూరప్ ప్రమేయం ఉండకుండా అరికట్టటం, ట్రంప్ ప్రతిపాదనలను సూత్రరీత్యా అంగీకరిస్తూ తనను సంతృప్తి పరుస్తూనే, వెంటనే పూర్తిగా సమ్మతించకపోవటం.ఆ విధంగా జెలెన్‌స్కీ పై ఒత్తిడి పెంచటం. ట్రంప్ కూడా ఒత్తిడి చేసేట్లు చూడటం. రకరకాల ఆర్భాటాలు చేస్తున్న యూరప్‌ను నిస్సహాయంగా మిగల్చటం. ఉక్రెయిన్‌లోని ఖనిజాలే గాక తమ ఖనిజాలు కూడా ఇచ్చేందుకు సిద్ధమంటూ ట్రంప్‌కు ఆశ చూపటం. ఈ క్రమం అంతా ఒక దౌత్యపరమైన దోబూచులాటవలే సాగుతుండగా ఆ సమయాన్ని ఉపయోగించుకుని కుర్స్క్ ప్రాంతాన్ని ఉక్రెయిన్ సేనల నుంచి తిరిగి ఆక్రమించుకోవటంతో పాటు దోన్‌బాస్‌ను మరింత గెలవటం. రష్యన్ సేనలు కుర్స్క్‌ను ఈ శాంతి చర్చలు సాగుతుండగానే దాదాపు పూర్తిగా స్వాధీనం చేసుకున్నాయి కూడా. అంతటితో ఆగకుండా ఉక్రెయిన్‌కు చెందిన సుమీ ప్రాంతంలోకి ఎదురుదాడులతో చొచ్చుకుపోయి ఆక్రమించటం మొదలుపెట్టాయి.జెలెన్‌స్కీ, యూరోపియన్ నాయకుల కొత్త భయాలు ఇవే. సమయం గడిచిన కొద్దీ పరిస్థితులు మరింత ప్రతికూలం అవుతాయి గనుక, పుతిన్ పై నేరుగా విమర్శలు చేయటం ద్వారా, ట్రంప్‌తో ఒత్తిడి చేయించటం ద్వారా రష్యాతో వెంటనే బేషరతుగా నెల రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ ప్రకటన చేయించేందుకు ప్రయాస పడుతున్నారు.

# సునీతా విలియమ్స్ వచ్చిన స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్రూలో ఒక్కో సీటు ధర ఎంతో తెలిస్తే



%ూజూఝఎవఇ ఐతీఝస్త్రశీఅ ఝజూంబశ్రీవ%: డ్రాగన్ క్రూ క్యాప్సూల్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి 42 సార్లు ప్రయాణించింది. ఇది ఒకేసారి ఏడుగురు వ్యోమగాములను తీసుకెళ్లగలదు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ప్రైవేట్ అంతరిక్ష నౌక. ఇది నిరంతరం వ్యోమగాములను, సరుకును అంతరిక్ష కేంద్రానికి, తిరిగి తీసుకువెళుతుంది..%అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (%×ూూ%)లో చిక్కుకుపోయిన %చీూూూ% వ్యోమగాములు సునీతా విలియమ్స్, బారీ విల్మోర్‌లు డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా భూమిపైకి వచ్చారు.

సునీతా విలియమ్స్, బారీ విల్మోర్ బుధవారం తెల్లవారుజామున 3:27 గంటలకు భారత కాలమానం ప్రకారం తిరిగి వచ్చారు. వ్యోమగాములు భూమిని చేరుకోవడానికి 17 గంటలు పట్టింది. వ్యోమగాములు ఫ్లోరిడా తీరంలోని సముద్రంలో దిగారు. సునీత క్యాప్సూల్ నుంచి బయటకు వచ్చినప్పుడు, ఇంటికి తిరిగి వచ్చిన ఆనందం, సంతృప్తి ఆమె ముఖంలో కనిపించాయి.

కానీ సునీతా విలియమ్స్ తిరిగి వచ్చిన అంతరిక్ష నౌక, ఎలోన్ మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ ధర ఎంతో మీకు తెలుసా? సునీతా విలియమ్స్, విల్మోర్ కేవలం ఎనిమిది రోజుల మిషన్‌పై అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. కానీ బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఏకంగా 9 నెలల పాటు వారు అంతరిక్షంలో ఉండాల్సి వచ్చింది.డ్రాగన్ క్యాప్సూల్ ధర చాలా ఎక్కువ. దాని గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్‌లో ఏడుగురు వ్యోమగాములు కూర్చోవచ్చు. ఒక సీటు ధర 55 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ. 476 కోట్లు). దీని నుండి ఎలోన్ మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్ చాలా సంపాదిస్తుందని అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ ఛార్జీని కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ కింద స్పేస్‌ఎక్స్, నాసా మధ్య ఒప్పందం జరిగింది. 2014లో %ఖూ% అంతరిక్ష సంస్థ %చీూూూ% దాని కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్‌లో భాగంగా %ూజూఝఎవశ%కి %వి%2.6 బిలియన్ల కాంట్రాక్టును ఇచ్చింది. ఇందులో 6 సిబ్బందితో కూడిన మిషన్లు ఉన్నాయి. ఒక మిషన్ ఖర్చు సగటున %వి%400 మిలియన్లు.

%అయితే, స్పేస్‌ఎక్స్ తన రాకెట్ వినియోగ సాంకేతికతను తిరిగి ఆప్టిమైజ్ చేయడంతో ఖర్చులు తగ్గాయి. 2019లో నాసా ఇన్‌స్పెక్టర్ జనరల్ నివేదిక ఒక్కో సీటుకు రూ.476 కోట్లు ఖర్చయిందని వెల్లడించింది. అయితే, %ూజూఝఎవశ% చాలా తక్కువ వసూలు చేస్తోంది. బోయింగ్ స్టార్‌లైనర్ విమానం ఒక్కో సీటు ధర %వి%90 మిలియన్లు. ఈ నివేదిక ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంది. %ూజూఝఎవశ% డ్రాగన్ క్రూ క్యాప్సూల్‌ను నిర్మించినప్పటి నుండి 46 సార్లు ప్రయోగించారు. డ్రాగన్ క్రూ క్యాప్సూల్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి 42 సార్లు ప్రయాణించింది. ఇది ఒకేసారి ఏడుగురు వ్యోమగాములను తీసుకెళ్లగలదు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ప్రైవేట్ అంతరిక్ష నౌక. ఇది నిరంతరం వ్యోమగాములను, సరుకును అంతరిక్ష కేంద్రానికి, తిరిగి

# తైవాన్ అధ్యక్షుడు కావాలని కోరుకుంటున్న ఐఫోన్ కోటీశ్వరుడు చైనాతో ఎలా డీల్ చేస్తారు?

72 ఏళ్ల ఈ కోటీశ్వరుడు తైవాన్‌లో ఐ ఫోన్ తయారు చేసే ఫాక్స్ కాన్ సంస్థ స్థాపకుడు. తైవాన్ అధ్యక్ష ఎన్నికల బరిలో దిగేందుకు ఆయన సిద్ధమవుతున్నారు.ఆయన తైవాన్‌లో పాపులర్ వ్యాపారవేత్త, పేదరికం నుంచి కోట్లకు పడగలెత్తారు.తైవాన్‌లో అధికారిక డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీకి వ్యతిరేకంగా నిలబడగలిగే ఏకైక అభ్యర్థి ఆయనేనని తైపీలోని పరిశీలకులు చెబుతున్నారు. ఆయనైతే కచ్చితంగా గెలుస్తారనేది వారి అభిప్రాయం. కానీ, ఆయన అలా అనుకోవడం లేదు.2024 జనవరిలో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో తాను పోటీ చేస్తే ప్రతిపక్ష ఓటు మూడు విధాలుగా చీలిపోతుందని టెరి గౌ భావిస్తున్నారు.అధ్యక్షుడిగా గెలిచిన వ్యక్తి అధికారాలన్నీ చలాయించే వ్యవస్థలో ఇప్పటికే రెండు ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న పార్టీని ఓడించాలనే పట్టుదలతో ఉన్నాయి. పోటీలో మూడో వ్యక్తి ఉంటే అధికార పార్టీని ఓడించడం అంత తేలిక్కాకపోవచ్చు.ఈ మొత్తం వ్యవహారం 'లా ఆఫ్ హెూల్స్' అనే దానికి చక్కని ఉదాహరణ. దానర్థం మీరు ఒక రంధ్రంలో ఇరుక్కుంటే దానిలో నుంచి బయటకు రావడం కష్టమైనప్పుడు మొదట మీరు చేయాల్సింది తవ్వడం ఆపేయాలి. తైవాన్‌లో ప్రతిపక్షాలు ఎన్నికల్లో తమ గొయ్యి తామే తవ్వుకుంటున్నట్లు కనిపిస్తోంది.చైనా, తైవాన్‌ల మధ్య ఎందుకీ ఘర్షణ? మీరు తెలుసుకోవాల్సిన 6 విషయాలు

16 జనవరి 2022

టిబెట్ పంచెన్ లామా: ఆరేళ్ల బాలుడిని చైనా ఎందుకు మాయం చేసింది.. ఆ బాలుడంటే ఎందుకంత భయం 18 మే 20201962 యుద్ధంలో చైనా గెలిచినా.. అరుణాచల్ ప్రదేశ్‌ను ఎందుకు వదులుకుంది?

11 సెప్టెంబర్ 2020

తైవాన్ చుట్టూ తాను నిర్వహిస్తున్న సైనిక విన్యాసాలకు ప్రాధాన్యత ఇస్తున్న చైనాఫొటో సోర్స్,తైవాన్ దాటి కూడా ప్రభావం చూపించగల అధ్యక్ష ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నాని టెరీ గౌ సోమవారం ప్రకటించినప్పుడు అదే జరిగింది. చైనా హెచ్చరికల మధ్య ఈ స్వయంపాలిత ద్వీపం కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోనుంది.పసిఫిక్ ప్రాంతంలో ఆకర్షణ ఉన్న మరో పారిశ్రామికవేత్త మాదిరిగానే టెరీ గౌ కూడా తైవాన్‌లోని ప్రధాన రైట్ ఆఫ్- సెంటర్ పార్టీ తరపున అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రయత్నించారు. అలాగే పురాతన జాతీయ క్యూమింగ్‌టాంగ్ పార్టీ లోనూ ప్రయత్నించినా విఫలం అయ్యారు.క్యూమిన్‌టాంగ్ పార్టీ మరో అభ్యర్థిని ఎంపిక చేసింది. దీనిపై ఆగ్రహించిన టెరీగౌ ఆ పార్టీని వదిలేశారు. అయితే అదొక్కటే ఆయన సమస్య కాదు. తైవాన్‌లో మరో ప్రతిపక్ష పార్టీ ఉంది. అది తైవాన్ పీపుల్స్ పార్టీ. దీనికి కో వెన్-జే నాయకత్వం వహిస్తున్నారు. ఆయన తైపీ నగర మాజీ మేయర్, ప్రస్తుతం ఎన్నికలలో రెండో స్థానంలో ఉన్నారు. ముఖ్యంగా తైవాన్ యువ ఓటర్లలో ఆయనకు పాపులారిటీ ఎక్కువగా ఉంది.అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తే టెరీ గౌకు ఓట్లు తెచ్చిపెట్టేది ఆయనకున్న సంపద, వ్యాపార విజయాలు కాదు. చైనాను డీల్ చెయ్యడంలో ఆయనకున్న అనుభవం.ఫాక్స్‌కాన్ లేదా హాన్ హై ఇండస్ట్రీస్, నిపుణులైన చైనా కార్మికులు తైవానీస్ ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని మిళితం చేయడం ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థగా అవతరించింది. 1980, 90లలో టెరీ గౌ దక్షిణ చైనాలో భారీ మాన్యుఫ్యాక్చరింగ్ క్యాంపస్‌లను నిర్మించారు. అందులో పని చెయ్యడానికి వేల మంది చైనా యువకులను నియమించుకున్నారు.చైనా కార్మిక శక్తి, తైవానీస్ టెక్నాలజీ అనే మోడల్ విజయం సాధించింది. దీంతో టెరీ గౌ మ్యాక్ కంప్యూటర్లు, ఐ ఫోన్ల తయారీ కాంట్రాక్టులను ఔట్ సోర్సింగ్ ద్వారా తమకు ఇవ్వాలని యాపిల్ సంస్థపై ఒత్తిడి తెచ్చారు. ఈ కాంట్రాక్టులను దక్కించుకోవడంతో ఫాక్స్ కాన్ తైవాన్‌లోనే అతి పెద్ద సంస్థగా అవతరించింది. అది టెరీని తైవాన్ సంపన్న వ్యాపారవేత్తలలో ఒకరిగా చేసింది.తైవాన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని చైనాలో పెట్టుబడులు పెట్టడం, చైనాతో పని చేయడం వంటి తన అనుభవాన్ని దేశం కోసం ఉపయోగిస్తానని టెరీ చెబుతున్నారు. తైవాన్ మరో యుక్రెయిన్ మాదిరిగా మారడాన్ని ఆపాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. అధ్యక్ష ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని ప్రకటిస్తూ తైవాన్‌ను చైనాతో యుద్ధం అనే సమస్య నుంచి బయటకు తెస్తానని చెబుతున్నారు. చైనా నుంచి పొంచి ఉన్న ముప్పును ప్రమాదకరంగా భావిస్తున్న వ్యక్తి ఆయనొక్కరే కాదు. గతేడాది తైవాన్ ద్వీపం చుట్టూ సైనిక విన్యాసాల నిర్వహణను చైనా భారీగా పెంచింది.తైవాన్ చైనాలో అంతర్భాగమని బీజింగ్ వాదిస్తోంది. తైవాన్‌ను తక్షణం చైనాలో కలిపేయాలని, అవసరమైతే అందుకు బల ప్రయోగం కూడా చేస్తామని చైనా చెబుతోంది.తైవాన్ పాలనా విధానమేంటి? తైవాన్‌కు సొంత రాజ్యాంగం ఉంది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నాయకులు ఉన్నారు. ఈ ద్వీపం సాయుధ దళాలలో 3 లక్షల మంది క్రియాశీల సభ్యులున్నారు.తైవాన్‌లో అధికార డీపీపీ శత్రుత్వమే తైవాన్‌ను చైనాతో యుద్ధం అనే అగాధం అంచుకు తీసుకువెళ్లిందనేది టెరీ గౌ వాదన.. 1992లో బీజింగ్- తైపీ మధ్య చర్చలు జరిపిన మునుపటి స్థితికి తైవాన్‌ను తిరిగి తీసుకొస్తానని ఆయన గట్టిగా చెబుతున్నారు.రానున్న 50 ఏళ్లపాటు ఈ ప్రాంతానికి




శాంతిని ప్రసాదించే ఒక ఒప్పందాన్ని అందిస్తానని హామీ ఇస్తున్నారు.యితే అటువంటి ఒప్పందం సాధ్యమేనా అని అక్కడున్న చాలా మంది సందేహిస్తున్నారు. అయితే టెరీ ముందున్న అతి పెద్ద సవాలు అది కాదు. ఎన్నికల లెక్కలు. టెరీ ప్రతిపాదిస్తున్న అంశాలు ఆ దేశ ఓటర్లు అంతగా పట్టించుకోనివి.బీజింగ్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతలకు తమ ప్రభుత్వమే కారణమని చాలా మంది తైవాన్ ప్రజలు నమ్మడం లేదని ఒపీనియన్ పోల్స్ చెబుతున్నాయి. శాంతి భద్రతల కోసం దేశ సార్వభౌమాధికారాన్ని బీజింగ్‌కు కట్టబెట్టడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.తైవాన్ ఓటర్లలో ఎక్కువ మంది ఇప్పుడు తమను తాము చైనీస్‌గా కాకుండా తైవానీస్ అనే భావిస్తున్నారు. అవసరమైతే దేశం కోసం యుద్ధంలో పోరాడటానికి కూడా సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు.అధికార పార్టీ డీపీపీకి 40శాతం మంది ఓటర్లు మద్దతిస్తున్నారని ఒపీనియన్ పోల్స్ చెబుతున్నాయి. దీనర్థం ఆ పార్టీని ఓడించడం సాధ్యమేనని. అయితే అందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకాభిప్రాయానికి వచ్చి ఒకే అభ్యర్థిని నిలబెట్టాల్సి ఉంది.ఆ ఒక్కరు తానే అని టెరీ గౌ అనుకుంటున్నారు. మూడు ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు మూడు పంది పిల్లల లాంటివారని... డీపీపీ అనే చెడ్డ తోడేలును ఓడించాలంటే మూడు పార్టీలు ఏకం కావాలని చెబుతున్నారు.అయితే అలా జరిగే సూచనలేవీ కనిపించడం లేదు. టెరీ గౌకి ఉన్న సంపద, ప్రజాకర్షణ వల్ల ఆయన ఎన్నికల్లో పోటీ చేస్తే ప్రతిపక్షాల ఓట్లు చీలిపోయే అవకాశం స్పష్టంగా ఉంది.దానర్థం డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ అభ్యర్థి విలియం లై 40 శాతం ఓట్లతోనైనా తైవాన్ తర్వాతి అధ్యక్షుడిగా ఎన్నికయ్యేందుకు అవకాశాలు మెరుగ్గా ఉన్నట్లే.

# ట్రంప్ మరో సంచలన నిర్ణయం... విద్యాశాఖ మూసివేత...

### %అమెరికా విద్యాశాఖ మూసివేతకు ట్రంప్ ఆమోదం

### విద్యా వ్యవహారాలపై ఇకమీదట రాష్ట్రాలకే అధికారాలు

### ఈ మేరకు ఉత్తర్వులు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏకంగా విద్యాశాఖనే ఎత్తేశారు. ఈ మేరకు విద్యాశాఖ మూసివేత ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. వైట్‌హౌస్‌లో పాఠశాల విద్యార్థులతో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యాశాఖ ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని, దాని అధికారాలను రాష్ట్రాలకు తిరిగి అప్పగిస్తామని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, విద్యార్థుల ఫీజు రాయితీలు, కొన్ని ముఖ్యమైన పథకాలను కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ట్రంప్ చర్యను డెమోక్రాట్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇది ఆయన తీసుకున్న అత్యంత వినాశకరమైన చర్యలలో ఒకటని వారు అభివర్ణిస్తున్నారు.విద్యాశాఖ అధికారాలను రాష్ట్రాలకు అప్పగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ మంత్రి లిండా మెక్‌మాన్ తెలిపారు. ప్రజలకు అందుతున్న సేవల్లో ఎటువంటి అంతరాయం లేకుండా చూస్తామని ఆమె స్పష్టం చేశారు. ట్రంప్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు.ట్రంప్ బాధ్యతలు స్వీకరించే నాటికి విద్యాశాఖలో 4,100 మంది ఉద్యోగులు ఉండగా, వారిలో 600 మంది స్వచ్ఛందంగా పదవీ విరమణకు ముందుకొచ్చారు. మిగిలిన సిబ్బందిని తగ్గించే దిశగా



చర్యలు తీసుకుంటున్నారు. అవసరానికి మించి ఉన్న సిబ్బందిపై వేటు వేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని లిండా మెక్‌మాన్ తెలిపారు.కాగా, విద్యాశాఖ మూసివేతపై ఎలాన్ మస్క్ తనదైన శైలిలో

## చైనాలో కొత్త పిచ్చిబీ బతికుండగానే కీచైన్ చేస్తున్నారు



చైనా: ప్రకృతిలో అత్యంత క్రూరమైన జీవి ఏదైనా ఉందంటే అది మనిషి మాత్రమే. తన అవసరం కంటే కూడా ఆనందం కోసం అతగాడు చేసే పనులు చూసినప్పుడు.. మరీ ఇంత రాక్షసమా అనిపించక మానదు. సాటి జీవుల పట్ల ఎలాంటి బాధ్యత లేకుండా వ్యవహరించటం.. తన ఆనందం కోసం చిన్నచిన్న జీవుల ప్రాణాలతో చెలగాటాలడటం మనిషికి మాత్రమే సాధ్యమేమో. తాజాగా.. చైనాలో నడుస్తున్న ట్రెండ్ చూస్తే.. ముక్కున వేలేసుకోవాల్సిందే. సాధారణంగా కీచైన్లు అన్న వెంటనే అయితే ప్లాస్టిక్.. లేదంటే వుడ్.. కాదంటే మెటల్ తోనూ రూపొందించినవి వాడేయటం మామూలే. కానీ.. చైనాలో మాత్రం లేటెస్ట్ గా సరికొత్త కీచైన్ లు వచ్చేశాయి. ఈ కీచైన్ లు బతికున్న చిన్న చిన్న జీవులతో తయారు చేస్తుండటం గమనార్హం.- సోషల్ మీడియాలో మునిగి తేలుతున్న మనోళ్లు.. వారానిక అన్ని గంటలా? బుజ్జి.. బుజ్జి తాబేళ్లు (బతికి ఉన్న వాటితోనే) ను కీచైన్ లుగా వినియోగిస్తున్న వారి సంఖ్య ఈ మధ్య పెరిగిపోయింది. ఈ పిచ్చ ఎంత ఎక్కువైందంటే.. రైల్వేస్టేషన్లు.. బస్టాండ్ల దగ్గర పప్పు బెల్లాలు అమ్మినట్లుగా అమ్మేస్తున్నారు. ప్రాణం ఉన్న తాబేళ్లను కీచైన్లుగా ఎలా తయారు చేస్తున్నారన్న డౌట్ రావొచ్చు. ఆ విషయంలోకి వెళితే.. ఒక ప్లాస్టిక్ కవర్లో.. ఆక్సిజన్.. వాటికి అవసరమైన విటమిన్లతో కూడిన నీటిని నింపేస్తున్నారు. ఆపై చిన్న చిన్న తాబేళ్లను వాటిల్లో పెట్టేసి ప్యాక్ చేసేస్తున్నారు. కావాల్సిన ఆకారాల్లో మార్చేసి కీచైన్లుగా మార్చేస్తున్నారు. %ూశ్రీంశీ =ఝం% - ప్రకృతిలో అయిదో శక్తి... అద్భుతం సృష్టించబోతున్నారా? ఈ మధ్య బాగా పెరిగిన ఈ కల్చర్ పై చైనాలో విపరీతమైన ఆదరణ పెరుగుతోంది. మరోవైపు పర్యావరణ వేత్తలు మాత్రం ఈ ట్రెండ్ పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే రీతిలో పోతే.. తాబేళ్లు కనిపించకుండా పోతాయాని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కీచైన్ల వ్యాపారాన్ని దారుణమైన.. క్రూరమైన జీవహింసగా పలువురు అభివర్ణిస్తున్నారు. జంతుప్రేమికుల మాటల్ని లైట్ తీసుకుంటున్న చైనీయులు.. ఈ తాబేళ్ల కీ చైన్లను విపరీతంగా ఆదరిస్తున్నారట. దీంతో.. చైనాలో ఇదో కుటీర పరిశ్రమగా మారిపోయిందని చెబుతున్నారు. తమకు కాసులు కురిపించే వాటిని.. మనిషి ఎందుకు వదిలిపెడతాడు..?

## ఆ ఊరిలో పట్టపగలు నడిరోడ్డుపై జనాల మధ్య తిరుగుతోన్న మృగరాజు.. పట్టించుకోని జనాలు

కరాచీ, అడవిలో ఉండే కరమృగాలు సైతం మృగరాజును చూసి అల్లంత దూరం పరుగు లంకించుకుంటాయి. అలాంటిది నగరంలోని పట్టపగలు వాహనాలు అటూఇటూ తిరుగుతూ రద్దీగా ఉండే బిజీ రోడ్లపై సింహం నడుస్తుంటే అసలెవ్వరూ భయపడటం లేదు. పైగా అదేదో గ్రామ సింహంలా...: అడవిలో ఉండే కరమృగాలు సైతం మృగరాజును చూసి అల్లంత దూరం పరుగు లంకించుకుంటాయి. అలాంటిది నగరంలోని పట్టపగలు వాహనాలు అటూఇటూ తిరుగుతూ రద్దీగా ఉండే బిజీ రోడ్లపై సింహం నడుస్తుంటే అసలెవ్వరూ భయపడటం లేదు. పైగా అదేదో గ్రామ సింహంలా క్యాజువల్‌గా చూస్తున్నారు. ఈ విచిత్ర ఘటన పాకిస్థాన్‌లోని కరాచిలో మంగళవారం (ఆగస్టు 29) సాయంత్రం చోటుచేసుకుంది.పాకిస్థాన్‌లో కరాచీలో రద్దీగా ఉన్న షరియా ఫైసల్ నగర రోడ్లపై మంగళవారం సాయంత్రం ఊహించని విధంగా సింహం ప్రత్యక్షమైంది. రోడ్డు పక్కనున్న ఫుట్‌పాత్‌పై సింహం దర్జాగా నడుచుకుంటూ షికారుకెళ్లింది. కొంతమంది బాటసారులు సింహాన్ని గమనించకుండా దానికి దారిచ్చి పక్కనే నడుచుకుంటూ వెళ్తున్నారు. కాసేపటికీ కొందరు గమనించి సింహాన్ని చూసేందుకు గుంపులుగా గుమిగూడారు.'అంత కష్టం ఏం వచ్చింది నాన్నా..' 17 నెలల చిన్నారిని చంపి, తండ్రి ఆత్మహత్యాయత్నంనగరంలోని ఆయేషా బవానీ కాలేజీ సమీపంలోని ఓ బిల్డింగ్ పార్కింగ్ వద్దకు చేరుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సింహాన్ని బంధించేందుకు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వాహనంలో తరలిస్తుండగా సింహం పొరపాటున రోడ్లపైకి వచ్చినట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడింది. గంటపాటు శ్రమించి సింహాన్ని రక్షించారు. దాని తరలిస్తోన్న వాహనం డ్రైవర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వన్యప్రాణుల చట్టాల ప్రకారం నివాస ప్రాంతాల్లో సింహాలను వదిలడం చట్టరిత్యా నేరం అని కన్జర్వేటర్ సింధ్ వన్యప్రాణి విభాగం జావేద్ మెహర్ తెలిపారు. దేశంలో బ్లాక్ మార్కెట్ ఉందని, అడవి జంతువుల స్మగ్లింగ్ జరుగుతున్నట్లు జావేద్ మెహర్ పేర్కొన్నారు.

## హైదరాబాద్ కుర్రోడి సత్తా.. రూ.3 కోట్ల వార్షిక వేతనంతో అమెరికాలో కొలువు



హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడు అమెరికా అగ్ర దేశంలో ఏకంగా రూ.3 కోట్ల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించాడు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన సదరు యువకుడు అమెరికాలోని ప్రముఖ చిప్ప్ కంపెనీలో కొలువు దక్కించుకుని విధుల్లో చేరినట్లు నగరంలోని అతడి తల్లిదండ్రులు తెలిపారు. అతడి విజయ గాథ ఓ సారి చూద్దాం..: నగరానికి చెందిన యువకుడు అమెరికాలో కోట్ల రూపాయల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించాడు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన సదరు యువకుడు అమెరికాలోని ప్రముఖ చిప్ప్ కంపెనీలో కొలువు దక్కించుకున్నాడు. ఈ విషయాన్ని నగరంలోని అతడి తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ చిత్రా లేఅవుట్‌కు చెందిన జి సాయి దివేశ్ చౌదరి గురించే మనం చర్చిస్తుంది. అతడి విజయ గాథ ఓ సారి చూద్దాం..హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న కృష్ణమోహన్ స్థిరాస్తి వ్యాపారి. భార్య శైలజ. రమాదేవి పబ్లిక్ స్కూల్‌లో టీచర్‌గా ఆమె పదేళ్ల పాటు పనిచేశారు. వీరికి ఇద్దరు కుమారులు. వారిలో పెద్ద కుమారుడు సాయిదివేశ్. ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు రమాదేవి పబ్లిక్ స్కూల్‌లో చదివిన సాయి దినేశ్.. ఎన్‌ఐటీ కురుక్షేత్రలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. ఆ తర్వాత అక్కడే న్యూటానిక్స్ కంపెనీలో రూ.40 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించాడు.అనంతరం అమెరికాలోని లాస్‌ఏంజెలెస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియాలో క్లౌడ్, ఏఐ టెక్నాలజీలో ఎంఎస్ పూర్తి చేశాడు. కాలిఫోర్నియాలోలోని ప్రముఖ చిప్ తయారీ సంస్థ అయిన ఎన్విడియా కంపెనీలో తాజాగా డెవలప్‌మెంట్ ఇంజినీర్ జాబ్‌కు ఎంపికయ్యాడు. సైన్ ఆన్ బోనస్, స్టాక్ యూనిట్లతో కలిపి మొత్తం వార్షిక వేతనం రూ.3 కోట్ల వరకు వస్తుంది. ప్రస్తుతం సాయి దివేశ్ ఎన్విడియాలో విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన తండ్రి కృష్ణమోహన్ వెల్లడించారు. పెద్ద కంపెనీలో

# : సిరులు కురిపిస్తున్న పసిడి.. ఆ రెండింటి మధ్య ప్రధాన తేడా ఇదే..!



ప్రపంచవ్యాప్తంగా పెరిగిన అనిశ్చితి కారణంగా బంగారం ధరలు తారాస్థాయికు చేరాయి. శతాబ్దాలుగా బంగారం ప్రజలకు అత్యంత ఇష్టపడే పెట్టుబడిగా ఉంది. స్టాక్ మార్కెట్ పనితీరులో అస్థిరత కారణంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితి, ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక వ్యవస్థపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠినమైన సుంకాల వైఖరి కారణంగా బంగారం ధరలు పెరుగుతున్నయాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో భౌతిక బంగారం కొనుగోలు చేయడం ఉత్తమమా? లేక గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ కొనడం ఉత్తమమా? అనే విషయం పెట్టుబడిదారులను గందరగోళానికి గురి చేస్తుంది. ఈ నేపత్యంలో బంగారంలో పెట్టుబడి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.ఎస్‌బీఐ గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ విషయానికి వస్తే ఈ ఫండ్ 1 సంవత్సరం కాలంలో 32.52 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దాని నిర్వహణలో ఉన్న ఆస్తులు రూ. 3,225 కోట్లు కాగా మార్చి 17, 2025 నాటికి దాని నికర ఆస్తి విలువ (ఎన్ఏవీ) రూ. 27.15గా ఉంది.

ఎస్‌బీఐ గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ విషయానికి వస్తే ఈ ఫండ్ 1 సంవత్సరం కాలంలో 32.52 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దాని నిర్వహణలో ఉన్న ఆస్తులు రూ. 3,225 కోట్లు కాగా మార్చి 17, 2025 నాటికి దాని నికర ఆస్తి విలువ (ఎన్ఏవీ) రూ. 27.15గా ఉంది.జనవరి 2013లో ప్రారంభించినప్పటి నుంచి ఈ ఫండ్ భౌతిక బంగారం ధరతో పోలిస్తే 7.88 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. 0.1 శాతం వ్యయ నిష్పత్తితో ఈ ఫండ్‌లో కనీస ఎస్ఐపీ పెట్టుబడి రూ.500, కనీస ఏకమొత్తం పెట్టుబడి రూ. 5,000 ఉంటుంది. ఎస్‌బీఐ గోల్డ్ ఫండ్‌లో రూ.3 లక్షల పెట్టుబడి విలువను ఒకే సంవత్సరంలో ఏక మొత్తంలో పెట్టుబడి పెడితే అది రూ.3.98 లక్షలకు పెరుగుతుంది.జనవరి 2013లో ప్రారంభించినప్పటి నుంచి ఈ ఫండ్ భౌతిక బంగారం ధరతో పోలిస్తే 7.88 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. 0.1 శాతం వ్యయ నిష్పత్తితో ఈ ఫండ్‌లో కనీస ఎస్ఐపీ పెట్టుబడి రూ.500, కనీస ఏకమొత్తం పెట్టుబడి రూ. 5,000 ఉంటుంది. ఎస్‌బీఐ గోల్డ్ ఫండ్‌లో రూ.3 లక్షల పెట్టుబడి విలువను ఒకే సంవత్సరంలో ఏక మొత్తంలో పెట్టుబడి పెడితే అది రూ.3.98 లక్షలకు పెరుగుతుంది.గత సంవత్సరంలో భౌతిక బంగారం ధర రెండు ప్రధాన కారణాల వల్ల పెరిగింది. సెన్సెక్స్‌తో పాటు నిఫ్టీ 50 అస్థిరంగా పనిచేస్తున్న సమయంలో ప్రజలు బంగారంలో పెట్టుబడి పెట్టారు. ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక వ్యవస్థలపై ట్రంప్ వాణిజ్య సుంకాలను విధించడం ఫలితంగా బంగారం ధర వేగంగా పెరుగుతుంది. న్యూఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధరను పోల్చి చూస్తే, ఒక సంవత్సరంలో అది 17.70 శాతం పెరిగి రూ.76,590 నుండి రూ.90,150కి చేరుకుంది.

# వ్యాపారం


## గూగుల్ క్రోమ్ యూజర్లకు బిగ్ అలర్ట్.. వెంటనే ఇది చేయకపోతే ఇబ్బందులే..!




గూగుల్ క్రోమ్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం అధిక తీవ్రత గల హెచ్చరిక చేసింది. వెంటనే బ్రౌజర్లను అప్ డేట్ చేసుకోవాలని సూచించింది. లేకపోతే మీ సిస్టమ్ రిమోట్ యాక్సెస్ ద్వారా సైబర్ నేరగాళ్లు హాక్ చేసే ప్రమాదం పొంచి ఉందని పేర్కొంది. అసలు సమస్య ఏమిటి? ఏ వెర్షన్ బ్రౌజర్ కు ఇబ్బంది? అప్ డేట్ చేయాలంటే ఏం చేయాలి? తెలియాలంటే ఈ కథనం చివరి వరకూ చదవాల్సిందే.%గూగుల్ క్రోమ్.. అందరికీ తెలిసిన సెర్చ్ ఇంజిన్. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ శాతం మంది వినియోగించే సెర్చ్ ఇంజిన్ ఇదే. ఎటువంటి డేటా కావాలన్నా, ఎలాంటి సమాచారం అవసరమైన వెంటనే గూగుల్ చేయడం అలవాటు అయిపోయింది. వ్యక్తిగత ల్యాప్ టాప్ లు, ఇల్లు, ఆఫీసుల్లో ఉండే కంప్యూటర్లలో దీనిని ఎక్కువ శాతం మంది వినియోగిస్తుంటారు. మీ ఇంట్లో కూడా గూగుల్ క్రోమే వాడుతున్నారా? అయితే మీకో అలర్ట్. భారత ప్రభుత్వం గూగుల్ క్రోమ్ వినియోగదారులకు అధిక తీవ్రతగల హెచ్చరికను జారీ చేసింది. వెంటనే తమ వెర్షన్ ను అప్ డేట్ చేసుకోవాలని సూచించింది. లేకుంటే మీ డేటా చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కేంద్రం హెచ్చరిక ఏమిటి? సమస్య ఎక్కడ ఉంది? ఏ వెర్షన్ గూగుల్ క్రోమ్ లో సమస్య ఉంది? దానిని కనుగొనాలంటే ఏం చేయాలి? తెలియాలంటే ఈ కథనం చివరి వరకూ చదివేయండి..

ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ప్రకారం, గూగుల్ క్రమ్ లో బహుళ దుర్బలత్వాలు(వల్నరబులిటీస్) గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇవి దాడి చేస్తే మీ కంప్యూటర్ హ్యాకింగ్ గురయ్యే ప్రమాదం ఉంది. రిమోట్ యాక్సెస్ తీసుకునే అవకాశం ఉందని నివేదించింది. తద్వారా డేటాను మార్చడానికి, సున్నితమైన సమాచారాన్ని బహిర్గతం చేసే ప్రమాదం ఉందని వివరించింది. అలాగే కాజ్ డినైయల్ ఆఫ్ సర్వీస్(%ణశీూ%) స్థితికి కంప్యూటర్ వెళ్లే ప్రమాదం ఉందని పేర్కొంది. ఒక సిస్టమ్ లేదా నెట్‌వర్క్ ట్రాఫిక్‌తో నిండిపోయి, దాని సాధారణ పనితీరుకు అంతరాయం కలిగించే హానికరమైన దాడి కారణంగా డాస్ పరిస్థితి ఏర్పడుతుంది. దీని వల్ల సిస్టమ్ పనితీరు మారిపోతుంది. దానిలోని ప్రైవసీని కోల్పోతుంది. సున్నితమైన డేటాను బహిర్గతం అవుతుంది. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం హెచ్చరిక ప్రకారం, డెస్క్‌టాప్ లో గూగుల్ క్రోమ్ వాడుతున్న వినియోగదారులు ఈ వల్నరబులిటీ ద్వారా ప్రభావితమవుతారు, వినియోగదారు సంస్థ, వ్యక్తులు కూడా ఇందులో ఉండే అవకాశం ఉంటుంది. ప్రభావితమైన సాఫ్ట్‌వేర్‌లలో విండోస్, మ్యాక్ 34.0.6998.88/.89 కి ముందు ఉన్న గూగుల్ క్రోమ్ వెర్షన్‌లు, లైనక్స్ వినియోగదారుల అయితే 134.0.6998.88 కి ముందు ఉన్న వెర్షన్‌లు ఉన్నాయి.

# 17 ఏళ్ల తర్వాత తొలి పోరాటం.. ఆర్‌సీబీ ప్రతీకారం తీర్చుకుంటుందా..?





2025: ఐపీఎల్ 2025 ప్రారంభ మ్యాచ్‌లో కోల్‌కతా వర్సెస్ బెంగళూరు తలపడనున్నాయి. కొత్త నాయకులతో బరిలోకి దిగుతున్న ఈ రెండు జట్లు బలంగా కనిపిస్తున్నాయి. అజింక్య రహానే కేకేఆర్ జట్టుకు నాయకత్వం వహిస్తుండగా, రజత్ పాటిదార్ ఆర్‌సీబీ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. బలమైన బ్యాటింగ్, బౌలింగ్ కాంబినేషన్లతో ఉన్న ఈ జట్లు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌ను అందించగలవని భావిస్తున్నారు.


: 2025 ఐపీఎల్ ( 2025)కు వేదిక సిద్ధమైంది. మార్చి 22న కోల్‌కతాలో ప్రారంభమయ్యే 18వ సీజన్ కోసం అభిమానుల నుంచి ఆటగాళ్ల వరకు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%ఖఖ= జం =జదీ%) మధ్య జరుగుతుంది. 17 సంవత్సరాల తర్వాత, రెండు జట్లు తొలి మ్యాచ్‌లో తలపడుతున్నాయి. 2008 ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లో ఈ రెండు జట్లు ఒకదానికొకటి తలపడ్డాయి. ఆ తర్వాత కోల్‌కతా బెంగళూరును అవమానకరమైన రీతిలో ఓడించింది. కానీ, ఇప్పుడు చాలా మారిపోయింది. ఈసారి రెండు జట్లు కొత్త కెప్టెన్లతో ఆడుతున్నాయి. అజింక్య రహానే కేకేఆర్ జట్టుకు నాయకత్వం వహిస్తుండగా, రజత్ పాటిదార్ ఆర్‌సీబీ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. పాటీదార్ ఆర్‌సీబీ అదృష్టాన్ని మారుస్తాడా లేక రహానే కేకేఆర్ ప్రస్థానం కొనసాగిస్తాడా అనేది చూడాలి.

ారి కూడా విజయంతో శుభారంభం చేయాలని చూస్తోంది. కానీ, గతసారి జట్టును ఛాంపియన్‌షిప్‌కు నడిపించిన కొంతమంది ఆటగాళ్లు ఈసారి జట్టులో లేనప్పటికీ, జట్టులో పెద్దగా మార్పులు జరగలేదు. కెప్టెన్ కొత్తవాడు అయినప్పటికీ, ఈసారి జట్టు దాదాపు ఒకే విధంగా ఆడుతుంది. ఫిల్ సాల్ట్ స్థానంలో క్వింటన్ డి కాక్ ప్రారంభ స్థానాన్ని భర్తీ చేస్తాడు. సునీల్ నరైన్ మరోసారి ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు.

మిడిల్ ఆర్డర్‌లో, వైస్-కెప్టెన్ వెంకటేష్ అయ్యర్ జట్టును నడిపిస్తాడు. అజింక్య రహానే ఇప్పుడు శ్రేయాస్ అయ్యర్ పాత్రను పోషిస్తున్నాడు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లు మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తారు. ఆ తర్వాత జట్టు ఫైర్‌పవర్ రింకు సింగ్ తన సాధారణ పాత్రను పోషిస్తాడు. గతసారి లాగే, రమణ్‌దీప్ సింగ్, ఆండ్రీ రస్సెల్ ఆల్ రౌండర్ స్థానాన్ని భర్తీ చేస్తారు.బౌలింగ్ విషయానికొస్తే, మిచెల్ స్టార్క్ స్థానంలో స్పెన్సర్ జాన్సన్, అన్రిక్ నోకియా జట్టులోకి వచ్చారు. ఈ ఇద్దరితో పాటు, వైభవ్ అరోరా, హర్షిత్ రాణా కూడా ఫాస్ట్ బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహిస్తారు. స్పిన్ విభాగంలో వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ పాల్గొంటారు.

# క్రీడలు

## ఈ సీజన్‌లో సైలెంట్ కిల్లర్స్! టీమ్ మామూలుగా లేదు.. కప్పు వీళ్లదే..?







ఐపీఎల్ 2025 సీజన్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కొత్త రూపంలో సిద్ధమవుతోంది. అక్షర్ పటేల్ కెప్టెన్సీలో, కేఎల్ రాహుల్, జెక్ ఫ్రెజర్, ఫాఫ్ డుప్లెసిస్ వంటి బలమైన ఆటగాళ్ళతో ఈ జట్టు ట్రోఫీ గెలుచుకునే అవకాశాలను పెంచుకుంది. బలమైన బ్యాటింగ్, ఆల్‌రౌండింగ్ మరియు బౌలింగ్ విభాగాలతో ఢిల్లీ ఈ సీజన్‌లో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉంది. కెప్టెన్ అక్షర్ పటేల్ నాయకత్వంలో జట్టు విజయం సాధించగలదా అనేది ఆసక్తికరంగా ఉంది.

ఐపీఎల్ 2025 సీజన్ కోసం సర్వం సిద్ధమైంది. అన్ని టీమ్స్ ప్రాక్టీస్‌లో మునిగిపోయాయి. మెగా వేలం తర్వాత అన్ని టీమ్స్ కూడా కొత్తగా కనిపిస్తున్నాయి. కొన్ని జట్లు తమ కోర్ టీమ్‌ను కొనసాగిస్తే.. చాలా టీమ్స్ తమ స్క్వాడ్‌ను పూర్తిగా మార్చుకొని బరిలోకి దిగుతున్నాయి. మిగతా అన్ని టీమ్స్ పరిస్థితి ఎలా ఉన్నా.. ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ గురించి మాట్లాడుకోవాలి. గత 17 ఏళ్లుగా ఐపీఎల్ టైటిల్స్ కోసం యుద్ధం చేస్తున్న జట్లలో ఢిల్లీ కూడా ఒకటి. ఎప్పుడూ పెద్దగా హడావిడి లేకుండా తమ శక్తిమేరా ఇంప్యాక్ట్ చూపిస్తూ ఉంటుంది.కానీ, ఈ సారి మాత్రం ఐపీఎల్ ట్రోఫీ కొట్టడమే లక్ష్యంగా బరిలోకి దిగుతుంది. ప్రతి సీజన్‌లో కప్పు కొట్టాలనే కదా అనుకుంటుంది అనుకోవచ్చు.. బట్ ఈ సారి టీమ్ చాలా స్ట్రాంగ్‌గా ఉంది. ఉన్న స్క్వాడ్‌తో అద్భుతమైన ప్లేయింగ్ ఎలెవన్‌ను పిక్ చేసుకుంటే.. డీసీ ఒక పవర్ ఫుల్ టీమ్‌గా మారొచ్చు. మరి ఆ జట్టులో ఎలాంటి ఆటగాళ్లు ఉన్నారు. వాళ్ల బలం ఏంటి? బలహీతలేంటి? అనే విషయాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఐపీఎల్ మెగా వేలం తర్వాత ఢిల్లీకి కేఎల్ రాహుల్ కెప్టెన్ అవుతాడని అంతా భావించారు. డీసీ మేనేజ్‌మెంట్ కూడా కేఎల్‌కే ముందుగా కెప్టెన్సీ ఆఫర్ చేసినట్లు సమాచారం. కానీ, వారి ఆఫర్‌ను కేఎల్ సున్నితంగా తిరస్కరించాడు.దీంతో.. డీసీకి ఎంతో నమ్మిన బంటులా ఉన్న టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ అదే మన బాపుకు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించింది డీసీ మేనేజ్‌మెంట్. ఇది ఒక మంచి డిసిషన్‌గా చెప్పుకోవచ్చు. కేఎల్ రాహుల్ ఆల్రెడీ ఐపీఎల్‌లో పంజాబ్, లక్నో టీమ్స్‌కు కెప్టెన్‌గా చేశాడు. కెప్టెన్‌గా మంచి మార్కులు కొట్టేసినా.. కప్పులు మాత్రం సాధించలేకపోయాడు. దీంతో మళ్లీ ఒక కొత్త టీమ్‌కు కెప్టెన్‌గా హై ఎక్స్‌పెక్టేషన్స్‌తో బరిలోకి దిగే బదులు.. ఏ మాత్రం అంచనాలు లేని ఓ ప్లేయర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తే, కేఎల్ ప్రశాంతంగా తన బ్యాటింగ్‌పై ఫోకస్ పెట్టుకోవచ్చు. కేఎల్ బ్యాటింగ్‌లో క్లిక్ అయ్యాడా.. ఇక ఢిల్లీ సీజన్ మొత్తం వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు.

సత్యమేవ జయతే

శనివారం 22 మార్చి 2025

## దుబ్బాక పట్టణంలో కొత్తగా కోర్టు కాంప్లెక్స్ నిర్మించడం కోసం జిల్లా కలెక్టర్ స్థలం పరిశీలన



సత్యమేవ జయతే -సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరీ తో కలిసి జిల్లా న్యాయ మూర్తి కోర్టు కాంప్లెక్స్ నిర్మించడం కోసం సాయి రమాదేవి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
జిల్లా న్యాయ మూర్తి మరియు జిల్లా కలెక్టర్ సంయుక్తంగా మాట్లాడుతూ.....
సుప్రీంకోర్టు కమిటి మేరకు కోర్టు కంప్లెక్ కి 4 ఎకరాల స్థలం కేటాయించాలని దీనివల్ల న్యాయం కోసం వచ్చే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపిన విధంగా దుబ్బాక జిల్లా న్యాయ రెవెన్యూ మున్సిపల్ ఆర్ అండ్ బి ఇతర అధికారులందరూ కలిసి ఇదివరకు కేటాయించిన 1. 32 ఎకరంలలో చుట్టూ ఉన్న ప్రభుత్వ భవనాలను అవసరమైన మేరకు ఆవరణ లో గల స్థలాన్ని కుదించడమో లేక ఇక్కడ నుండి మార్చడం జరిపి అన్ని విధాల అనుకూలమైన స్థలాన్ని న్యాయస్థానం అధికారులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సర్వే అధికారులు దీనికి సంబంధించిన పూర్తి ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి శాఖ వారు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారమే కోర్టు కాంప్లెక్స్ డిజైన్ ను రూపొందించాలని తెలిపారు. అతి త్వరలో స్థలాన్ని సేకరణ పూర్తి చేసి భవన నిర్మాణం చేపట్టాలని అన్నారు.

## ఎల్ఆర్ఎస్ 2020 స్కీమ్ క్రింద ప్లాట్ల క్రమబద్దీకరణ




సత్యమేవ జయతే- సిద్దిపేట ఎల్ఆర్ఎస్ 2020 స్కీమ్ క్రింద ప్లాట్ల క్రమబద్దీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం 25 శాతం రిబెట్ తో కూడిన చెల్లింపు ద్వారా ఎల్.ఆర్.ఎస్ క్రమబద్దీకరణ ఫీజును మార్చి నెలాఖరు లోపు చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని ఈ విషయాన్ని ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులకు వివరిస్తూ, రిబేట్ సదుపాయం సద్వినియోగం చేసుకునేలా చూడాలని , ఇప్పటి వరకు ఎంతమంది పెమెంట్ చేశారు, తదితర వాటి పై శుక్రవారం గూగుల్ మీట్ ద్వారా దాన కిషోర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు.
ఈ గూగుల్ మీ ఇంట్లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం మున్సిపల్,పంచాయితి పరధిలో పెండింగ్ దరఖాస్తులు ఈ నెల 31 లోగా పేమెంట్ చేయాలనీ, గడువులోగా కడితే 25 శాతం రీబెట్ వర్తిస్తుందని, గడువు ముగిసిన తరువాత 25 శాతం రిబెట్ వర్తించదని ఆన్నారు.
మున్సిపల్, పంచాయితి, మీ సేవలో , ఎల్ఆర్ఎస్ మెయిల్ ద్వారా కూడా కట్టవచ్చని, ఈ అవకాశం కొద్ది రోజులే ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలని, అందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గుడ్‌న్యూస్.. తగ్గిన పసిడి, వెండి ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో ఎంత తగ్గాయంటే..

గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో ఆల్ టైం హైకి చేరుకున్నాయి.. స్వచ్ఛమైన బంగారం ధర 90 వేల మార్క్ దాటి పరుగులు తీస్తోంది. కిలో వెండి ధర లక్షా 12వేలకు చేరువైంది.. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.%గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో ఆల్ టైం హైకి చేరుకున్నాయి.. స్వచ్ఛమైన బంగారం ధర 90 వేల మార్క్ దాటి పరుగులు తీస్తోంది. కిలో వెండి ధర లక్షా 12వేలకు చేరువైంది.. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు, పరిస్థితుల ప్రకారం ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. ఒక్కోసారి ధరలు పెరిగితే, మరికొన్నిసార్లు తగ్గుతుంటాయి.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. 22 మార్చి 2025 శనివారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.82,690, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.90,210 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,02,900 గా ఉంది. దేశియంగా 10గ్రాముల బంగారంపై రూ.10, కిలో వెండిపై రూ.100 మేర ధర తగ్గింది.
కాగా.. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూడండి..
బంగారం ధరలు..
హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,690, 24 క్యారెట్ల ధర రూ.90,210 గా ఉంది.
విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,690, 24 క్యారెట్ల ధర రూ.90,210
ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.82,840, 24 క్యారెట్ల ధర రూ.90,360 గా ఉంది.
ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.82,690, 24 క్యారెట్ల ధర రూ.90,210 గా ఉంది.
చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.82,690, 24 క్యారెట్ల రేటు రూ.90,210 గా ఉంది.
బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.82,690, 24 క్యారెట్ల ధర రూ.90,210 గా ఉంది.
వెండి ధరలు..
హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,11,900
విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,11,900
ఢిల్లీలో వెండి కిలో ధర రూ.102,900 లుగా ఉంది.
ముంబైలో రూ.102,900 గా ఉంది.
బెంగళూరులో రూ.102,900లుగా ఉంది.
చెన్నైలో రూ.1,11,900 లుగా ఉంది.
కాగా, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## పరీక్ష లు బాగా రాయండి




### అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలి ఎలాంటి ఇబ్బంది రావద్దు

సత్యమేవ జయతే -మెదక్ కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్
శుక్రవారం నుండి పదవ తరగతి పరీక్ష లు ప్రారంభం అయిన నేపథ్యంలో శుక్రవారం.కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు .

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థులు తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే పరీక్షలు నిర్వహణ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలు విద్యార్థులు
ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, టాయిలెట్ సదుపాయాల ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.
ఈరోజు జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 10402 హాజరు కావాల్సి ఉండగా, 10,373 మంది హాజరయ్యారని, వివిధ కారణాల చేత
29 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు.

## అప్పుడే పుట్టిన ఆడ బిడ్డకు రూ.4లక్షలు

### -మగబిడ్డకు రూ.6లక్షలు గుజరాత్ టూ...తెలంగాణ.... ఏపీ.....! -పోలీసుల విచారణ లో వెలుగులోకి సంచలన నిజాలు..!





సత్యమేవ జయతే,- రాచకొండ‌ఓ వందన..ఇంకో సరోజిని..మరో కృష్ణవేణి..ఎవర్రా వీళ్లంతా అనుకుంటున్నారా..?
వీళ్లంతా పసికందుల్ని అమ్మేసి సొమ్ము చేసుకుంటున్న కిలేడీలు..!
గ్యాంగ్ అంతటికీ లీడర్ అమూల్య.ఓ స్టేట్‌లో శిశువుల్ని కొని ఇంకో స్టేట్‌లో విక్రయించడం అమూల్య బిజినెస్.పేరుకు ఆశా వర్కర్ చేసేది మాత్రం పిల్లలను అమ్మే బిజినెస్.ఎక్కడికక్కడ బ్రోకర్లను అపాయింట్ చేసుకుని నెట్‌వర్క్‌ను అంతకంతకు విస్తరించింది. ఆ క్రమంలోనే రాచకొండ పోలీసులకు అడ్డంగా దొరికిపోయింది దొంగ ముఠా.తల్లి ఒడిలో పెరగాల్సిన చిన్నారులను ఏకంగా రాష్ట్రాలు దాటించి అమ్మేస్తోంది.మొత్తం పదిమంది చిన్నారుల్ని రెస్క్యూ చేశారు రాచకొండ పోలీసులు.కాపాడిన వారిలో ఆరుగురు ఆడ, నలుగురు మగ శిశువులు ఉన్నారు.గుజరాత్, మహారాష్ట్రలో పిల్లలను కొని ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో అమ్ముతున్నారు.చిన్నారులను రక్షించిన చైతన్యపురి పోలీసులు.
మధురానగర్లోని శిశు విహార్ కు తరలించారు.
ఒక అబ్బాయి మినహా అంతా సంవత్సరంలోపు చిన్నారులేనని పోలీసులు తెలిపారు.తల్లిదండ్రుల ఆచూకీ తెలిసేంతవరకు మధురానగర్లోని శిశు విహార సంరక్షణలో చిన్నారులను ఉంచనున్నారు. వారి తల్లిదండ్రుల ఆచూకీ తెలిసేంతవరకు వారి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని, వారి బాగోగులు చూడాలని శిశు విహార్ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశించారు.
దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని పోలీసులకు ఆదేశించారు.తొమ్మిది మంది నిందితులతో పాటు 18 మంది పిల్లలను దత్తత తీసుకున్న తల్లిదండ్రులను అదుపులోకి తీసుకున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు. మొత్తం 25 మంది శిశువుల అమ్మకాలు జరిగాయని...
16 మందిని రెస్క్యూ చేయగా ఇంకా 9 మందిని రెస్క్యూ చేయాల్సి ఉందని తెలిపారు.

## పాము కాటు విరుగుడుకు మందును అందించి, కోట్లు సంపాదిస్తున్న ఆ భారతీయులు ఎవరు?

విట్టేకర్ పాములను పట్టే బాధ్యతను గిరిజన ప్రజలకు అప్పగించాడు. దీని తరువాత, ఈ సమాజం పాము వేటగాళ్ల నుండి ప్రాణాలను కాపాడేవారిగా రూపాంతరం చెందింది. కమిటీలోని వ్యక్తులకు విషాన్ని తీయడానికి ప్రభుత్వ లైసెన్స్ ఇవ్వబడుతుంది. ప్రతి సంవత్సరం వారికి 13,000 పాములను పట్టుకోవడానికి అనుమతి ఉంది. దీనితో వారు భారీ మొత్తాన్ని సంపాదిస్తున్నారు.
ఒక పాము కనపడిందంటేనే ఇంద్రియాలను కోల్పోతాం. చాలా మంది కంగారు పడుతుంటారు. అలాంటిది.. పాములతో ఆటాడుకుంటోంది దక్షిణ భారతదేశానికి చెందిన ఓ తెగ. 70 శాతం పాములు విషపూరితమైనవి కానప్పటికీ, విషం ఉన్నవి నిజంగా చాలా ప్రమాదకరమైనవి. అవి కాటు వేస్తే, వాటి విషం శరీరంలో వేగంగా వ్యాపిస్తుంది. కొన్నిసార్లు మరణం తప్పదు. భారతదేశంలో విషపూరిత పాములతో ఆడుకునే ఒక తెగ ఉందని మీకు తెలుసా? విషపూరిత పాములను బొమ్మల మాదిరిగా ఒట్టి చేతులతో ఎత్తుకుంటారు. ఈ పని తమిళనాడులో కనిపించే ఇరుల తెగ వారు చేస్తారు. అయితే, వారు పాము విషాన్ని సేకరిస్తారు.
ఈ తెగ తమిళనాడులో ఎక్కువగా కనిపిస్తుంది. ఈ తెగ ప్రజలు శతాబ్దాలుగా పాము విషాన్ని సేకరిస్తున్నారు. ఇరులా తెగ వారు పాముల మెడపై బలాన్ని ప్రయోగించి వాటి విషాన్ని తీస్తారు. అప్పుడు పాము నోరు తెరిచినప్పుడు, వాటి దంతాలు ఒక జాడిలో ఇరుక్కుపోతాయి. పాము మెడపై ఒత్తిడి కారణంగా కోపంగా ఉండి విషం చిమ్మడం ప్రారంభిస్తుంది. ఇలా సేకరించిన పాము విషాన్ని ఏమి చేస్తారనే ప్రశ్న తలెత్తుతుంది?

శాస్త్రవేత్తలు ఇరులా తెగకు చెందిన జువా పాముల విషాన్ని తీసుకొని దాని నుండి యాంటీ-వెనమ్ ఇంజెక్షన్ తయారు చేస్తారు. దీనిని పాము కాటు విషయంలో ఉపయోగిస్తారు. ఇరుల తెగ దక్షిణ భారత రాష్ట్రాలైన కేరళ, కర్ణాటక, తమిళనాడులలో కనిపిస్తుంది. ఈ సమాజ జనాభా దాదాపు 3 లక్షలు. సమాజంలో 90 శాతం కంటే ఎక్కువ మందికి పాములను గుర్తించడంలో, పట్టుకోవడంలో నైపుణ్యం ఉంది. ఈ సమాజంలోని ప్రజలు అనేక తరాలుగా ఈ పని



చేస్తున్నారు. ఇరుల తెగకు చెందిన పిల్లలు, వృద్ధులు, యువకులు మాత్రమే కాదు, మహిళలు కూడా పాములను పట్టుకోవడంలో, వాటి విషాన్ని సేకరించడంలో నిపుణులు. 1978లో ఇరులా స్నేక్ క్యాచర్స్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీ స్థాపనకు సహాయం చేసిన హెర్పెటాలజిస్ట్ రోములస్ విటేకర్ సహాయం ద్వారా ఉపశమనం లభించింది. ఈ సహకార సంస్థ భారతదేశంలోనే అతిపెద్ద పాము విష ఉత్పత్తిదారుగా ఎదిగింది. కానీ విష సేకరణ అనేది స్థిరమైన ఉపాధి అనే సమిష్టి ప్రధాన లక్ష్యంలో ఒక భాగం మాత్రమే.
భారతదేశంలో విషాన్ని తీయడానికి పాములను పట్టుకోవడానికి పరిమిత అనుమతి ఉంది. నిబంధనల ప్రకారం, విషాన్ని తీయడానికి నాలుగు జాతుల పాములను మాత్రమే పట్టుకోవచ్చు. వీటిలో కింగ్ కోబ్రా, క్రైట్, రస్సెల్ వైపర్, ఇండియన్ సా స్కోల్డ్ వైపర్ ఉన్నాయి. ఈ నాలుగు జాతుల విషం చాలా ప్రమాదకరమైనది. దానిలో ఒక్క చుక్క కూడా ఒకరిని చంపగలదు. అదే సమయంలో, ఇరులా తెగ ప్రజలు ప్రతి ఉదయం ట్యూబ్ నుండి టూత్‌పేస్ట్‌ను తీసే విధంగానే వారి విషాన్ని తీస్తారు. ఆ సమాజంలోని ప్రజలు విషపు పామును చూసిన వెంటనే, ఆలస్యం చేయకుండా దానిని పట్టుకుని విషాన్ని తీస్తారు.

ఆ తెగలోని ప్రజలు విషాన్ని సంగ్రహించి ఫార్మా కంపెనీలకు అధిక ధరకు అమ్మేవారు. ఈ పని ప్రభుత్వ ఆమోదంతో జరుగుతుంది. తద్వారా విషం నుండి యాంటీ-వెనమ్ ఇంజెక్షన్ తయారు చేయవచ్చు. ఇరుల తెగ చరిత్రలో వేటగాళ్ల సమాజంగా నమోదు చేయడం జరిగింది. స్వాతంత్ర్యానికి ముందు, ఈ తెగ బ్రిటిష్ వారికి పాములను అమ్మేది. నిజానికి, బ్రిటిష్ వారికి పాము చర్మమంటే చాలా ఇష్టం. ఆ తర్వాత 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత, పాము వేటను నిషేధించారు. దీని కారణంగా వారి సంపాదన కూడా ఆగిపోయింది. అప్పుడు శాస్త్రవేత్త రోములస్ విటేకర్ 1978లో ఇరులా తెగతో స్నేహం చేసి కమిటీని స్థాపించారు.
విట్టేకర్ పాములను పట్టే బాధ్యతను గిరిజన ప్రజలకు అప్పగించాడు. దీని తరువాత, ఈ సమాజం పాము వేటగాళ్ల నుండి ప్రాణాలను కాపాడేవారిగా రూపాంతరం చెందింది. కమిటీలోని వ్యక్తులకు విషాన్ని తీయడానికి ప్రభుత్వ లైసెన్స్ ఇవ్వబడుతుంది. ప్రతి సంవత్సరం వారికి 13,000 పాములను పట్టుకోవడానికి అనుమతి ఉంది. దీనితో అతను రూ.25 కోట్ల వరకు భారీ మొత్తాన్ని సంపాదిస్తారు. ఈ సమాజం నివసించే ప్రాంతాలు చాలా వేడిగా ఉంటాయి. అందువల్ల పాములను వెడల్పు అంచులు ఉన్న మట్టి కుండలలో ఉంచుతారు. ఆ పాత్ర ఒక కాటన్ గుడ్డతో కప్పబడి ఉంటుంది. తరువాత ఆ వస్త్రాన్ని దారంతో కట్టుతారు. కమిటీ సభ్యులు తమ వద్ద ఒక పామును 21 రోజులు మాత్రమే ఉంచుకుంటారు. ఈ కాలంలో, వారు విషాన్ని నాలుగు సార్లు బయటకు తీస్తారు. పాములు పట్టేవారి ప్రకారం, 1 లీటరు పాము విషాన్ని సేకరించడానికి, దాదాపు 200 పాముల నుండి విషాన్ని తీయాల్సి ఉంటుంది. పాములను అడవిలోకి వదలడానికి ముందు, వాటి బొడ్డు పొలుసులపై ఒక గుర్తు వేస్తారు. ఇది అదే పామును మళ్ళీ పట్టుకోకుండా నిరోధిస్తుంది. గత కొన్ని దశాబ్దాలలో ఇరులాలు 1,00,000 కంటే ఎక్కువ పాములను పట్టుకున్నారు.

## ఫినో పేమెంట్స్ బ్యాంకులో ఆధార్ సేవ కేంద్రానికి భారీగా క్యూ కడుతున్న జనాలు




### తప్పులున్న ఆధార్ కార్డులను సరి చేసుకుంటున్నా జనాలు

### -చిన్నపిల్లలకు కొత్త ఆధార్ కార్డులు తీసుకుంటున్న తల్లిదండ్రులు



సత్యమేవ జయతే-కొండాపూర్ గత కొంతకాలంగా కొండాపూర్ మండల కేంద్రం నందు ఆధార్ సేవ కేంద్రం లేకపోవడంతో ప్రజలు అందరు దిక్కుతోచక, ఆధార్ కార్డు లేక, ఆధార్ కార్డు ఎక్కడ తీసుకోవాలో తెలియక.. అనేక ఇబ్బందులకు గురైన సమయంలో..ఇన్ని రోజులు తికమక పడ్డ ప్రజలు అందుబాటులో ఆధార్ సమస్యలకు పులిస్టాప్ పెడుతూ... మండల కేంద్రంలో ని ఫినో పేమెంట్స్ బ్యాంకు నందు ఆధార్ సేవ కేంద్రం అందుబాటులో ఉన్నదని సంగారెడ్డి జిల్లా రీజినల్ మేనేజర్ రవీందర్ ఆధ్వర్యంలో 24 గ్రామాల ప్రజల ఆధార్ సమస్యల దృష్టిలో పెట్టుకొని అన్ని గ్రామాల ప్రజలకు అందులో ఉత్తమ సేవలు అందించడంతో ఆధార్ సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం సూచించారు. ఈనెల 26 వ బుధవారం వరకు సేవలు అందించబడతాయని.. అతి ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు కలిగిన పిల్లలకి ఆధార్ కార్డులు ఫ్రీగా చేయబడును ఎటువంటి రుసుము తీసుకోబడదని వినుపేమెంట్స్ బ్యాంకు కొండాపూర్ బ్రాంచ్ నిర్వాకుడు జే .భాస్కర్ తెలిపారు.